# ద్వారము లోపల ద్వారములు

...ఈ ఉదయము. నేను మొట్ట——మొట్టమొదటిసారి ఫ్లాగ్ స్టాఫ్ కి వచ్చిన విషయం గురించి ఆలోచిస్తూ ఉన్నాను. అది దాదాపు ముప్పై-ఎనిమిది, బహుశా నలభై సంవత్సరాల క్రితం అని, నేను అనుకుంటున్నాను. నేను కొండపైకి ఎక్కడం గురించి మాట్లాడుతున్నాను. అక్కడ మంచు ఏమీ లేదు, కానీ నా చిన్న మోడల్-T ఆ కొండపైకి చాలా కష్టంగా ఎక్కుతుంది. అది గంటకు ముప్పై మైళ్ళు ప్రయాణించగలదు, కానీ అది, మీకు తెలుసు కదా, మనము కలిగియున్న ఇటువంటి రోడ్ల మీద, పదిహేను మైళ్ళు ఇటు వైపుకు మరియు పదిహేను మైళ్ళు అటు వైపుకు ఊగుతూ వెళ్ళేది. మరియు అది నిజంగా ఒక...

2 [వేదిక మీదనున్న ఒక సహోదరుడు ఇట్లంటున్నాడు, "నీవెందుకని మాకు ఆ ఫోర్డు పద్యమును వినిపించకూడదు?"——సంపా.] సహోదరుడా కార్ల్! ["దయచేసి."] వద్దు. నా ఫోర్డ్ గురించి ఒకసారి నేను వ్రాసిన ఒక చిన్న పద్యం గురించి, అతడు నన్ను అడుగుతున్నాడు. సహోదరుడా కార్ల్, దానిని చెప్పడానికి ఇది తగిన స్థలము కాదు.

3 అయితే, మనమెంతో కృతజ్ఞులమైయున్నాము. మరియు ఈ ఉదయం నేను ఈ సహోదరులనుండి అనేకమైన మంచి సాక్ష్యాలను విన్నాను, ఇక్కడ వారిలో కొందరిని కలిశాను.

4 మరియు ఇందాకే ఇక్కడ మాట్లాడిన ఒక సేవకుడు ఉన్నాడు, ఒక చిన్న స్పానిష్ సహోదరుడు అతడు తన...ఆ పిల్లవాడు పాడటానికి సమయమిచ్చాడు. ఆరు-ఏండ్ల వయస్సుగల ఒక స్వరము అంత బాగా ఉండటం అద్భుతంగా లేదా? మై, అంత చిన్న అబ్బాయి, అంత చక్కని స్వరముతో పాడటాన్ని నేను ఎన్నడూ వినలేదు.

5 ఇప్పుడు ఈ సహోదరుడు, ఈ సహోదరులు దానిని మర్చిపోయారు, అయితే అతడు ఇక్కడ మీ పట్టణములో ఒక కూడికను నిర్వహిస్తున్నాడు. అది ఆ దిగువున చర్చ్ ఆఫ్ గాడ్ సంఘము వద్ద అని నేను అనుకుంటున్నాను, లేదా అది అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి వద్దనా? ["అసెంబ్లీస్ వద్ద," అని ఆ సహోదరుడు చెప్తున్నాడు.] అసెంబ్లీస్ ఆఫ్ గాడ్, దిగువున అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి వద్దనైయున్నది. మరియు మీ——మీ హాజరును వారు అభినందిస్తారని నేను నిశ్చయంగా చెప్తున్నాను. సహోదరుడా, ఆ కూడిక ఎంతవరకు ఉంటుంది? ["ఆదివారము వరకు."] ఆదివారము వరకు. ["ఆదివారము రాత్రి వరకు."] ఆదివారము రాత్రి వరకు. ["ఈ రాత్రి మేము ఒక స్తుతి ఆరాధన కూడికను కలిగియుంటున్నాము."] అయ్యా? ["ఈ రాత్రి మేము ఒక స్తుతి ఆరాధన కూడికను కలిగియుంటున్నాము."] ఈ రాత్రి స్తుతి ఆరాధన కూడిక ఉంటుంది. ఇప్పుడు ఈ కూడికకు రావాలని మీ అందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము. ["ఏడు-న్నర గంటలకు."] ఈ రాత్రి, ఏడు-న్నర గంటలకు. మరియు సహోదరుడా, చర్చి ఎక్కడున్నది? ["113 వెస్ట్ క్లే."] అది ఎక్కడుందో నీవు మాకు చెప్తావా? ["113 వెస్ట్ క్లే."] 113 వెస్ట్ క్లే వీధి, సరిగ్గా ఇక్కడ ఫ్లాగ్ స్టాఫ్ లో యైయున్నది. మరియు-మరియు మీరు నిశ్చయంగా...

6 ఆ చిన్న అబ్బాయి మీతో కూడా ఉన్నాడా? ["లేడు," అని ఆ సహోదరుడు చెప్తున్నాడు—సంపా.] లేడు, అతని తండ్రి పాడతాడు. నీవు పాడుతావు, నీవు పాడతావు కదా? సరి, అది మంచిది, ఒక్కసారి నేను దానిని సరిగ్గా చెప్పాను. సరి, అటువంటిదానిని మీరు చాలా అరుదుగా చూస్తారు; కానీ అది, సాధారణంగా ఎలాగుంటుందంటే, కుటుంబములో ఒకరికి అటువంటి తలాంతు గనుక ఉన్నట్లైతే, అది మిగతావారికి ఉండదని, నేను అనుకుంటున్నాను. కాబట్టి వారు... ["సహోదరుడా బ్రెన్హామ్ అదంతా కూడా ఉపవాసము మరియు ప్రార్థనవలన మొదలైనది."] ఉపవాసము మరియు ప్రార్థన, ఇప్పుడు అది—అది చాలా మంచిది.

7 ఇప్పుడు, మీకు తెలుసా, అమెరికా, మొత్తం కలిసి, మన అమెరికా కుటుంబములన్నీ కలిసి ఆ విధంగా ఉన్నట్లైతే, మంచిది, వారు అసలు పోలీసు బలగమంతటినీ తొలగించివేస్తారు. వెయ్యేండ్లపాలన మొదలవుతుంది, కాదా? అప్పుడు మనం నేరుగా అత్యుత్తమమైన స్థితిలో ఉంటాము. అది నిజము. సమస్త మరణము, రోగములు, దుఃఖము, నిరాశలన్నియు కనుమరుగవుతాయి, మరియు మనము క్రీస్తుతో ఉంటాము.

8 కాబట్టి, మనము సంతోషంగా ఉన్నాము, మరియు నేను ఈ చక్కని సాక్ష్యములన్నిటినీ వింటున్నాను! మరియు నేను మొదటిసారి, సహోదరుడు ఎర్ల్ ను కలిసే అవకాశమును పొందుకున్నాను. మరియు—మరియు నిన్న సాయంత్రం నేను అతని భార్యతో మాట్లాడుతూ ఉన్నాను, మరియు—మరియు కూడికలలో ఆమె అనేకసార్లు పిలువబడి మరియు స్పష్టపరచబడినది; నిన్న జరిగిన కూడికలో ఆమె వేదిక మీద ఉన్నదని, చెప్పినది.

9 కాబట్టి, అది మనకు కొంచెం, ఒక విధంగా కొంచెం హాస్యాస్పదముగా ఉంటుంది. నేను ఏదో ఒక స్థలములో సహోదరుడు ఎర్ల్ తో కరచాలనం చేసినప్పటికినీ, నాకు అతడు గుర్తులేడు. మరియు—మరియు నిన్న రాత్రి, నేను కిటికీ ప్రక్కన కూర్చొని, అతడు రావడం కొరకు ఎదురుచూస్తూ ఉన్నాను. మరియు ఒక పెద్ద ఎత్తైన వ్యక్తి వచ్చాడు, అతనికి నల్లని మీసం ఉన్నది. "ఇదిగో అతడు వస్తున్నాడు," అని నేను అన్నాను. మరియు పిదప ఎప్పుడైతే...బిల్లీ, నా కుమారుడు, ఇట్లన్నాడు, "ఓ, కాదు," ఇంకా ఇట్లన్నాడు, "అతడు ఎర్ల్ సహోదరుడు కాదు. అతడు అతనికంటే చాలా యవ్వనస్తుడు." మరియు నిన్న సాయంత్రం నాకు సహోదరి ఎర్ల్ ను కలిసే అవకాశం వచ్చింది, మరియు ఇక్కడ పట్టణములో వారి చక్కని గృహములో ఉండే భాగ్యం కలిగినది.

10 ఇది ఒక చక్కని ప్రదేశమైయున్నది. ఇది పైన ఇక్కడ ఈ కొండ మీద ఉన్నది గనుక, చూడండి, నాకెప్పుడూ దీనిని ఫ్లాగ్ స్టాఫ్ కి బదులు ఫ్లాగ్ పోల్ అని పిలవాలనిపిస్తుంది. మరియు, నేను మీకు చెప్తున్నాను కదా, టెక్సాస్ నుండి వచ్చినవారెవరైనా ఇక్కడ ఉంటే, ఇప్పుడు మీరు గొప్పలు చెప్పుకోడానికి ప్రయత్నించండి. నేను నిన్న, టూసాన్ నుండి బయలుదేరినప్పుడు, అక్కడ దాదాపు డెబ్బై-రెండు లేదా డెబ్బై-ఐదు, లేదా అంత ఎంతో ఉష్ణోగ్రత ఉన్నది, మరి ఇక్కడేమో ఈ ఉదయం చలికి ఒక పెద్ద కోటును ధరించుకున్నాను. చూడండి, వారు టెక్సాస్ లో ఏమి కలిగియున్నారో, దానిని మనం ఆరిజోనాలో కూడా కలిగియున్నాము, కాదంటారా? అది నిజము. మనము సరిగ్గా ఇక్కడ కలిగియున్నాము.

11 మరియు ఈ సహవాసపు సమయము...డాక్టర్ బోస్వర్త్, నా స్నేహితుడు, మీలో అనేకమందికి సహోదరుడు బోస్వర్త్ తెలిసేయుంటాడు. అతడు ఒక అత్యంత పరిశుద్ధుడైన వృద్ధుడైయున్నాడు. మరియు ఒకసారి అతడు నన్ను, “సహోదరుడా బ్రెన్హామ్, ఫెలోషిప్ అంటే ఏమిటో మీకు తెలుసా?” అని అడిగాడు.

నేను, “తెలుసని అనుకుంటున్నాను, సహోదరుడా బోస్వర్త్” అని అన్నాను.

12 అతడిట్లు చెప్పాడు, “అది ఇద్దరు వ్యక్తులు ఒక్క షిప్పులో ఉండటమైయున్నది, కావున వారు కొంచెం పంచుకోవలసియుంటుంది.”

13 కాబట్టి ఫెలోషిప్ అంటే అదేయైయున్నది, మనము తీసుకుంటాము మరియు ఇస్తాము, ఒకరితో ఒకరు పంచుకుంటాము; సహోదరుడు కార్ల్ విలియమ్స్ తో, మిగతా అందరితో, సహోదరుడు ఔట్లాతో పంచుకుంటాము. ఓ, సహోదరుడు జిమ్మి ఔట్లా, ఆరిజోనాలో నా కూడికలకు మొట్టమొదట స్పాన్సర్ చేసినవారిలో ఒకడైయున్నాడు, మరియు ఆ సమయము నుండి మేమెంతో సన్నిహితమైన సహోదరులమైయున్నాము. మరియు మీ అందరి నిమిత్తము, మేము ఇక్కడ కలిసే సేవకులు మరియు సహోదరుల నిమిత్తము మేమెంతో సంతోషిస్తున్నాము. నేను ఇష్టపడుతున్నట్లు, అందరితో కరచాలనము చేయడానికి నాకు సమయము లేదు, అయితే మనము ఒక చోట చేరినప్పుడు అది ఒక సహవాసమైయున్నది.

14 అది నాకు ఫీనిక్సు సమావేశమును గుర్తుచేస్తున్నది. ఆ బ్రాంచీలు మొదట ప్రారంభమైనప్పుడు, ఆ బ్రాంచీలను అమరిక చేయడానికి సహాయము చేసి మరియు వాటిలో మాట్లాడే భాగ్యమును నేను పొందుకున్నాను. మరియు నేను ఆ ఒక్క సంస్థకు మాత్రమే చెందియున్నాను, మరది నిజానికి ఒక సంస్థ కాదు. అది కేవలం ప్రజల మధ్యన పనిచేస్తున్న శరీరమైయున్నది.

15 మరియు ఈ ఉదయం ఇక్కడున్న వ్యక్తులలో, ఈ సహవాసమునకు, క్రిస్టియన్ బిజినెస్‌మెన్, ఫుల్ గాస్పెల్ వారికి చెందనివారు ఎవరైనా ఉన్నట్లైతే, చెప్పనివ్వండి...మీరు గనుక నమ్మి మరియు నా మాటను తీసుకుంటే, అది అత్యంత చక్కని ప్రజల గుంపుయైయున్నది. మరియు——మరియు సేవకులైన సహోదరులకు చెప్తున్నాను, ఇది మీ సంఘానికి వ్యతిరేకమేమీ కాదు, ఇది మీ సంఘము పక్షముగా ఉంటుంది. చూడండి, ప్రజలను సంఘానికి నడిపించడానికి ఇది వారి విధానమైయున్నది.

16 నేను అటు తిరుగగా కొద్ది క్షణముల క్రితమే ఆ పాటను పాడిన ఈ చక్కని స్త్రీ నాకు కనబడినది. దానిని పాడుటకు అనేకమంది ప్రయత్నించడాన్ని నేను విన్నాను, కానీ దానిని, మీకు తెలుసు కదా, దానిని ఒక విధంగా కీచు రాగంతో కాకుండా, సరిగ్గా పాడగలిగే గొంతు ఆ స్త్రీకి ఉన్నది. అమ్మా, నాకు అది చాలా బాగా నచ్చింది, అది చాలా, చాలా చక్కగా ఉన్నది. ఆమె ఇక్కడున్న ఒక సేవకుని భార్య అని చెప్పారు. మరియు, సహోదరుడా, ప్రతి రాత్రి నీవు నిద్రపోయేటప్పుడు ఆమెతో పాటలు పాడించుకోవాల్సింది, మరి అది చాలా, చాలా బాగుంటుంది. చాలా చక్కగా పాడారు. నేను దానిని అభినందిస్తున్నాను.

17 మరియు, ఈ ఉదయం, అది నాకు ఒక చిన్న——ఒక చిన్న కథను గుర్తు చేస్తుంది. అదేమిటంటే, వేటాడటం మరియు చేపలు పట్టడమంటే నాకు—— నాకు ఇష్టం, మరియు నేను ఇక్కడ ఆరిజోనాలో ఉండటానికి, అది కూడా

ఒక కారణమైయున్నది, అది వేటాడి మరియు చేపలు పట్టే అవకాశమును పొందుకొనుటకైయున్నది. మరియు నాకు అది ఇష్టం. మరియు కావున ఒకసారి నేను న్యూ హ్యాంప్షైర్ లో చేపలు పడుతున్నాను.

18 మరియు ఇక్కడ పురుషులలోను మరియు స్త్రీలలోనూ, చేపలు పడ్డటమంటే ఇష్టముండి నాకు తోడయ్యేవారు అనేకమంది ఉన్నారని నేను అనుకుంటున్నాను, చూడండి. అది మనందరికీ ఇష్టమే.

19 అయితే ఎంతో ఎత్తునకు, మీకు తెలుసు కదా, కొంచెం ఎక్కువ బరువు ఉండి లేదా ఆ విధంగా ఉన్నవారు, నడిచి ఎక్కలేని ఆ ఎత్తునకు, నేను ఒక చిన్న డేరాను పట్టుకొని వెళ్ళాను. మరియు అక్కడ ఆ చక్కని, బ్రుక్ ట్రౌట్ చేపలు, మరియు బ్రౌన్ ట్రౌట్ చేపలు, స్క్వేర్-టెయిల్ చేపలు, కట్ థ్రోట్ చేపలు చాలా ఉన్నాయి. ఓ, న్యూ హ్యాంప్షైర్ లోని ఆ పర్వత శిఖరాల నుండి క్రిందకు ప్రవహిస్తున్న ఆ చిన్న సెలయేరుల్లో, అవి చాలా ఉన్నాయి. మరియు చిన్న ట్రౌట్ చేప, బహుశా పద్నాలుగు, పదహారు అంగుళాల పొడవు ఉంటుంది, అవి అసలు చాలా ఉన్నాయి! మరియు నేను కేవలం...నేను అక్కడికి వెళ్ళి మరియు కేవలం వాటిని పట్టుకునే ఆ సరదా కోసం, వాటిని పట్టుకునేవాణ్ణి, మళ్ళీ వాటిని వదిలేసేవాడిని. ఒకవేళ నేను ఒకదానిని చంపితే, అప్పుడు నేను—నేను దానిని తినేవాణ్ణి, మీరు చూడండి, దానిని నాతో తెచ్చుకునేవాణ్ణి.

20 అయితే ఇక్కడ కనుజులు ఉండే నిరవంజి పొదలు పెరుగుతున్నాయి, మరియు—మరియు నేను నా గాలంను మార్చిన ప్రతిసారి...రాయల్ కోచ్‌మన్ అనే చిన్న కృత్రిమ కీటక గాలమును నేను కలిగియున్నాను. నేను దానిని తిరిగి దానిలోకి వేసినప్పుడు, అది ఆ నిరవంజి పొదల్లో చిక్కుకుంటుంది. మరియు నేను ఇట్లనుకున్నాను, "మంచిది, ఈ ఉదయం, నేను ఒక గొడ్డలిని తీసుకొని ఆ పైకి వెళ్ళి, మరియు—మరియు నా గాలం దానిలో చిక్కుకుపోకుండా ఉండేటట్లు, ఆ నిరవంజి పొదలను నరికివేయబోతున్నాను." ఓ, నేను ఒక చిన్న...ఒక బీవర్ జంతువులు కట్టే ఆనకట్ట క్రింద చూశాను, మరియు అవి అక్కడ ఉన్నాయి, కేవలం ఆ కోచ్‌మన్ అక్కడ వాటి మీద పడటానికి వేచియున్నాయి. ఇప్పుడు, రాత్రంతా... ఇదివరకు నేను ఆలోచనలతో మెదడు నిండిపోయిందనుటకు "నా వెంట్రుకలలో దూరుతున్నాయి" అని అనేవాణ్ణి, అయితే ఇప్పుడు అవి దూరడానికి చాలినంత తల వెంట్రుకలు నాకు లేవు. కాబట్టి నేను...నేను అసలు...అవి—అవి అసలు వాటిని ఎలా గమనిస్తూ ఉండేవో. మరియు కాబట్టి ఆ ఉదయం, నేనక్కడికి వెళ్ళాను, ఈ పాత చిన్న గొడ్డలిని తీసుకెళ్ళాను, మరియు నిరవంజి చెట్లను నరికివేశాను. మరియు నేను మూడో నాలుగో పట్టుకున్నాను, నా అల్పాహారం కొరకు ఏర్పాటు చేసుకోనైయున్నాను. మరియు నేను అంత మంచిగా ఏమీ వండలేను. మరియు నేను కనీసం నీళ్ళనైనా మాడిపోనీయకుండా మరిగించలేనని నేను నా భార్యతో చెప్పాను, కాబట్టి నేను వంట చేస్తే ఎంత దారుణంగా ఉంటుందో మీకు తెలుసు.

21 అయితే, నేను తిరిగి వచ్చే దారిలో, అక్కడ ఒక పెద్ద తల్లి ఎలుగుబంటి మరియు రెండు పిల్ల ఎలుగుబంట్లు ఉన్నాయి, మరియు అవి నా చిన్న డేరాలోకి దూరాయి. మరియు మీరు ఏదైనా సర్వ-నాశనము చేయబడటం గురించి మాట్లాడితే, అసలు ఒక ఎలుగుబంటి మీ డేరాలోకి దూరేవరకు ఏదైనా ఎంతగా సర్వ-నాశనము చేయబడగలదో మీకు తెలియదు. అది, అవి ఏమి ధ్వంసం చేస్తాయన్నది...

నా ఉద్దేశ్యం, అవి ఏమి తింటాయన్నది సమస్య కాదు, అవి ఏమి ధ్వంసం చేస్తాయన్నదే సమస్యయైయున్నది. నేను ఒక చిన్న పొయ్యిని కలిగియున్నాను, ఈ చిన్న గొర్రెలకాపరుల పొయ్యిని అక్కడ పెట్టాను, మరియు ఆ పైపు శబ్దమును వినడానికి, అవి ఈ చిన్న పొయ్యి మీదకు ఎక్కి మరియు దాని మీద పైకి క్రిందకి గెంతాయి, మరియు దానినసలు ముక్కలుముక్కలుగా చిత్తుచిత్తు చేశాయి, మీకు తెలుసా. మరియు నేను అక్కడికి వెళ్ళినప్పుడు, నేను అక్కడ పెట్టినట్టి ఒక చిన్న పాత తుప్పుపట్టిన .22 తుపాకీ అక్కడున్నది, అయితే నా చేతిలో ఈ గొడ్డలి ఉన్నది.

22 మరియు, మీకు తెలుసా, నేను అక్కడికి వెళ్ళగానే, ఆ తల్లి ఒక ప్రక్కకు పరుగెత్తినది, మరియు దాని పిల్లలకు కూత కూసినది. మరియు ఒక పిల్ల బాగానే, దాని వెంట వెళ్ళిపోయినది; కానీ మరొకటి అక్కడ కూర్చున్నది, చాలా చిన్నది. మే నెలలో, మీకు తెలుసు కదా, అప్పుడే పుట్టినదైయున్నది. దాని వీపు భాగం నావైపుకు గుండ్రంగా, ఆ విధంగా ఉన్నది. మరియు "అది ఏమి చేస్తున్నది?" అని నేను అనుకున్నాను. మంచిది, అప్పుడు తల్లి నా వైపు చూసినది. మరియు నేను ఒక చెట్టు కోసం చూశాను, నేను ఎక్కడానికి అది ఎంత——ఎంత దగ్గర్లో ఉందో తెలుసుకోడానికి చూశాను, ఎందుకంటే, మీకు తెలుసు కదా, ఆ చిన్న పిల్లల కోసం, అవి మిమ్మల్ని రక్కేస్తాయి. మరియు, అవి, అవి ఆ విధంగా చేయకుండా ఉండటానికి మీరు వాటికి నచ్చజెప్పలేరు, మీరు చూడండి. కాబట్టి నేను ఆ పెద్ద తల్లిని కొంచెంసేపు గమనించాను, మీకు తెలుసు కదా. అది కూత కూస్తూనే ఉన్నది, మరియు ఏదో ఒక పిట్టలాగా, అరుస్తూ ఉన్నది. అది వినడానికి ఎలాగుంటుందో అసలు మీకు తెలియాలి. అయితే అది ఆ విధంగా కూత కూస్తూ ఆ పిల్లను పిలుస్తూ ఉన్నది, మరియు ఆ పిల్ల వెళ్ళలేదు.

23 సరి, నేను నా తుపాకీ గురించి ఆలోచించాను. మరియు నేను ఇట్లనుకున్నాను, "లేదు, నేను అక్కడికి పరుగెత్తి మరియు ఆ తుపాకీని అందుకొని, మరియు ఆ తల్లిని పేల్చినట్లైతే, నేను ఆ అడవులలో ఆ చిన్న రెండిటిని అనాథలుగా చేస్తాను," మరి నేను దానిని చేసి దోషినవ్వగోరలేదు. మరియు, అంతేకాకుండా, దాని దాడి ముందు, ఆ ఇరువై-రెండు తుపాకీ చిన్నదవుతుంది, మీకు తెలుసుకదా. మరియు కొన్నిసార్లు అది గనుక పేలనట్లైతే, దానిని పేల్చడానికి దానిని రెండు లేదా మూడు సార్లు కొట్టాల్సియుంటుంది. కాబట్టి నేను ఇట్లనుకున్నాను, "సరే, అది ఇక్కడికి రావడం మొదలుపెడితే, నేను అక్కడున్న ఆ చెట్టును ఎక్కుతాను. నేను అక్కడున్న ఆ చెట్టును ఎక్కి, ఒక చిన్న పచ్చి కొమ్మను తీసుకొని మరియు వాటి ముక్కు మీద కొడతాను." వాటి ముక్కు చాలా మెత్తగా ఉంటుంది. మరియు అవి నొప్పితో కేకవేసి, పిదప క్రిందకు వెళ్ళిపోయి, మీకు తెలుసా, మనల్ని వదిలేస్తాయి. కాబట్టి, "నేను ఆ చెట్టును ఎక్కుతాను" అని నేను అనుకున్నాను.

24 కానీ ఆ చిన్నదాని గురించి ఆత్రుతగా అనిపించినది, ఓ, *ఈ* విధంగా కూర్చొనియున్నది. మరియు, "అది ఏమి చేస్తుంది?" అని నేను అనుకున్నాను. కాబట్టి నేను ఆ తల్లిని గమనిస్తూ, మీకు తెలుసు కదా, మెల్లగా జారుకుంటూ, దానినుండి కొంచెం దూరంగా, మరియు ఆ చెట్టుకు దగ్గరగా వెళ్తూ ఉన్నాను, ఎందుకంటే అది కూత కూస్తూ ఆ పిల్లను పిలుస్తూనే ఉన్నది. అయితే నేను ఇంకొంచెం ముందుకు వెళ్ళాను, మరియు ఆ చిన్నది ఏమి చేసిందో మీకు

తెలుసా?

25 ఇప్పుడు నాకు ఫ్లాప్ జ్యాక్స్ అంటే ఇష్టం, లేదా, ఇక్కడ మీరు వాటిని, ప్యాన్ కేక్స్ అని పిలుస్తారనుకుంటా. దిగువున దక్షిణాన, మేము వాటిని ఫ్లాప్ జాక్స్ అని అంటాము. మరియు వాటిని చేయడం నాకు బాగా రాదు గానీ, వాటిని తినడం మాత్రం నిశ్చయంగా చాలా బాగా వచ్చు. మరియు, మీకు తెలుసు కదా, నేను మునుపు ఒక బ్యాప్టిస్టును. నాకు చిలకరించడం నచ్చదు; వాటికి నిజంగా బాప్తిస్మమునివ్వడం, వాటికి పూర్తిగా పాకమును పూయడం నాకు ఇష్టం. కాబట్టి నేను, దాదాపు ఇంత ఎత్తున్న ఒక క్యాను నిండా చెరకు బెల్లం పాకమును అక్కడ ఉంచాను, నా ఫ్లాప్ జాక్స్ కోసం ఆ చిన్న అర-గ్యాలన్ బకీటెడు అక్కడున్నది.

26 మరియు ఆ చిన్నది, మీకు తెలుసు కదా, ఎలాగైనా, ఒక ఎలుగుబంటికి తీపి అంటే ఇష్టముంటుంది. అది ఆ చెరకు బెల్లం పాకమున్న బకెట్టును తెరిచింది. మరియు అది దాదాపు అంత వెడల్పున్న ఆ చిన్న పంజాను కలిగియుండి అక్కడ కూర్చొనియున్నది. మరియు అది దానిని దాని చేతులకంతా అంటించుకున్నది, మరియు అది దాని చిన్న పాదమును దానిలో ముంచి, మరియు ఆ విధంగా నాకుతున్నది, మీకు తెలుసు కదా. అది నిజము. మరియు అది దాని చిన్న నాలుకతో నాకినది. మరియు నేను మొదలుపెట్టాను...మరియు నా దగ్గర ఒక కెమెరా ఉండియుంటే మాత్రం, ఈ ఉదయం దానిని మీకు చూపించడానికి నేను ఎంతో ఇష్టపడేవాణ్ణి, కేవలం దానిని చూడటానికే ఎలాగుందో. మరియు అది అక్కడున్నది, దాని చిన్న పాదమును అక్కడ పెడుతూ, మరియు ఆ విధంగా నాకుతూ ఉన్నది. మరియు, "అక్కడ నుండి దూరంగా వెళ్ళు," అని ఆ విధంగా నేను చిన్నగా కేక వేశాను. మరియు అది నన్నసలు పట్టించుకోలేదు, కేవలం ఆ విధంగా నాకుతూనే ఉన్నది. అది ఆ బకెట్టులోనిదంతా నాకివేసినది, చూడండి.

27 మరియు నేను దానిపై ఆ విధంగా కేక వేశాను, అది తిరిగి నా వైపు ఆ విధంగా చూసినది. అది అసలు దాని కళ్ళను తెరువలేకపోతున్నది, అది చెరకు బెల్లం పాకముతో నిండిపోయినది, మీకు తెలుసా. అది దాని కళ్ళమీదంతా, దాని చిన్న పొట్ట మీదంతా ఉన్నది, అసలు పూర్తిగా చెరకు బెల్లం పాకముతో నిండిపోయినది! మరియు పిదప, కొద్దిసేపటి తర్వాత, అది తడబడుతూ ప్రక్కదారిలోకి వెళ్ళి, దాని తల్లి దగ్గరకు పరుగెత్తినది. అవి దానిని ఆ పొదలలోనికి తీసుకెళ్ళి మరియు దానిని నాకడం మొదలుపెట్టాయి. ఆ బకెట్టు వద్ద కూర్చోడానికి అవి భయపడ్డాయి, అయితే అవి దానిని నాకగలిగాయి.

28 మరియు నేను ఇట్లన్నాను, "అది ఒక మంచి, పాతకాలపు పెంతెకొస్తు కూటమునకు సాదృశ్యము కాకపోతే మరేమిటి; మంచి, తీయని విషయాలతో ఎంతగా నిండిపోవడమంటే, వారు బయటకు వెళ్ళినప్పుడు, ఇతరులు వచ్చి దానిని నాకుతారు. ఒక నిజమైన సహవాసపు కూడిక అంటే అదేయైయున్నది. ఇప్పుడు మనము, దేవుని ఆశీర్వాదములతో నిండిన ఆ బకెట్టులో మన చేతులను ముంచడానికి, మోచేతులవరకు ముంచడానికి, ఈ విధంగా వస్తాము. మరియు దిగువున అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘము వద్ద జరుగుతున్న ఉజ్జీవములో మీరు దానిని కనుగొంటారని నేను నిశ్చయంగా చెప్పగలను, దిగువున అక్కడ ఇప్పుడు జరుగుతున్నది. ప్రభువు మిమ్మల్ని దీవించును గాక.

29 ఈ మధ్యనే ఒక రోజు, నేను ఫీనిక్సులో చెప్పాను, ఒక చిన్న...అది అవమానకరముగా అనిపించలేదని నేను ఆశపడుతున్నాను, అది ప్రతి ఉదయం వేదిక మీదకు వచ్చే ఒక సేవకుడి గురించైయున్నది, ఖచ్చితంగా, ఇరువై సంవత్సరాలుగా, అతడు ఇరువై నిమిషములు ప్రసంగించి, మరియు పిదప ఆపివేసేవాడు, మరియు కావున అది ఎందుకు ఆ విధంగా ఉండేదో వారికి అర్థం కాలేదు. మరియు అయితే, ఒక ఉదయమున, అతడు దాదాపు నాలుగు గంటలు ప్రసంగించాడు. మరియు ఆ——ఆ సంఘపెద్దలు అతణ్ణి వెనుకకు పిలిచి, మరియు——మరియు ఇట్లన్నారు, "సంఘకాపరిగారు, మేము నిజంగా నిన్ను ప్రేమిస్తున్నాము." ఇంకా ఇట్లన్నారు, "నీ వర్తమానములు అద్భుతంగా ఉంటాయని మేము——మేము అనుకుంటాము." మరియు ఇట్లన్నారు, "సంఘ పెద్దల బోర్డుగా, మాకు తెలుసు, ప్రతీ ఆదివారము నీవు సరిగ్గా ఇరువై నిమిషములు బోధించడాన్ని, మేము గమనించాము, మరియు సమయము కూడా చూశాము." మరియు ఇట్లన్నారు, "ఈ ఉదయము నాలుగు గంటలు ప్రసంగించావు." ఇట్లన్నారు, "మాకు అసలు అర్థం కావడంలేదు."

30 అందుకతడు ఇట్లన్నాడు, "సహోదరులారా, నేను మీకు చెప్తాను." అతడు ఇట్లు చెప్పాడు, "ప్రతి ఉదయం, నేను ప్రసంగించడానికి వచ్చేటప్పుడు," ఇట్లన్నాడు, "మీరు నన్ను వేదిక మీదకు పిలిచినప్పుడు, నేను ఈ మిఠాయి బిళ్ళను తీసుకొని దానిని నా నాలుక క్రింద పెట్టుకుంటాను. మరియు," ఇట్లన్నాడు, "ఇరువై నిమిషాలలో, ఆ మిఠాయి బిళ్ళ కరిగిపోయినప్పుడు," ఇట్లన్నాడు, "నేను——నేను——నేను ముగిస్తాను," అతడు ఇట్లన్నాడు, "ముగించాల్సిన సమయమైనదని నాకు తెలుస్తుంది." మరియు ఇట్లన్నాడు, "ఈ ఉదయం జరిగిన పొరపాటు ఏమిటంటే, నేను ఒక గుండీని పెట్టుకున్నాను."

31 కార్ల్ విలియమ్స్, జ్యెల్ రోస్, నాకెంతో సన్నిహితమైన సహోదరులు మరియు స్నేహితులైయున్నారు, ఈమధ్యనే ఒక రోజు వారు టౌనుకు వెళ్ళారు, మరియు నాకు ఇవ్వడానికని, దాదాపు అంత పెద్దగా ఉన్న ఒక గుండీని తెచ్చారు, మరియు, కానీ ఈ ఉదయం నేను దానిని కలిగిలేను. కాబట్టి, ఇక్కడ ఉండటానికి మనము సంతోషిస్తున్నాము.

32 ఇప్పుడు, ఇక్కడున్న ఎవరికైనా డాక్టర్ లీ వేల్ తెలుసా? తెలుసని నేను అనుకోవడంలేదు...బహుశా తెలియకపోవచ్చు. అతడు మునుపు ఒక బ్యాప్టిస్టు బోధకుడైయున్నాడు, దైవశాస్త్ర పండితుడైయున్నాడు, మరియు అతడు తన డిగ్రీలను పొందుకున్నాడు. అసలు ముందే, అతడు ఒక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడైయున్నాడు, మరియు అతడు చాలా చక్కని, వేదపండితుడైయున్నాడు. మరియు ఏడు సంఘకాలముల యొక్క నా టేపులు, వాటి వ్యాకరణను సవరించడానికి, నేను వాటిని అతనికి పంపించాను. ఎందుకంటే, నా పాత కెంటకీ భాషలోని "తాకినది, కాదు, మరియు పూర్తిగా, మోసుకెళ్ళుట, మరియు తీసుకెళ్ళుట," అనేవి పుస్తకములను చదివే ప్రజలకు మంచిగా అనిపించకపోవచ్చును, కాబట్టి నా కొరకు అతడు వాటి వ్యాకరణను సవరించబోతున్నాడు. మరియు పిదప, అతడు పూర్తి చేసిన తర్వాత, ఇంకా కొన్ని విషయాల కొరకు, వాటిని మరికొన్ని సార్లు తిరిగి పంపించాడు. మరి, ఆ పుస్తకము ఇప్పుడు, దాదాపు మూడు లేదా నాలుగు సంవత్సరాల తర్వాత,

ముద్రించబడనైయున్నది.

33 అతడు నన్ను ఇట్లడిగాడు, అతడు ఇట్లన్నాడు, “కేవలం నా వ్యాఖ్యానములతో, నేను ఒక పుస్తకమును రాయవచ్చా?”

మరియు నేను, “సరి, సహోదరుడా లీ, మంచిదే” అని అన్నాను. మరియు నేను ఇట్లనుకున్నాను...

34 అప్పుడతడు ఇట్లన్నాడు, “నేను నీకు ఒక విషయమును చెప్పబోతున్నాను.” ఇట్లన్నాడు, “అవి అమ్మకానికి కాదు; పంచడం కొరకైయున్నవి.”

నేను ఇట్లు చెప్పాను, “మంచిది, అలాగైతే, అది మంచిదేనని నేను నిశ్చయంగా చెప్పగలను.” చూశారా?

35 మరియు కావున వారికి స్పాన్సర్ షిప్ లభించినది, దానికి స్పాన్సర్ చేయడానికి దాదాపు పదిమంది వచ్చారు, మరి వారికి పదిహేను వందల డాలర్లు పడిందని, నేను అనుకుంటున్నాను, నాకు తెలిసినంతవరకు, పదివేల ప్రతుల కొరకైయున్నది. మరియు కావున అవి—అవి వచ్చాయి, కొన్ని రోజుల క్రితమే అవి ముద్రణ దగ్గరనుండి వచ్చాయి, మరియు నిన్న, రెండో మూడో తెచ్చారు, మరియు బిల్లీ వాటిని తీసుకొనివచ్చాడు. మరియు అవి—అవి పంచబడినవి. ఇప్పుడు, నేను దానిని అసలు చదవలేదు, దానిలో అతడేమి చెప్పాడో నాకు తెలియదు. కానీ నాకు...ఇది విశ్వాసము వలనైయున్నది. కానీ నాకు నిశ్చయత ఉన్నది, మీకు ఒకటి కావాలనుకుంటే, మీరు కేవలం మాకు ఉత్తరం వ్రాయండి, అది ఉచితంగా, మీకు పంపబడుతుంది. చూశారా? మరియు దాని పేరు ఇరవైయ్యవ-శతాబ్దపు ప్రవక్త అయ్యున్నది.

36 మరియు పిదప ఇక్కడ, పుస్తకముయొక్క ముందు పేజీలోని ఈ ఫోటోలో నేను గమనించాను, మీరు అనేకమంది ఈ ఫోటోను కలిగియున్నారు, అవును, మరియు దానిని చూసియున్నారు, టెక్సాస్, హ్యూస్టన్ లో అక్కడే ప్రభువుయొక్క దూత ఫోటో తీయబడ్డాడు, కానీ వారు దానిలో కొంత భాగమును కత్తిరించేశారు.

37 పిదప నేను వెనుక ఇక్కడ చూశాను. మరియు ఇక్కడున్నవారిలో ఎంతమంది నా కూడికలలో ఒకదానికి హాజరైనారో, మనం చూద్దామా? దాదాపు మీరంతా వచ్చారు అని నేననుకుంటున్నాను. అనేకసార్లు, “ఒకరి పైన వ్రేలాడుతున్న ఆ నీడ,” అని నేను చెప్పడాన్ని మీరు వింటుంటారు. ఇప్పుడు, చూడండి, మీరు ఒక విషయాన్ని చెప్పినట్లైతే, మరియు అది సత్యము కానట్లైతే, దేవుడు దానితో ఎటువంటి సంబంధమును కలిగియుండడు. మీకు తెలుసు కదా దేవుడు అబద్ధాలతో సంబంధం కలిగియుండడు, అయితే ఆయన సత్యమైనదానిని మాత్రమే బలపరుస్తాడు.

38 కాబట్టి ఆయన మోషేకి చెప్పినప్పుడు, ఆ వెనుక అరణ్యములో, ఆ అగ్నిస్తంభములో, ఆ మండుచున్న పొదలో ఆయన అతణ్ణి కలిసినప్పుడు, పిదప ఆయన ఆ ప్రజలను బయటకు తీసుకువచ్చినప్పుడు, ప్రయాణము కొరకు, మోషేను బయటకు వెంబడించేవారు ఉండగా, పిదప ఆయన అనగా, అదే అగ్నిస్తంభము సీనాయి పర్వతం మీదకు దిగివచ్చి, మరియు మోషే చెప్పినది సత్యమని నిర్ధారించాడు.

39 ఇప్పుడు, దేవుడు దానిని చేస్తాడు. ఆయన ఎల్లప్పుడూ దానిని చేస్తాడు. కాబట్టి ఇక్కడున్న ఈ వెలుగు, అవును, మనము దానిని దేవుని సంబంధమైనదానిగా గుర్తిస్తాము, ఎందుకనగా అది అదే స్వభావమును కలిగియున్నది మరియు ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు చేసిన ప్రతిదానిని చేస్తున్నది.

40 పిదప దీని గురించి, "ఇక్కడున్న ఈ వ్యక్తి, నీవు మరణమునకు కమ్మబడియున్నావని, ఒక నల్లని నీడ ఉండటాన్ని నేను చూస్తున్నాను," అని చెప్పేవాణ్ణి. ఎంత మంది, అది చెప్పబడటాన్ని మీలో అనేకమంది విన్నారు! సరి, ఇక్కడ ఈ మధ్యనే ఒక కూడికలో, ఒకరు ఆసక్తితో ఉన్నారు, ఆ విధంగా చెప్పబడినప్పుడు, వారు దానిని ఫోటో తీయగలరేమో అని చూడాలనుకున్నారు. కాబట్టి వారు...అక్కడ దగ్గరగా ఒక స్త్రీ కూర్చొనియున్నది, మరియు ఈ వ్యక్తి ఒక కెమెరాను కలిగియున్నాడు. మరియు నేను ఇట్లన్నాను, "ఇక్కడ కూర్చొనియున్న ఈ స్త్రీ, శ్రీమతి. ఫలానా-ఫలానా అయ్యున్నది," అదేమిటో అది చెప్పాను. నేను ఇట్లన్నాను, "ఆమె మరణమునకు కమ్మబడియున్నది, అయితే ఆమెకు క్యాన్సరు ఉన్నది." మరియు సరిగ్గా అప్పుడే అతడు ఫోటో తీశాడు, ఎందుకంటే అది చాలా సమీపంలో ఉన్నది. మరియు అదిగో అది అక్కడున్నది, చూడండి, ఆ కప్పినట్లుగా ఉన్న, క్యాన్సర్ యొక్క మరణపు నీడ ఆ స్త్రీ పై వ్రేలాడుచున్నది. మరియు అప్పుడు పరిశుద్ధాత్మ మరలా మాట్లాడినాడు...

41 ఇప్పుడు, వారు దీనిని ఆ పుస్తకములో వేసినప్పుడు, వారు దానిని ఎగరగొట్టేశారు, కాబట్టి వారు మరొక పుస్తకమును ముద్రించేవరకు మాత్రమే దీనిని ఇక్కడ ఉంచారు. మరియు ఆ కారణం చేతనే మీకు అక్కడ ఆ విడి పేజీ కనబడుతుంది. ఆ పుస్తకమును ముద్రించినది *వాయిస్ ఆఫ్ హీలింగ్* వారని నేను అనుకుంటున్నాను.

42 మరియు అది పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతుంది. మరియు ప్రజలు దానిని చదవగలుగునట్లు చేయడానికి, కేవలం ప్రజలలోకి దానిని తీసుకెళ్ళడానికి, దాని కోసం పదిహేను వందల డాలర్లను వెచ్చించిన స్పాన్సర్ల పేర్లు, పుస్తకము వెనుక ఇవ్వబడినవి. కాబట్టి, అది ఉచితంగా ఇవ్వబడుతుంది, మరియు అది ఒక చక్కని చిన్న పుస్తకమైయున్నది. మరియు దానిలో విషయము ఏమున్నదో నాకు తెలియదు, నేను దానిని అసలు చదవలేదు; తండ్రి దానిని ఎరిగియున్నాడు.

43 అయితే చూడండి, నాకైతే, అది, అది ఖచ్చితమైన సత్యమైయున్నది. మనము చూసేది దాని కొరకేయైయున్నది, సత్యము కొరకేయైయున్నది. "మీరు సత్యమును ఎరుగుదురు, సత్యము మిమ్మల్ని స్వతంత్రులుగా చేయును," అని యేసు చెప్పాడు. మరియు ఆయనే ఆ సత్యమైయున్నాడు. ఆయన, యేసు, దేవుని కుమారుడు, వాక్యముయొక్క సత్యమైయున్నాడు, ఎందుకంటే ఆయన శరీరధారియైన వాక్యమైయున్నాడు. ఆదియందు వాక్యముండెను, మరియు వాక్యము దేవుని యొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను." అప్పుడు, అదే ఆయనను సత్యముగా చేసినది, ఎందుకంటే వాక్యము సత్యమైయున్నది, మరియు ఆయన సత్యమైయున్నాడు.

44 ఇప్పుడు ఈ అంత్యదినములలో ఆయన తిరిగిరావడాన్ని మనము చూస్తున్నప్పుడు, దేవునియొక్క ఈ గొప్ప కదలిక, ప్రపంచ దేశములగుండా

కదలాడుతూ, ఒక వధువు కొరకు ప్రజలను సమకూర్చడాన్ని మనం చూస్తున్నప్పుడు, అది సత్యమైయున్నది.

45 సంవత్సరాల క్రితం, "భాషలలో మాట్లాడటం వంటిదేదియు లేదు. అది బుద్ధిహీనతైయున్నది," అని వారన్నారు. దేవుడు దానిని వాగ్దానం చేశాడు, మరియు అది సత్యమని ఆయన దానిని ఋజువుచేశాడు. అది నిజము.

46 ఈ ఉదయం ఒకరు ఇట్లన్నారు, అది పిల్లలతో వారి బాప్తిస్మము విషయములో వ్యవహరించే మన గౌరవప్రదమైన సహోదరి అని నేను నమ్ముతాను, ఆమె ఇట్లన్నది, "ఒకరు భాషల్లో మాట్లాడటాన్ని మీరు వినవచ్చు. కానీ, ఒకరు భాషల్లో పాడటాన్ని వినడం, చూడండి, అది చాలా చక్కని విషయమైయున్నది."

47 నా మొదటి అనుభవము నాకు జ్ఞాపకమున్నది, నేను ఇండియానాలోని ఫోర్ట్ వేయిన్ లో రెడిగర్ టెబర్నికల్ లో ఉన్నాను. మరియు సహోదరుడు B. E. రెడిగర్ యొక్క——యొక్క మరణం తర్వాత, నేను మాట్లాడుతూ ఉన్నాను, ఒక స్వస్థతా కూడికను కలిగియున్నాము. మరియు సహోదరుడు బోస్వర్త్, పాల్ రేడర్ అక్కడ ఉన్నారు. మరియు నా వలె, మీలో పెద్దవారైన చాలామందికి, మీకు పాల్ రాడర్ గుర్తుండియుంటాడు; మరియు అతడు ఒక బాప్టిస్టు, మరియు మేము, మేము గొప్ప స్నేహితులమైయున్నాము. మరియు అయితే అక్కడ మాట్లాడుతున్నప్పుడు, రోగులకు ప్రార్థన చేయబోతున్నాను. అప్పుడు అది వారికి ఒక వింతైన విషయమైయున్నది. కానీ ఒక స్త్రీ, కుంటివాడైన ఒక చిన్న పిల్లవాణ్ణి తీసుకొని వచ్చింది, మరియు, అతడు వేదిక పైకి వస్తుండగా, ప్రభువుయొక్క దర్శనం ప్రత్యక్షమై ఆ చిన్నపిల్లవాడి విషయమేమిటో అదంతా అతనికి తెలియజెప్పినది. మరియు ఆ చిన్న పిల్లవానిని నా చేతుల్లో పెట్టమని నేను ఆమెను అడిగాను.

48 ఇప్పుడు కేవలం ఆ సహోదరియొక్క సాక్ష్యము కొరకు చెప్తున్నాను, తద్వారా దేవుని వాక్యప్రకారముగా, చూడండి, ఈ ఘడియ కొరకైన దేవుని వాగ్దానము ప్రకారంగా అది పని చేసినప్పుడు, ఎటువంటి ఆనందము కలుగుతుందో మరియు దేవుని కృపయొక్క నిజమైన కార్యరూపం ఏమి చేయగలుగుతుందో, మీరు చూడగలుగుటకు చెప్తున్నాను.

49 ఇప్పుడు, దేవుడు నోవహుకు చేసిన వాగ్దానము ఈనాడు మన కొరకు పనిచేయదు. దేవుడు మోషేకి చేసిన వాగ్దానము, మరి మనము మోషే వర్తమానమును కలిగియుండలేము. మోషే నోవహు వర్తమానమును కలిగియుండజాలడు. మనము ఈ ఘడియయొక్క వర్తమానమును కలిగియున్నాము. మనము లూథర్ యొక్క వర్తమానమును కలిగియుండలేము. మనము వెస్లీ యొక్క వర్తమానమును కలిగియుండలేము. ఇది మరొక కాలమైయున్నది. దేవుడు ప్రతి కాలమునకు తన వాక్యమును కేటాయించాడు. మరియు ఆ కాలము వచ్చినప్పుడు, అది సత్యమని ఋజువు చేయడానికి, ఆ వాక్యమును నిర్ధారించడానికి ఆయన ఎవరో ఒకరిని అక్కడికి పంపుతాడు. మరియు ఇప్పుడు వాటిలో ప్రతి ఒక్కదానిలో మనము ఇట్లు కనుగొంటాము, యేసు ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు సరిగ్గా ఆయన చెప్పినట్లుగానే అది ఉన్నది, ఆయన ఇట్లన్నాడు, "మీరు ప్రవక్తల సమాధులను కట్టారు, మరియు మీ పితరులే వారిని వాటిలో పెట్టారు."

50 ఇప్పుడు, నేను ఐరిష్ వాడనైయుండగా, మీరు ఎరిగియున్నట్లు, నా ప్రజలు క్యాథలిక్కులైయున్నారు. ఇప్పుడు మేము...ఇప్పుడు వారు—వారు పరిశుద్ధ ప్యాట్రిక్ గురించి మాట్లాడుతారు, క్యాథలిక్కులు అతడు తమకు చెందినవాడని చెప్పుకుంటారు. మంచిది, నేను ఎంతగనం ఒక క్యాథలిక్కునో అతడు కూడా అంతే క్యాథలిక్కుయైయున్నాడు. వారు జోన్ ఆఫ్ ఆర్క్ గురించి మాట్లాడుతారు. వారు ఆ అమ్మాయిని, ఒక మంత్రగత్తె అని, ఒక కట్టెకు కట్టేసి దహించివేశారు, అది మనందరికీ తెలుసు, ఆమె ఆత్మసంబంధియైయుండి దర్శనాలను చూసినది గనుక అట్లు చేశారు. అవును, ఒక వంద సంవత్సరాల తర్వాత, వారు ఆ యాజకుల శరీరాలను త్రవ్వి, మరియు ప్రాయశ్చిత్తంగా, వాటిని నదిలో పారవేశారు. కానీ అవసరమైంది అది కాదు, చూడండి.

51 వారెల్లప్పుడు దానిని తప్పిపోతారు. మానవుడు ఎప్పుడు కూడా దేవుడు ఇదివరకు చేసినదానికి ఆయనను స్తుతిస్తున్నాడు, మరియు ఆయన భవిష్యత్తులో ఏమి చేస్తాడా అని ఎదురుచూస్తున్నాడు, మరియు ప్రస్తుతం ఆయన చేస్తున్నదానిని పట్టించుకోవడంలేదు. అది కేవలం మానవుడి స్వభావమైయున్నది. మరియు ఈ లోకపు మనుష్యుడు, అతడు తన స్వభావమును మార్చుకోలేదు.

52 కాబట్టి ఈనాడు, మన వర్తమానము, "బబులోను నుండి బయటకు రండి, మరియు స్వతంత్రులుగా ఉండండి, మరియు—మరియు ఆత్మతో నింపబడండి, మరియు మీ దివిటీలను శుభ్రము చేసుకుని తేటగా ఉంచుకోండి, మరియు పైకి చూడండి, మన విమోచన సమీపించియున్నది," అని మనం కలిగియున్న వర్తమానమును గూర్చిన ఈ సంగతులు, సజీవులైయుండి మరియు మన ప్రియమైన ప్రభువుయొక్క నామమును పిలిచే అనేకమంది ప్రజలకు అవి అపరిచితమైనవని మనము కనుగొంటాము.

53 అయినను దానంతటి మధ్య, ఆ ప్రజలకు, ఆ సంఘశాఖ ప్రజలకు వ్యతిరేకంగా మనకు ఏమీ లేదు. వారు మంచివారే, వారు చక్కనివారైయున్నారు. సువార్తలో వారు మన—వారు మన జతపనివారైయున్నారు, ఎందుకంటే యేసు ఇట్లు చెప్పాడు, "నా తండ్రి అతడిని ఆకర్షించితేనే గానీ, ఎవడును నా యొద్దకు రాలేడు. మరియు—మరియు నా తండ్రి నాకు అనుగ్రహించినవారందరూ, వారు వచ్చెదరు."

54 కాబట్టి, మనం విత్తనాలు నాటడానికి మాత్రమే బాధ్యులమైయున్నాము. కొన్ని దారి ప్రక్కన పడ్డాయి, కొన్ని వివిధ రకమైన నేలల్లో పడ్డాయి, కొన్ని మంచి నేలలో పడి నూరంతలుగా ఫలించాయి. కాబట్టి, మనము కేవలం విత్తనాలను నాటేవారమైయున్నాము. అవి పడుతున్నప్పుడు వాటిని నిర్దేశించేది దేవుడేయైయున్నాడు. మరియు ఇప్పుడు బహుశా, ఈ ఉదయం, ఎవరినైనా ప్రోత్సాహపరచగల ఒక చిన్న విత్తనము, ఎక్కడైనా పడాలని మనము ప్రార్థిస్తున్నాము. మరియు కేవలం ఒక—ఒక—ఒక వ్యక్తిగా...

55 నేను ఎవరి గురించైతే మాట్లాడబోతున్నానో ఆ స్త్రీని గూర్చిన నా సాక్ష్యమును ముగించడానికి చెప్తున్నాను. ఈ స్త్రీ ఈ చిన్న బిడ్డను తీసుకొనివచ్చినది, ఒక చిన్న అబ్బాయి, దాదాపు పది, పన్నెండు సంవత్సరాలు ఉంటాయని, నేను అనుకుంటున్నాను, మరియు బహుశా అంత వయస్సు ఉండకపోవచ్చును, ఎందుకంటే ఈ స్త్రీ అతణ్ణి ఎత్తుకొనియున్నది. మరియు ఆమె అతణ్ణి నాకు

ఇచ్చినది. మరియు సరిగ్గా అప్పుడే, నేను ఆ బిడ్డ కొరకు ప్రార్థిస్తుండగా, ఆ చిన్నవాడు నా చేతులలోనుండి దూకి మరియు వేదిక మీదనుండి క్రిందకు పరుగెత్తాడు, దాదాపు మూడువేల-ఐదు వందలు లేదా నాలుగువేల మంది ప్రజలయెదుట అది జరిగినది. మరియు వారు చూసినప్పుడు, జరిగించబడిన ఆ మొదటి కార్యమును వారు చూసినప్పుడు, ఆ తల్లి, ముందు వరుసలో కూర్చొనియుండి, స్పృహతప్పి అలాగే కూర్చుండిపోయినది. మరియు ఒక చిన్న ఆమిష్ అమ్మాయి...

56 మీకు ఆమిష్ ప్రజలతో పరిచయమున్నదా? ఆ ప్రజలు ఈ ప్రాంతములో ఉన్నారో లేదో నాకు తెలియదు, పొడవైన తలవెంట్రుకలు కలిగియుంటారు, వారు చాలా మధురమైన ప్రజలైయున్నారు, చాలా శుభ్రముగా మరియు మంచిగా ఉండునట్టి ప్రజలైయున్నారు. మీకు తెలుసా, మెన్నోనైట్స్ వారందరిలో, లేదా ఆమిష్ వారందరిలో, మరియు అటువంటివారందరిలో, ఒక్క బాలనేరము కూడా నమోదు కాలేదు. వారు హాస్యాస్పదంగా ఉంటారని మీరనుకుంటే అనుకోండి, కానీ వారు కలిగియున్నదేదో మన గృహములలో మనకు కొదువగా ఉన్నది. వారి మధ్యన చిన్నపిల్లలు అసభ్యంగా ప్రవర్తించడంవంటిది జరిగినట్లుగా, కోర్టులో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. వారు తమ పిల్లలను, ఒక్క మార్గములో పెంచుతారు, మరియు వారు ఆ మార్గములోనే వెళ్తారు.

57 మరియు ఈ యవ్వనస్త్రీ ఒక ప్రఖ్యాతిగాంచిన పియానో కళాకారిణియైయున్నది, ఒక అందమైన యవ్వనస్థురాలు, మరియు పొడవైన, బంగారువర్ణపు తలవెంట్రుకలు, వెనుక కూర్చబడియున్నవి. మరియు ఆమె అటుగా చూసినప్పుడు...ఇప్పుడు, ఆమె ఆమిష్ స్త్రీయైయున్నది, ఆమెకు పెంతెకొస్తు గురించి ఏమీ తెలియదు, మరియు నాకు కూడా తెలియదు. కానీ ఆమె వేదిక మీదుగా చూసి, మరియు ఆ చిన్న అబ్బాయి, అక్కడనుండి నడుచుకుంటూ వెళ్ళడాన్ని చూసినప్పుడు, ఆమె తన చేతులను పైకెత్తినది.

58 మూఢభక్తి ఉన్నదని నాకు——నాకు తెలుసు, మరియు నేను ఆ విధంగా లేనని నేను ఆశపడుతున్నాను. నేను——నేను అబద్ధికుడను కాను. మరియు నేను——నేను కాను, ఒకవేళ నేను తప్పు చెప్పినట్లైతే, నేను——నేను బుద్ధిపూర్వకంగా తప్పు చెప్తున్నట్లు కాదు, నేను తెలియక తప్పు చెప్తున్నట్లవుతుంది.

59 అయితే ఆ అమ్మాయి తన చేతులను పైకెత్తినది, మరియు ఆ తలవెంట్రుకలు తన భుజముల మీదుగా పడినది, మరియు ఆమె తెలియని భాషలో పాడటం మొదలుపెట్టింది. మరియు ఆమె, "గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపములో ఉన్నాడు, ఆ జాలి చూపే యేసు" అనే గీతమును వాయిస్తూ ఉన్నది. మరియు ఆమె అక్కడనుండి గెంతిన తర్వాత...ఇప్పుడు ఇది వినడానికి చాలా వింతగా ఉంటుందని నాకు తెలుసు. అయితే భాషలలో మాట్లాడటం గురించి ఈ అమ్మాయికి అసలు ఏమీ తెలియదు, కానీ ఆమె ఒక తెలియని భాషలో, "గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపములో ఉన్నాడు, ఆ జాలి చూపే యేసు," అనే గీతమును పాడుతున్నది. మరియు ఆ పియానో, "గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపములో ఉన్నాడు, ఆ జాలి చూపే యేసు" అనేదానిని ఆపకుండా దానికదే మ్రోగిస్తూ ఉన్నది. ఇంకేంటి, వారు ఆ బలిపీఠము వద్ద మొత్తం, మరియు దిగువున బాల్కనీ నుండి, నేల మీద వరకు, పూర్తిగా నిండిపోయారు, ప్రజలు కేకలు వేస్తూ ఉన్నారు!

ఆ అమ్మాయి అక్కడ నిలబడి, ఆమె తలను ఆ విధంగా పైకెత్తుకొని, వేరే భాషల్లో మాట్లాడుతూ ఉన్నది; మరియు, ఆ పియానో, దానియొక్క తెల్లని దంతపు బటన్లు ఇంకను కదులుతూనే ఉన్నాయి:

ఆ గొప్ప వైద్యుడు ఇప్పుడు సమీపముగా ఉన్నాడు,
జాలిగల యేసు,
కృంగిపోవుచున్న హృదయములు ఉల్లసించులాగున
ఆయన మాట్లాడుతాడు,
యేసు తప్ప మరే నామము లేదు.

60 ఓ! అది..." మన కొరకు ఏమి దాచబడియున్నవో, అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు." నేను ఏమనుకుంటానో మీకు తెలుసా? మన అంతరాత్మకు విడుదలనిచ్చి, మన కొరకు ఏదైనా చేయగల, దేవునియొక్క అసలైన, నిజమైన శక్తితో, ఆకాశమంతయు నిండియుండగా, ఒక ప్రత్యామ్నయమును లేదా కేవలం ఒక కల్పిత-విశ్వాసమైయున్న దేనినో మనము అసలు ఎందుకు——ఎందుకు అంగీకరించాలి? దేవుడు మిమ్మల్ని దీవించును గాక. ఇప్పుడు, అనేక సంగతులు ఉన్నాయి.

61 ఈ పుస్తకమును ఎక్కడ తీసుకోవాలో నేను మీకు అసలు చెప్పనేలేదు, చూడండి. జఫర్సన్విల్ వద్ద, పోస్టాఫీస్ బాక్సు 325. మరియు మీరు ఉత్తరం రాస్తే, ఇంకేంటి, వారు దానిని మీకు పంపిస్తారు. లేదా, ఇలాగైనా చేయండి, కూటములలో ఒకదానికి హాజరవ్వండి, వారు వాటిని పంచుతుంటారు.

62 ఇప్పుడు, ఈ చక్కని సహవాసపు సమయమునకై నేనెంతో కృతజ్ఞుడనైయున్నాను. మరియు క్రైస్తవ వ్యాపారవేత్తల దగ్గర, జక్కయ్య గురించి నేను చెప్తూ ఉండే ఒక చిన్న కథ గురించి ఈ ఉదయం నేను ఆలోచిస్తూ ఉన్నాను. నేను దానిని చెప్పడాన్ని మీలో అనేకులు విన్నారు, ఈ చిన్న వ్యక్తి, ప్రభువుయొక్క వివేచనను, ఎలా నమ్మలేదు అనేదాని గురించైయున్నది. అవును, మనము ప్రతీ కాలములో కలిగియున్నట్లే, మీరు ఒక అసలైనదానిని చూస్తారు, పిదప మీరు అనుకరణలు చూస్తారు. మరియు మనం కేవలం దానిని భరించాల్సిందంతే. కానీ మంచి, గట్టి ఆలోచనాపరులు మరియు లేఖనాలను అనుసరించే వ్యక్తులు గ్రహిస్తారు, చూడండి. మరి, మనము, మరి ఏది ఏమైనా గాని...

63 శ్రీమతి. ఆమీ సెంపుల్ మెక్ ఫర్సన్, ఆమె ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ఆమె పరిచర్యలో, దాదాపు ప్రతీ స్త్రీ బోధకురాలు ఆ రెక్కలవంటి వాటిని, మీకు తెలుసు కదా, లేదా అటువంటి గౌనులను ధరించి, మరియు బైబిలును పట్టుకొని వెళ్ళేవారని వారు చెప్తారు.

64 ఈనాడు దేశములో ఉన్న బిల్లీ గ్రాహములను చూడండి. అయితే, మీకు తెలుసా, బిల్లీ గ్రాహమ్ ఎన్నడూ మీ స్థానమును తీసుకోలేడు. నేను బిల్లీ స్థానమును తీసుకోలేను, అతడు నా స్థానమును తీసుకోలేడు. నేను మీ స్థానమును తీసుకోలేను, మరియు మీరు నా స్థానమును తీసుకోలేరు. మీరు దేవునిలో, వ్యక్తిగతంగా లెక్కించబడతారు. ఒక ఉద్దేశ్యము కొరకు, దేవుడు మిమ్మల్ని మీరున్న విధంగా చేశాడు. మనము కేవలం మన స్థానము కనుగొని, మరియు పిదప అక్కడే నిలిచియుంటే ఎంతో బాగుంటుంది. మనము ఏదైనా

భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తే, అప్పుడు, చూడండి, మనం——మనం ఇంకెవరికో చెందిన భాగములో ఉంటాము, మరి మనం కేవలం దేవునియొక్క చిత్రమును గజిబిజి చేస్తాము.

65 ఈనాడు సంఘశాఖా ప్రపంచములో ఉన్న బిల్లీ గ్రాహమ్ ను మనము తీసుకుందాము, అతడు, మనము దానిని బహుశా ఒక ఫుట్ బాల్ ఆటగాడితో పోలిస్తే, బంతి అతని దగ్గర ఉన్నది.

66 ఇప్పుడు మీ స్వంత జట్టుగాడి నుండి బంతిని తీసుకోడానికి మీరు ప్రయత్నిస్తే, మీరు కేవలం మీ జట్టును పాడుచేస్తున్నారంతే. మీ జట్టుగాడిని కాపాడుకోండి, చూడండి. అతణ్ణి కాపాడుతూనే ఉండండి, అతడు పరుగు తీయగలుగునట్లు ఆ వేరే జట్టువారికి అడ్డంగా ఉండండి. మరియు కొంతసేపైన తర్వాత మనము గమ్యానికి చేరుకుంటాము, మరియు యేసు వస్తాడు, మరప్పుడు అంతా పూర్తవుతుంది. ప్రభువు మిమ్మల్ని దీవించును గాక.

67 ఇప్పుడు నేను, ఈ జక్కయ్య అనే వ్యక్తి గురించి చెప్పిన విషయానికి వస్తున్నాను. మరియు మీకు తెలుసు కదా, అతడు ఈ చెట్టునెక్కి, ఆకులతో తననుతాను చుట్టుకొనియుండటం గురించి నేను చెప్పాను. మరియు అతడు చెట్టు దిగివచ్చినప్పుడు, అతడు యేసుతో ఇంటికి వెళ్ళాడు. మరియు నేను ఇట్లు చెప్పాను, "అతడు సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తల బ్రాంచీలో ఒక సభ్యుడైనాడు." కాబట్టి ఈ ఉదయం, ఇక్కడ ఎవరైనా జక్కయ్యలు ఉన్నట్లైతే, మీరు ఆ మంచి సలహాను తీసుకొని సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలలో సభ్యులవుతారని నేను ఆశపడుతున్నాను.

"సంపూర్ణ సువార్తనా?" అని మీరంటారు. అవును, అయ్యా.

68 యేసు ఆ ఒక్కదానిలో మాత్రమే ప్రసంగించియుండేవాడు, సంపూర్ణ సువార్తలోనే అయ్యుంటుంది. అది సరియైయున్నది. అది సరి కాదా? నిశ్చయంగా, ఏలయనగా ఆయనే సంపూర్ణ సువార్తయైయున్నాడు. అది నిజము. ఆయన తననుతాను నిరాకరించుకోలేడు.

69 అయితే ఇప్పుడు నేను ఇక్కడ కొన్ని లేఖనములను వ్రాసుకొనియున్నాను, అది ఒక చిన్న, సాధారణమైన అంశము గురించైయున్నది, మీరు కొద్దిసేపు నాతో ఓపికతో ఉంటే, దానికి కేవలం కొన్ని నిమిషాలే పడుతుంది. మరియు మనం దీనిని చేయడానికిముందు...ఇప్పుడు, మనం కూడి-వచ్చిన మన చిన్న సహవాసములో, మరి ఒక బకెటులో చేతులు పెట్టిన ఎలుగుబంటి గురించి, మరియు మొదలగువాటి గురించి మాట్లాడుకున్నాము, ఇప్పుడు మనం దీనంతటినీ ప్రక్కకు పెట్టేద్దాము, మరియు మనము పరిచయస్తులము అవుతున్నామని అనుకుంటున్నాను. మరియు, ఇప్పుడు మనము వాక్యముయొక్క లోతైన భాగములోనికి ప్రవేశించగోరుతున్నాము.

70 ఇప్పుడు మనం దానిని సమీపిస్తుండగా, మన తలలు వంచుకుందాము. ఎందుకంటే, మొదట, గ్రంథకర్తతో మాట్లాడకుండా, వాక్యమును సమీపించడానికి మనకెటువంటి హక్కు లేదు.

71 మన తలలు వంచుకొని, మన కన్నులు మూసుకొనియుండగా, మరి మన తలలతో పాటు మన హృదయాలు కూడా వంచబడియున్నవని నేను

నమ్ముతున్నాను. నేను నా కన్నులెత్తి మరియు జనసమూహము వైపు చూస్తుండగా, తమ చేతులను పైకెత్తి, "సహోదరుడా, సేవకుడా, నన్ను నీ ప్రార్థనలో జ్ఞాపకము చేసుకొనుము. నేను—నేను ఈ రోజు అవసరతలో ఉన్నాను" అని చెప్పేవారు ఎవరైనా ఇక్కడ ఉన్నారేమోనని నేను అడుగుతున్నాను? దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. ఇప్పుడు ఆయన మీ హస్తమును చూస్తాడు. మీ హస్తము వెనుక, మీ హృదయములో ఏమున్నదో ఆయన ఎరిగియున్నాడు. ఆయన దానిని అనుగ్రహించాలన్నది, నా ప్రార్థనైయున్నది.

72 ప్రియమైన దేవా, నీ దీనమైన పిల్లలమైన మేము, క్రీస్తు మీదనే అనుకుంటూ, మరియు మరియెక్కువగా ఆయనవలె మారాలని ఆశపడుతుండగా, కేవలం మేము ఏమైయున్నామో అలాగే ఉండి, మరియు మాట్లాడుకుంటూ మరియు సహవాసము కలిగియుండున్నట్లు ఇక్కడ కూడుకోవడానికి, ఈ భవనము నిమిత్తము మేము కృతజ్ఞులమైయున్నాము. ప్రభువా, సమీపమున కూర్చునియున్న సేవక సహోదరులు ఉన్నారు, వారు ఇక్కడ నిలబడి ఈ వాక్యమును ప్రకటించగలుగుటకు, నీయొక్క అర్హతలేని సేవకుడనైన నా కంటే ఎక్కువ సామర్థ్యత కలిగియున్నారు, కానీ ఇప్పుడు నా వంతు వచ్చినది. మరియు, తండ్రీ, సరిగ్గా దేవుని చిత్తానుసారముగా లేని దేనినైనా ఒకవేళ నేను చెప్పబోయినట్లైతే, నేను దానిని పలికేలోపే, సింహములు దానియేలును ఇబ్బంది పెట్టకుండునట్లు, ఒక దినమున, నీవు వాటి నోళ్ళను మూసివేసినట్లే; నీవు నా నోరును మూసివేయాలని, నేను ఈ రోజు, ప్రార్థిస్తున్నాను.

73 తండ్రీ, ఇప్పుడు ప్రతియొక్కరిని, ప్రతీ సేవకుడిని జ్ఞాపకము చేసుకోమని మేము నిన్ను కోరుతున్నాము. మరియు ప్రభువా, ఇక్కడ పట్టణములో, దిగువున అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ వరకు జరుగుతున్న ఈ ఉజ్జీవము, ప్రియమైన దేవా, ఈ బారు దుకాణములన్నీ ఖాళీయైపోయి మరియు వీధులలో తిరిగే పిల్లలు దేవుని సింహాసనము యొద్దకు తీసుకురాబడి, ఆయనయొక్క మంచితనముతో మరియు ఆయనయొక్క ఆత్మతో నింపబడునట్లు ఈ పట్టణమంతయు దేవుని శక్తిచేత కుదిపివేయబడేంతగా, అక్కడికి నీవు ఒక మహత్తరమైన ఉజ్జీవమును పంపిస్తావని, నేను ప్రార్థిస్తున్నాను. పరలోకపు తండ్రీ, దానిని అనుగ్రహించుము.

74 మరియు ఈ ఉదయం, మంచు నుండి ఆశ్రయముగా, ఈ కూటము లోపలికి తీసుకురాబడిన, పురుషుడైనా, స్త్రీయైనా, అబ్బాయియైనా లేదా అమ్మాయియైనా ఉన్నట్లైతే, ఒక మర్మయుక్తమైన విధానములో, గొప్ప పరిశుద్ధాత్మ వారి హృదయమును దర్శించి మరియు వారితో మాట్లాడాలని మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, బహుశా ఒకప్పుడు నిన్ను సంతోషపరచి, మార్గము తప్పినవారు ఎవరైనా ఉండవచ్చును, అయితే ఇప్పుడు దారి తప్పిపోయియుండవచ్చును; ప్రభువా, ఈ ఉదయమున, వారిని తిరిగి తీసుకొనిరమ్ము.

75 మరియు ఈ బ్రాంచీ కొరకు, సహోదరుడు ఎర్ల్ కొరకు మరియు అతని భార్య కొరకు, మరియు ఇతరుల కొరకు మేము ప్రార్థిస్తున్నాము. ప్రభువా, దానిని అనుగ్రహించుము.

76 వాక్యముయొక్క పేజీలను మేము తెరచుచుండగా, ఇప్పుడు మాకు జీవపురొట్టెను విరువుము, ఎందుకనగా బైబిలు గ్రంథమునకు ఎటువంటి వ్యక్తిగత అనువాదము లేదని మేము ఎరిగియున్నాము. అయితే, ఆయనయొక్క

వాక్యమును అనువదించడానికి దేవునికి మేము అవసరంలేదు, ఆయనే తన స్వంత అనువాదకుడైయున్నాడు. ఒక దినమున, "వెలుగు కలుగును గాక" అని ఆయన పలికాడు మరియు వెలుగు కలిగినది. "కన్యక గర్భవతియగును" అని ఆయన పలికాడు, మరియు ఆమె గర్భవతియైనది. "మరియు అంత్య దినములలో నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను," మరి లోకము ఏమన్నా గానీ, ఆయన దానిని చేశాడు. ఆయనకు ఏ అనువాదకుడు అవసరము లేదు. దానిని జీవింపజేయడం ద్వారా మరియు అది ఆ విధంగా ఉన్నదని నిర్ధారించడం ద్వారా ఆయన తన స్వంత మాటలను అనువదిస్తాడు. ప్రభువైన యేసూ, మా హృదయాలలోనికి రమ్ము, మరియు మాకు అవసరమైనవాటిని, ఈ దినమున, మాకు అనువదించుము. యేసు నామములో మేము అడుగుచున్నాము. ఆమేన్.

77 ఇప్పుడు బైబిల్ గ్రంథంలో, మీరు తెరవండి. నేను ముందుగా వాక్యమును చదువకుండా, ఒక్క వర్తమానమును ప్రసంగించడానికైనా నేను ఎన్నడూ ప్రయత్నించలేదని నేను నమ్ముతున్నాను. ఎందుకంటే, నా మాట విఫలమవుతుంది, నేను ఒక మానవుడను. కానీ ఆయన వాక్యము అసలు విఫలమవ్వజాలదు, ఆయన దేవుడైయున్నాడు. కాబట్టి ఇప్పుడు కేవలం ఒక చిన్న పాఠ్యాంశము కొరకు మనం తెరుద్దాము, మరియు ప్రభువు చిత్తమైతే, దాదాపు ముప్పై, నలభై నిమిషాలలో మనం బయటకు వెళ్తాము.

78 ఇప్పుడు ప్రకటనలో, మనము ప్రకటన 3వ అధ్యాయమును తీయగోరుతున్నాము, 14వ వచనముతో ప్రారంభించుదాము. మరియు మనము కేవలం కొద్ది భాగమును చదవగోరుచున్నాము, అది లవొదికయ సంఘకాలమునకు ఒక వర్తమానమైయున్నది. మరియు నేను ఇట్లు నమ్ముతున్నాను, దాదాపు ఆత్మ-నింపుదలగలవారందరు మరియు నమ్ముతున్నట్టి బైబిలు చదవరులందరూ దానికి, అనగా మనము లవొదికయ సంఘకాలములో ఉన్నామన్నదానికి ఆమేన్ చెప్పగలరని నేను అనుకుంటున్నాను, ఎందుకంటే అది చివరి కాలమైయున్నది. ఈ సమయములో సంఘముయొక్క స్థితిని గూర్చిన వర్తమానమును వినండి.

> *లవొదికయలో ఉన్న సంఘపు దూతకు...ఈలాగు వ్రాయుము; ఆమేన్ అనువాడును, నమ్మకమైన సత్యసాక్షియు, దేవుని సృష్టికి ఆదియునైనవాడు, చెప్పు సంగతులేవనగా;*
>
> *నీ క్రియలను నేనెరుగుదును,...నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు: నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు.*
>
> *నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక, నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను.*
>
> *నీవు దౌర్భాగ్యుడవును,...దిక్కుమాలిన వాడవును,...దరిద్రుడవును,...గ్రుడ్డివాడవును, మరియు దిగంబరుడవునై యున్నావని యెరుగక; నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు;*
>
> *నీవు ధనవృద్ధి చేసికొనునట్లు...అగ్నిలో పుటమువేయబడిన బంగారమును; మరియు నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు*

*ధరించుకొనుటకు, తెల్లని వస్త్రములను; నీకు దృష్టికలుగునట్లు, నీ కన్నులకు కాటుకను నా యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.*

*నేను ప్రేమించువారినందరిని, గద్దించి శిక్షించుచున్నాను: గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము.*

*ఇదిగో, నేను తలుపునొద్ద నిలుచుండి, తట్టుచున్నాను: ఎవడైనను నా స్వరము విని, తలుపుతీసిన యెడల, నేను అతని లోపలికి వచ్చి, అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.*

*నేను జయించి నా తండ్రితోకూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము, జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.*

*సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట, చెవిగలవాడు వినునుగాక.*

79 చదవబడిన ఈ వాక్యమును ప్రభువు దీవించును గాక. ఇప్పుడు, కేవలం కొద్ది క్షణములు, *ద్వారము లోపల ద్వారములు* అనబడే ఒక చిన్న అంశమును తీసుకోవాలని నేను కోరుతున్నాను. *ద్వారము లోపల ద్వారములు.* ఇప్పుడు ఇది చాలా-‐-*ద్వారము లోపల ద్వారములు,* అనేది మూడు పదములైయున్నవి. *ద్వారము లోపల ద్వారములు.*

80 "సహోదరుడా, ఇక్కడ దాదాపు ఒక వందమంది ప్రజలు ఉన్నారు. మరి, నీ ఎదుట ఒక వంద ఆత్మలు ఉన్నప్పుడు, అది కొద్దిగా ఒక చిన్న అంశమని నీకు అనిపించడంలేదా?" అని మీరు నాతో చెప్పవచ్చును.

81 సరి, అది, అది నిజమే కావచ్చును, ఆ——ఆ అంశము చిన్నదే అయ్యుండవచ్చును. కానీ లెక్కకొచ్చేది, ఆ——ఆ అంశముయొక్క సైజు కాదు, అది ఏమైయున్నదో అనేదే ముఖ్యమైయున్నది. ఆ——ఆ అంశము ఏమి చెప్తుంది అనేదే, లెక్కకొస్తుంది.

82 ఎలాగంటే, అది కెంటకీలోని లూయిస్విల్ లో జరిగిందని నేను అనుకుంటున్నాను, కొంతకాలం క్రితం, ఒక——ఒక చిన్న పిల్లవాడు పైన అటక మీద ఉన్నాడు, పైన ఆ అటక మీద ఉన్న కొన్ని పాత ట్రంకు పెట్టెలలో ఉన్నవాటిని తీస్తూ ఆ విధంగా చేస్తూ ఉన్నాడు, అందులో అతడు ఒక పాత-కాలపు పోస్టు స్టాంపును చూశాడు. మంచిది, అతని మనస్సులోకి వచ్చిన మొదటి ఆలోచన ఏమిటంటే, దానికి అతడు ఒక కోన్ ఐస్ క్రీమ్ ను పొందుకోగలడు. ఆ వీధిలో దిగువున వాటిని సేకరించే ఒక వ్యక్తి ఉన్నాడు, కాబట్టి అతడు సాధ్యమైనంత వేగముగా, ఆ వీధిలో పరుగెత్తాడు. మరియు, "ఈ స్టాంపు కొరకు నీవు నాకు ఏమి ఇస్తావు?" అని అడిగాడు.

83 ఆ సేకరించే వ్యక్తి దానిని చూశాడు, మరియు అది కొద్దిగా వెలిసిపోయియున్నది. అతడు, "నేను నీకు ఒక డాలరు ఇస్తాను" అని చెప్పాడు.

84 మై, అది ఎంతో సులభంగా అమ్ముడుపోయినది. అతడు దానిని ఐదు సెంట్లకే అమ్మివేసియుండేవాడు, మరియు పిదప ఒక ఐస్ క్రీమ్ కొనుక్కోడానికి, ఎంతో సంతోషించేవాడు, అయితే అది ఒక డాలర్ కి అమ్ముడుపోయింది. ఆ సేకరించేవాడు దానిని ఐదు వందల డాలర్లకి అమ్మినాడు. మరియు ఆ తర్వాత,

అది ఎక్కడ అమ్ముడుపోయిందో నాకు తెలియదు గానీ, దాని ఖరీదు కొన్ని వందల కొలది డాలర్లకు పెరిగినది. మీరు గమనించారా, ఆ చిన్న కాగితపు ముక్క అంత విలువైనదేమీ కాదు, నేల మీద పడియుంటే మీకు కనీసం దానిని తీసుకోవాలని కూడా అనిపించని ఒక చిన్న కాగితపు ముక్కగా అది ఉన్నది. కానీ, లెక్కకొచ్చినది ఆ కాగితము కాదు, ఆ కాగితం మీద ఏమున్నదో, అదే లెక్కకొస్తుంది.

85 మరియు దేవుని వాక్యమును చదివే విషయంలో కూడా అది ఆ విధంగానే ఉన్నది. అది కేవలం ఆ కాగితము కాదు, ఆ కాగితముయొక్క విలువ కాదు, లేదా కాగితముయొక్క సైజు కాదు, ఆ కాగితము మీద ఏమి వ్రాయబడియున్నదో అదే అసలు విషయమైయున్నది. మరియు అది ఉన్నది ఉన్నట్లుగా స్వీకరించబడితే, ప్రపంచాన్ని రక్షించడానికి ఒక్క మాట చాలు.

86 కొంత కాలం క్రితం...నేను ఒక కథను చదివాను అది మన గౌరవనీయులైన...మన దేశము కలిగియున్న అత్యంత గొప్ప అధ్యక్షులలో లింకన్ ఒకరు అని నేను అనుకుంటాను. అతడు కెంటకీ నుండి వచ్చినందుకు కాదు, కానీ అతడు ఒక గొప్ప వ్యక్తియైనందుకైయున్నది. అతనికి విద్య అందలేదు, కానీ అయినను అతని హృదయములో ఏదో ఉన్నది, ఒక ఉద్దేశ్యము ఉన్నది.

87 దర్శనము కలిగియున్న ఒక మనిషిని నేను—నేను ఇష్టపడతాను. ఏదో ఒక విషయం కొరకు పోరాడుతున్న ప్రజలంటే నాకు ఇష్టం, కేవలం పడుకొనియుండి, "సరే ఏది వచ్చినా పర్వాలేదులే, అంతా బాగానే జరుగుతుంది" అని చెప్పడం కాదు. ఓ, మెళుకువగా ఉండి మరియు దానికొరకు పనిచేయండి! మరియు లింకన్ ఎన్నడూ తన విద్యను తన మార్గములో అడ్డుగా రానివ్వలేదు; అతడు చేయవలసిన ఒకదానిని అతడు కలిగియున్నాడు. ప్రతీ క్రైస్తవుడు ఆ విధంగానే ఉండవలసియున్నాడని నేను అనుకుంటున్నాను, నీ జీవిత ఉద్దేశ్యమును కనుగొని మరియు వెళ్ళి దానిని చేయుము.

88 ఈ బ్రాంచీలోని ప్రతీ సభ్యుడు, కేవలం, "మంచిది, నెలకొక్కసారి మేము అల్పాహారం తీసుకొని కూడికను కలిగియుంటాము," అనడం కాదు, విషయం అది కాదు, "లేక ప్రతి శనివారం కలిగియుంటాము" కాదు. జీవితంలో ఒక గురిని కలిగియుండండి, మీరు చేయబోతున్న ఒక విషయాన్ని కలిగియుండండి. మనము...దేవుడు నిన్ను ఇక్కడ ఉంచాడు; దాని విషయమై ఏదైనా చేయుము, ప్రతి సంఘములోని ప్రతి సభ్యుడు అంతే. పట్టణంలో ఒక ఉజ్జీవము జరుగుతున్నది. ఆ ఉజ్జీవము ఒక ఉద్దేశ్యం కొరకు ఇక్కడున్నది. దానినుండి మనము ఏదైనా పొందుకుందాము. దాని విషయంలో మనం ఏదైనా చేద్దాము.

89 మిస్టర్. లింకన్. ఒక వ్యక్తి ఉన్నాడు...యవ్వనస్థుడు, అతడు—అతడు ఒక యుద్ధములో ఉన్నాడు, మరియు—మరియు అతడు ముందే, ఒక పిరికివాడైయున్నాడు. మరియు విధి నిర్వహణలో, అతడు తన విధిలో నుండి విరమించుకున్నాడు; మరియు అతనికి వ్యతిరేకంగా వారు ఏదో కనుగొన్నారు, తద్వారా అతడు తుపాకీతో కాల్చి చంపబడవలసి యున్నాడు. మరియు ఓ, అతడు...అది భయంకరము. మరియు ఒక యవ్వనస్థుడు అతన్ని ఎంతో ప్రేమించాడు, అతడు క్షమాపణ పత్రమును తెచ్చుటకు, మిస్టర్. లింకన్ దగ్గరకు వెళ్ళాడు. ఆ సమయములో, ఇక్కడ అమెరికా సంయుక్త రాష్ట్రాలకు అతడు

అధ్యక్షుడైయున్నాడు, మరియు కాబట్టి అతడు క్షమాపణ కొరకు అతని దగ్గరకు వెళ్ళాడు.

90 మరియు అతడు ఆయనతో ఇట్లన్నాడు, ఆయన తన బండి లోనుండి బయటకు దిగుతుండగా, మరి మిస్టర్. లింకన్, ఎత్తుగా ఉండి, గడ్డం కలిగియుండి, సన్నగా ఉన్న, ఒక దక్షణాదివాడైయున్నాడు. మరియు అతడు ఇట్లడిగాడు, "మిస్టర్. లింకన్ గారు, ఈ రోజునుండి రెండు రోజులలో, ఒక అబ్బాయి చనిపోబోతున్నాడు, తుపాకీతో కాల్చబడనైయున్నాడు, ఎందుకంటే అతడు యుద్ధసమయంలో పారిపోయాడు." ఇంకా అతడు ఇట్లు చెప్పాడు, "మిస్టర్. లింకన్ గారు, ఆ అబ్బాయి చెడ్డవాడు కాదు. అయితే ఆ యుద్ధ తుపాకుల కాల్పులను, మరియు——మరియు చనిపోతున్న ప్రజలను చూసి, అతడు ఉద్రిక్తతకు లోనయ్యాడు. మరియు అతడు ఎంతగానో కలవరపడ్డాడు, అతడు తన చేతులు పైకెత్తి అరవడం మొదలుపెట్టాడు." అతడు ఆయన వెనుక పరుగెత్తుతూ, ఇట్లన్నాడు, "నాకు ఆ అబ్బాయి తెలుసు." ఇంకా ఇట్లన్నాడు, "మిస్టర్. లింకను గారు, ఈ కాగితపుముక్క మీద మీ సంతకం మాత్రమే అతణ్ణి కాపాడగలదు. మీరు దానిని చేస్తారా?"

91 మరి అవును, ఈ క్రైస్తవ పెద్దమనిషి, త్వరగా ఆ కాగితముపై, "ఫలానా-మరియు-ఫలానా వ్యక్తిని, క్షమించాను" అని సంతకము చేశాడు. "అబ్రాహామ్ లింకన్, అమెరికా అధ్యక్షుడు," అని తన పేరును సంతకం చేశాడు.

92 ఆ వార్త మోసుకెళ్ళే వ్యక్తి తనకు సాధ్యమైనంత వేగముగా తిరిగి వెళ్ళాడు. మరియు అతడు చెరసాల దగ్గరకు పరుగెత్తాడు, అతడు ఇట్లన్నాడు, "నీవు విడుదల పొందావు! నీవు విడుదల పొందావు! ఇదిగో ఇక్కడ మిస్టర్. లింకన్——మిస్టర్. లింకన్ గారి సంతకమున్నది. నీవు విడుదల పొందావు!"

93 అతడు ఇట్లన్నాడు, "నేను రేపు చనిపోతానని తెలిసి కూడా, నీవు వచ్చి ఎందుకని నన్ను ఎగతాళి చేస్తున్నావు?" అతడింకా ఇట్లన్నాడు, "దానిని ఇక్కడినుండి తీసుకొనిపో, నీవు కేవలం నన్ను ఎగతాళి చేస్తున్నావు." మరియు అతడు దానిని స్వీకరించలేదు. అతడు ఇట్లన్నాడు, "లేదు, నాకు——నాకు అది వద్దు." ఇట్లన్నాడు, "నీవు కేవలం..." ఇంకా ఇట్లన్నాడు, "అది అధ్యక్షునిదేయైతే," ఇట్లన్నాడు, "దాని మీద ప్రభుత్వ ముద్ర ఉంటుంది, అది అతని సరియైన కాగితం పైన ఉంటుంది."

అందుకితడు ఇట్లన్నాడు, "కానీ ఆ సంతకము అతనిదే!"

94 అతడు ఇట్లన్నాడు, "అది అతని సంతకమే అని నాకెలా తెలుస్తుంది?" అతడు ఇట్లన్నాడు, "నీవు కేవలం నన్ను ఎగతాళి చేస్తున్నావు, నీవు నన్ను ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నావు." మరియు అతడు కేకలు వేస్తూ, వెనుకకు తిరిగాడు. ఆ మరుసటి ఉదయం ఆ అబ్బాయి కాల్చిచంపబడ్డాడు.

95 పిదప ఆ అబ్బాయి చంపబడిన తర్వాత, మరి అతడు క్షమించబడ్డాడని అధ్యక్షుని సంతకము ఆ కాగితంపై ఉండగా, మరప్పుడు ఏమిటి? మరియు ఫెడరల్ కోర్టులో వారు దానిని విచారణ చేశారు. మరియు ఇదిగో, మన కోర్టులన్నిటిలో అత్యుత్తమమైన మన ఫెడరల్ కోర్టు ఇచ్చినట్టి తీర్మానము ఇది. కొన్నిసార్లు వారు చెప్పే విషయము, వారి తీర్మానము మనకు నచ్చదు, కానీ

ఏలాగైనా మనము దానికి బద్ధులమైయుండాలి, చూడండి, ఎందుకనగా అది తుది నిర్ణయమైయున్నది. అదే అంతిమమైయున్నది. ఇప్పుడు, అది ఈ తీర్మానమును ఇచ్చినది, "క్షమాపణ క్షమాపణగా స్వీకరించబడేవరకు అది ఒక క్షమాపణ కాదు."

96 మరియు దేవునియొక్క వాక్యము ఆ విధంగానే ఉన్నది. దానిని క్షమాపణగా స్వీకరిస్తే అది ఒక క్షమాపణయైయున్నది. మరియు దానిని నమ్మి మరియు దానిని స్వీకరించేవారికి, అది దేవుని వాక్యమైయున్నది, దేవుని శక్తియైయున్నది.

97 మీరు దానివైపు చూసి, మరియు, "ఓ, అది గందరగోళంగా ఉన్నది, దానికి పది లక్షల అనువాదములు ఉన్నాయి, మరియు అదంతా ఉన్నది," అని చెప్పవచ్చు. కొందరికి అది ఆ విధంగా ఉండవచ్చును.

98 కానీ, నాకైతే, అది ఇంకనూ దేవునియొక్క వాక్యమైయున్నది, "నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్న యేసుక్రీస్తుయైయున్నాడు." ఆ వాక్యముతో నిలిచియుండుటకు ఆయన బద్ధుడైయున్నాడు.

99 ఇప్పుడు ఆయన ఏదో ఒక రోజు సంఘమునకు, తీర్పు తీర్చవలసియున్నాడు. మరియు ఆయన క్యాథలిక్ సంఘము ద్వారా దానికి తీర్పు తీర్చినట్లైతే, మరి ఆయన దాని ద్వారానే తీర్పు తీర్చుతాడని వారు చెప్తారు, అలాగైతే మరి ఏ క్యాథలిక్ సంఘము ద్వారా ఆయన తీర్పు తీర్చుతాడు? అవి ఒకదానికొకటి భిన్నంగా ఉన్నాయి. ఆయన మెథడిస్టుల ద్వారా దానికి తీర్పు తీర్చినట్లైతే, బ్యాప్టిస్టులైన మీ పని అయిపోయినట్లే. ఆయన పెంతెకొస్తుల ద్వారా తీర్పు తీర్చినట్లైతే, మీ మిగతావారి పని అయిపోయినట్లే.

100 అయితే ఆయన సంఘము ద్వారా దానికి తీర్పు తీర్చడు. బైబిలు ఇట్లు చెప్పినది, "ఆయన యేసుక్రీస్తు ద్వారా లోకమునకు తీర్పు తీరుస్తాడు, మరియు క్రీస్తు వాక్యమైయున్నాడు." కాబట్టి మీరు చూడండి, మనము ఎటువంటి మినహాయింపు లేకుండా ఉన్నాము, ఆయన మనకు తీర్పు తీర్చేది, దేవునియొక్క వాక్యము ద్వారాయైయున్నది; మరియు అది ఎంత చిన్నదైనా సరే, దీనిలాగే ఉన్న ఒక్క మాటయైనా సరే, దాని విషయములో ప్రకటన 22:18 ఇట్లు చెప్తుంది.

101 మొదట, నేను ఆదికాండంలో ప్రారంభిస్తాను. మరణము నుండి, పాపము నుండి, దుఃఖము నుండి, లేదా ఎటువంటి విపత్తు నుండియైనా తమనుతాము కాపాడుకోడానికి, మానవజాతికి దేవుడు ఆయనయొక్క వాక్యమును ఇచ్చాడు. ఆయనయొక్క మాటల గొలుసును ఇచ్చాడు. "నీవు ఈ ఫలానా చెట్టును ముట్టకూడదు, ఏలయనగా, నీవు దానిని తిను దినమున, ఆ దినముననే నీవు చచ్చెదవు." మరియు ఒక గొలుసు దానియొక్క బలహీనమైన కొక్కెము వద్దనే బలమైనదిగా ఉంటుంది. మరియు ఈ గొలుసును పట్టుకొనే, మన ఆత్మలు పాతాళం మీదుగా లాగబడుచున్నవి; దానిలోని ఒక్కదానిని బ్రద్దలు చేసినా, మరి మీ పతనము కొరకు మీరు చేయాల్సినదంతా అంతే. హవ్వ ఎన్నడూ ఒక పూర్తి వాక్యమును బ్రద్దలు చేయలేదు, సాతానుడి ద్వారా, ఆమె ఒక్క మాటను బ్రద్దలు చేసినది. అది గ్రంథములోని మొదటి స్థలమైయున్నది.

102 గ్రంథము మధ్యలో యేసు వచ్చి, మరియు ఇట్లు చెప్పాడు, "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, ప్రతి మాటవలన జీవించును." అందులో ఒక

భాగము కాదు, కేవలం ఇక్కడ ఒకటి మరియు అక్కడ ఒకటి కాదు, కానీ, "దేవుని నోట నుండి వచ్చు ప్రతీ మాట."

103 ఆయన మరణించినప్పుడు, పునరుత్థానము చెంది, మరియు పరలోకమునకు వెళ్ళి, మరియు తిరిగి వచ్చి మరియు యోహానుకు అనుగ్రహించాడు---మరి దానిని ఆయన తన పునరుత్థానము తర్వాత చెప్పాడు. ఇట్లు చెప్పబడినది, "ఒకవేళ---" ఇట్లడిగాడు, "ఈ మనుష్యునికి ఏమి సంభవిస్తుంది?"

104 యేసు ఇట్లన్నాడు, "నేను వచ్చేవరకు అతడుండినట్లైతే నీకేంటి?" అక్షరాలా అతని ప్రాణము కాదు గానీ, అతని పరిచర్య కొనసాగుతుందని ఎరిగియుండి దానిని చెప్పాడు. మరియు ప్రకటన గ్రంథము 4వ అధ్యాయంలో, ఆయన అతణ్ణి పైకి కొనిపోయాడు, మరియు జరుగనైయున్న సంగతులన్నిటినీ, మనము జీవిస్తున్నవాటిని, చివరికి ఈ దినమున ఈ అంశము వరకు కూడా అతనికి చూపించాడు.

105 మరియు పిదప 22వ అధ్యాయము, చివరి అధ్యాయము, 18వ వచనములో, ఆయన ఇట్లు చెప్పాడు, "ఎవడైనను ఈ గ్రంథము నుండి ఒక్క మాటను తీసివేసినా, లేదా దానికి ఒక్క మాటను కలిపినా, అతని భాగము జీవగ్రంథములో నుండి తీసివేయబడుతుంది." చూశారా? కాబట్టి మనుష్యుడు దేవునియొక్క ప్రతి మాటవలన జీవిస్తాడని మనము నమ్ముతున్నాము. నేను దానిని నమ్ముతాను మరియు అది సత్యమని నాకు తెలుసు. ఎంత చిన్నది, అనేదానితో సంబంధం లేదు. దానిని జరిగించడానికి, కేవలం ఒక్క మాట సరిపోతుంది.

106 ఎంత చిన్నది మరియు గుర్తింపులేనిది అనేదాని గురించి ఆలోచిస్తుండగా, నా కెనడా స్నేహితులలో అనేకమంది ఇక్కడ కూర్చొనియుండటాన్ని చూస్తున్నాను. జార్జ్ రాజు ఉన్నప్పుడు నేను కెనడాలో ఉన్న విషయం నాకు గుర్తుకువస్తుంది--- వెళ్ళి అతనికి ప్రార్థన చేసే తరుణము నాకు కలిగినది, ఆ మల్టిపుల్ స్లెరోసిస్ వ్యాధినుండి, అతడు స్వస్థపరచబడినప్పుడై యున్నది; ఆ రోజు అతడు స్లెరోసిస్ వ్యాధి వలన బాధపడుతున్నాడు, మరియు ఇంకా అతనికి కడుపు జబ్బు, అల్సరు ఉన్నది; మీలో అనేకమంది కెనడావారికి, మరియు అమెరికన్లకు కూడా, అది తెలుసు. అయితే అతడు ఆ పల్లకి బండిలో కూర్చొనియుండగా, ఆ దిగువున అక్కడనుండి వెళ్ళడం చూసినప్పుడు మాత్రం, అతడు——అతడు ఒక రాజైయున్నాడు. అతడు ఒక రాజులాగా ప్రవర్తించాడు. అతడు ఆ వీధులగుండా వస్తుండగా, అతని అందమైన రాణి అతని ప్రక్కన కూర్చొనియున్నది, ఆమె నీలి రంగు వస్త్రములో ఉన్నది.

107 నా స్నేహితుడు, మరియు నేను, అక్కడ నిలబడియున్నాము. మరియు ఆ పల్లకి, ప్రక్కనుండి వెళ్ళినప్పుడు అతడు తన తలను త్రిప్పుకొని ఏడ్వడం మొదలుపెట్టాడు. నేను అతని భుజం మీద చేయి వేశాను, మరియు నేను ఇట్లన్నాను, "విషయమేమిటి?"

108 అతడు ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, అదిగో నా రాజు మరియు అతని రాణి వెళ్తున్నారు." మంచిది, నేను——నేను దానిని అభినందించగలను.

109 కాబట్టి నేను ఇట్లనుకున్నాను, “ఒక కెనడావాడు, ప్రభుత్వముయొక్క అధికారము క్రింద, మరి ప్రభుత్వ అధికారము కాదు, అయితే అది ఇంకను ఇంగ్లాండుయొక్క ప్రభుత్వ అధికారమైయున్నది, మరియు అతని రాజు ప్రక్కనుండి వెళ్తుండగా, అది ఒక కెనడావాడిని ఏడ్చేలా చేసి, మరియు అతణ్ణి తన తలను త్రిప్పుకొని కన్నీళ్ళు కార్చేలా చేయగలిగితే, మనం మన రాజును చూసినప్పుడు అది ఎలాగుంటుంది?” మరియు మన పాత్ర రాణి పాత్రయైయుంటుందని, ఆలోచించడానికే ఎలాగున్నదో.

110 అప్పుడు పాఠశాలలనుండి, పిల్లలందరూ పంపివేయబడ్డారు, ఆ చిన్న పిల్లలు, వారికి ఒక చిన్న, బ్రిటీష్ జెండా ఇవ్వబడినది. కెనడా జెండాని ఇంకేదో అంటారు. సహోదరుడా ఫ్రెడ్, కెనడా జెండాని ఏమంటారు? [ఫ్రెడ్ సాత్మన్ సహోదరుడు, “యూనియన్ జాక్” అని చెప్పాడు.—సంపా.] యూనియన్ జాక్. కానీ వారు జెండాను ఊపడానికి, వారికి ఒక చిన్న, బ్రిటీష్ జెండాను ఇచ్చారు. మరియు రాజు అటుగా వెళ్ళినప్పుడు, ఆ చిన్న పిల్లలందరూ బయట నిలబడ్డారు, వారి—వారి చిన్న జెండాను ఊపుతూ, మరియు రాజుకు కేకలు వేస్తున్నారు. మరియు—మరియు అతడు ఆ వీధిగుండా వెళ్తుండగా, ఆ బృందాలు, దేవుడు రాజును కాపాడును *గాక* అనేదానిని వాయిస్తున్నారు.

111 ఓ, మీరు గనుక కేవలం దానిని చూడగలిగితే...అక్కడ పునరుత్థానములో అది ఏ విధంగా ఉండబోతుందో మీరు చూస్తారు!

112 మరియు ఆ చిన్న పిల్లలు, ఆ—ఆ కవాతు అయిపోయిన వెంటనే, తిరిగి పాఠశాలకు రావాలని, ఆ చిన్న పిల్లలకు సూచనలు ఇవ్వబడినప్పుడు, మరియు ఆ చిన్న పిల్లలు తిరిగి వెళ్తుండగా, ఒక పాఠశాలకు చెందిన ఒక చిన్న అమ్మాయి కనిపించలేదు. మరియు ఆ చిన్న అమ్మాయిని కనుగొనడానికి, వారు అంతటా తిరిగారు, వీధులలో అంతటా తిరిగారు. మరియు, చిట్టచివరికి, ఒక కరెంటు స్తంభము వెనుక, ఆ చిన్న, పొట్టి, అమ్మాయి నిలబడియున్నది, తన గుండె పగిలేలా గట్టిగా ఏడుస్తూ ఉన్నది.

113 మంచిది, ఆ ఉపాధ్యాయురాలు ఆమెను ఎత్తుకొని ఇట్లడిగినది...[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.] “విషయమేమిటి? నీవు రాజును చూడలేదా?”

అందుకామె ఇట్లు చెప్పినది, “అవును, నేను రాజును చూశాను.”

ఇట్లన్నది, “నీవు నీ జెండాను ఊపలేదా?”

అందుకామె ఇట్లన్నది, “అవును, నేను—నేను నా జెండాను ఊపాను.”

ఆమె ఇట్లడిగింది, “సరే, అలాగైతే, నీవెందుకని ఏడుస్తున్నావు?”

114 అప్పుడామె, “టీచరు గారు, మీరు చూడండి, నేను ఎంతో చిన్నగా ఉన్నాను, నా ముందు ఇతరులు నిలబడియున్నారు, వారెంతో పెద్దగా ఉన్నారు. మరియు నేను నా జెండాను ఊపాను, కానీ ఆయన నన్ను చూడలేదు” అని చెప్పింది. మరియు దానివలన ఆమె చాలా కలత చెందినది. సరే, ఆ జార్జ్ రాజు, ఆకారములో చిన్నగా ఉన్న ఆ అమ్మాయిని, చూడలేదేమో. దేశభక్తిగల ఆమె హృదయమును, మరియు అతని పట్ల ఆమెకున్న భావాన్ని అతడు చూసియుండకపోవచ్చును. ఆమె చాలా పొట్టిగా ఉన్నది.

115 కానీ మన రాజుతో అది ఆ విధంగా ఉండదు! ఓ, మనము చేసే అత్యంత చిన్న కార్యమును కూడా, ఆయన చూస్తాడు. మరియు సరిగ్గా మన హృదయములో ఉన్న సంగతులను మరియు ఆలోచనలను ఆయన ఎరిగియున్నాడు, మనము ఏమి చేస్తున్నా గానీ, అది ఎంత చిన్నదైనా గానీ ఆయన ఎరిగియున్నాడు. మరియు మనం ఆయనను ఎలా సేవిస్తాము? మనము ఒకరినొకరము సేవించుకొనుచుండగా ఆయనను సేవిస్తాము. నేను మిమ్మల్ని ప్రేమించనట్లైతే, నేను ఆయనను ఎలా ప్రేమించగలుగుతాను? చూశారా? "మిక్కిలి అల్పులైనా సొత్తైయున్న వీరికి మీరు చేసితిరి గనుక, మీరు నాకు చేసితిరి." చూశారా?

116 కొన్నిసార్లు మనము చేయకుండా వదిలిపెట్టే ఆ చిన్న సంగతులే, పూర్తి గొలుసును బ్రద్దలు చేస్తాయి, మీరు చూడండి, మరియు మనము ఊరకే వెళ్ళిపోయి, సంఘశాఖపరమైన-మనస్సు గలవారిగా అయిపోయేటట్లు చేస్తాయి, మరియు అసలు నిజంగా అవసరమైన ఈ చిన్న కార్యముల గురించి మర్చిపోయేలా చేస్తాయి. ప్రతీది, దేవునియొక్క ప్రతీ మాట, అవసరమైయున్నది. దానిలో ఏది కూడా వదిలిపెట్టబడజాలదు. మనము దానిలో ప్రతీ మాటను, సరిగ్గా అది వ్రాయబడిన విధంగానే తీసుకోవలసియున్నాము.

117 "నేను ద్వారము నొద్ద నిలబడి," యేసు ఇట్లన్నాడు, ఈ లవొదికయ కాలములో, "తట్టుచున్నాను." ఆయన తన సంఘానికి వెలుపల ఉంచబడిన ఒకే ఒక్క సంఘకాలము ఇదేనని, మీరు గమనించారా? మిగతా సంఘకాలములన్నిటిలో, ఆయన సంఘము లోపల ఉన్నాడు. మెథడిస్టుల గుండా, మరియు లూథరన్ల గుండా, మరియు మొదలగువాటి గుండా, ఆయన సంఘము లోపల ఉన్నాడు. కానీ ఇక్కడ ఆయన బయట ఉన్నాడు, మన మతసిద్ధాంతములు మరియు అటువంటివి ఆయనను సంఘము నుండి బయటకు వెళ్ళగొట్టాయి. అయితే ఆయన అక్కడ బయట నిలబడి, ఇంకనూ తట్టుచున్నాడు, "నా మాటలు విని మరియు ద్వారము తెరచినవాడు, నేను అతనితో కూడా లోపలికి వచ్చి, అతనితో భోజనము చేస్తాను, మరియు అతని కన్నులకు స్పష్టతను ఇస్తాను, మరియు—మరియు వస్త్రములను ఇస్తాను, మరియు అతనికి పరలోకపు ఐశ్వర్యములను ఇస్తాను; నేను తట్టుటను విన్నవాడికి అట్లు చేస్తాను."

118 ఆ చిత్రమును గీసిన, లేదా, ద్వారమునొద్ద ఉన్నట్టి ఒక చిత్రమును వేసిన ఆ చిత్రకారుని పేరును, నేను గుర్తుచేసుకోగలనని నేను అనుకున్నాను. అతడు ఎప్పుడైతే...గొప్ప చిత్రములన్నీ కూడా, అవి ప్రఖ్యాత చిత్రకళా భవనములో తగిలించబడటానికి ముందు, మొదటిగా ఒక వరుసగుండా, లేదా, ఒక విమర్శకుల భవనము గుండా వెళ్ళవలసియున్నది. ఆ అసలైన చిత్రం ఇప్పుడు కొన్ని మిలియన్ల డాలర్ల విలువ చేస్తుంది.

119 అయితే, చూడండి, అది ఎలాగున్నదంటే, సంఘము విమర్శకుల భవనము గుండా వెళ్ళవలసియున్నది. మనము దానిగుండా వెళ్తాము. మీరు "పరిశుద్ధ-గుండ్రాయి" అని పిలువబడతారు, మీరు అన్ని రకాల పేర్లతో పిలువబడతారు. కానీ మీరు గనుక కేవలం క్రీస్తులో మీ స్థానమును నిలబెట్టుకోగలిగితే, అప్పుడు ఏదో ఒక రోజు ఆయన మనల్ని ప్రఖ్యాత భవనమునకు తీసుకెళ్తాడు. కానీ మొదటిగా మనము విమర్శకు నిలబడవలసియున్నాము. అక్కడే మన

బుద్ధిహీనత బయటకొస్తుంది, అక్కడే అది బయటపడుతుంది. "శిక్షణకు నిలబడనివాడు దుర్బీజుడైయున్నాడు, మరియు వాడు దేవుని కుమారుడు కాడు." అతడు సంఘములో ఎంతగా చేరినా గానీ, మరియు అతడు ఏమి చేసినా గానీ, అతడింకను, అతడు గనుక శిక్షణకు నిలబడలేకపోతే, అతడు అక్రమ సంతానమైయున్నాడే గానీ, అతడు నిజమైన దేవుని కుమారుడు కాదు. కానీ ఒక నిజమైన, అసలైన దేవుని బిడ్డ లోకము ఏమంటుందో లెక్కచేయడు, మిగతా ప్రతీది అతనికి తర్వాతి విషయమైయున్నది. అతడు తన మనస్సును క్రీస్తు మీద నిలిపియున్నాడు, మరియు అదే దానిని స్థిరపరుస్తుంది. అవును. క్రీస్తు ఏమి చేయమని చెప్తే, అతడు దానిని చేస్తాడు. గొర్రెపిల్ల ఎక్కడికి వెళ్తే, ఆయనతోపాటు వారు అక్కడుంటారు, ఎక్కడైనాసరే. మరియు పిదప మీరు ఆయన ప్రత్యక్షమవ్వడాన్ని, ఆయన సన్నిధిని, మరియు ఆయన ఏమి చేస్తాడన్నదానిని చూస్తారు. ఆయన ఎల్లప్పుడూ తన ప్రజలతో ఉన్నాడు, తన వధువుతో ఉన్నాడు. ఆయన ఆమెను ప్రేమతో ఆకర్షిస్తున్నాడు. ఏదో ఒకరోజు ఒక పెండ్లివిందు జరుగబోవుచున్నది.

120 మరియు ఈ చిత్రకారుడు, ఎలాగైనా, అది విమర్శకుల గుండా వెళ్ళినప్పుడు, విమర్శకుల గుంపంతా ఈ చిత్రకారుని చుట్టూ గుమిగూడారు. నాకు అతని పేరు గుర్తురావడంలేదు. నాకు మైకేల్ ఏంజెలో జ్ఞాపకమొస్తున్నాడు, కానీ అతడు మోషే శిల్పమును చెక్కిన శిల్పకారుడైయున్నాడు. అయితే నాకు అతని పేరు గుర్తురావడంలేదు. కానీ, ఎలాగైనా, ఒకతను ఇట్లన్నాడు, "నీ చిత్రము అద్భుతంగా ఉన్నది," ఇట్లన్నాడు, "ఆ చిత్రమునకు వ్యతిరేకముగా చెప్పడానికి నాకేమీ లేదు." అతడు ఇట్లన్నాడు, "ఎందుకంటే, ఆయన తన చేతిలో ఒక దీపమును పట్టుకొనియున్నాడు, ఆయన అత్యంత చీకటి ఘడియల్లో కూడా వస్తాడని, అది చూపిస్తుంది." అతడింకా ఇట్లన్నాడు, "మరియు పిదప ఆయన, తన తలను, తన చెవిని, ఆ ద్వారమునకు ఆనించియున్నాడు, తద్వారా ఆయన--- అత్యంత స్వల్పమైన పిలుపునైనా తప్పిపోకుండా ఉండుటకైయున్నది. ఆయన తన చెవిని ద్వారమువైపు తిప్పియుంచాడు, మరియు ఆయన ద్వారమును తట్టుచున్నాడు." అతడు ఇట్లన్నాడు, "కానీ, నీకు తెలుసా, అయ్యా, నీ చిత్రములో నీవు ఒక విషయాన్ని మర్చిపోయావు."

121 మరియు ఆ చిత్రకారుడు, దానిని వేయడానికి అతనికి ఒక జీవితకాలం పట్టింది, అతడు ఇట్లన్నాడు, "అయ్యా, నేను మర్చిపోయినది ఏమిటి?"

122 అందుకతడు, "ఆయన ఎంతగా తట్టినా గానీ, చూడు, నీవు దానిమీద గొళ్ళెమును వేయడం మర్చిపోయావు. ద్వారము మీద గొల్లెము లేదు" అని చెప్పాడు. మీరు ఆ ద్వారమును గమనించినట్లైతే, దాని మీద ఎటువంటి గొల్లెము లేదు.

123 "ఓ," అని ఆ చిత్రకారుడు అన్నాడు, "నేనే దానిని ఆ విధంగా వేశాను. నీవు చూడు, అయ్యా," అతడు ఇట్లన్నాడు, "గొళ్ళెము లోపల ఉన్నది. ద్వారమును తెరిచేది నీవే. నీవే ఆ ద్వారమును తెరవాలి."

124 ఓ, ఒక వ్యక్తియొక్క ద్వారము మీద ఒక వ్యక్తి ఎందుకు తడతాడు? అతడు ప్రవేశాన్ని పొందుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అతడు లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. అతడు మీకు చెప్పడానికి లేదా మీతో మాట్లాడటానికి

ఏదో విషయాన్ని కలిగియుండవచ్చును. అతడు మీ కొరకు ఒక సందేశాన్ని కలిగియున్నాడు. మరియు ప్రజలు ఒకరి ద్వారము మీద మరొకరు తట్టడానికి కారణము అదేయైయున్నది. దానిని చేయడానికి వారికి ఏదో కారణమున్నది. ఒక కారణము లేకుండా అది జరగడమనేది అసాధ్యము. ఒక వ్యక్తి ఇంటికి వెళ్ళడానికి ఒక కారణముంటేనే తప్ప మీరు ఒకరి ఇంటికి వెళ్ళరు; లేదంటే కనీసం, సందర్శించడానికో, అతనికి ఒక సందేశమును అందించడానికో, లేదా మరి దేనికో అయ్యుంటుంది. ఒక వ్యక్తి మరొక వ్యక్తియొక్క ద్వారమును తట్టడానికి ఏదో ఒక కారణముంటుంది.

125 ఒక ప్రశ్న ఉందంటే, ఒక జవాబు ఉండాల్సిందే. ఒక జవాబు లేకుండా ఒక ప్రశ్న ఉండజాలదు. కాబట్టి బైబిలులో మనము వాటి కొరకే చూస్తాము, ఈ దినముయొక్క ఈ ప్రశ్నలకు, బైబిలు జవాబును కలిగియున్నది. మరియు క్రీస్తే ఆ జవాబుయైయున్నాడు.

126 ఇప్పుడు, జీవితకాలములో, చాలామంది ప్రాముఖ్యమైనవారు ద్వారములనొద్ద తట్టారు, మరియు గతములో అనేకులు తట్టారు; మరియు కాలాలు గడుస్తున్నాకొద్దీ, ఇంకా అనేకమంది ప్రాముఖ్యమైనవారు, తట్టవచ్చును.

127 ఇప్పుడు, మొదటి విషయం ఏమిటంటే, బహుశా, ఎవరైనా మీ ద్వారమునొద్ద తట్టినప్పుడు, మీకు సాధ్యమైతే, మీరు మెల్లగా వెళ్ళి మరియు తెరను తీసి, అక్కడ ఎవరున్నారో చూస్తారు.

128 మీరు తీరిక లేకుండా ఉన్నట్లైతే, ఈనాడు మనము చెప్పుకుంటున్నట్లుగా, "సంఘానికి వెళ్ళలేనంత తీరిక లేకుండా ఉన్నాము; *దీనిని* చేయలేనంత తీరిక లేకుండా ఉన్నాము. మరియు, మీకు తెలుసుగా, మా సంఘము అటువంటిదానిని నమ్మదు," అని అంటుంటారు. మరియు, చూడండి, కొన్నిసార్లు మనము కేవలం, వాక్యము నుండి వరుస తప్పుతుంటాము.

129 కానీ మీరు తెరను తీసి, పిదప అక్కడ ఎవరు నిలబడ్డారో చూస్తారు. మరియు అది ప్రాముఖ్యమైన వ్యక్తియైతే, మీరు వెంటనే ద్వారమునొద్దకు పరుగెత్తుతారు.

130 ఇప్పుడు మనం కొద్దిగా వెనుకకు వెళ్ళి, మరియు తట్టినటువంటి కొందరిని చూద్దాము. మనము వెనుకకు వెళ్ళి, అనేక వందల సంవత్సరాల క్రితమునకు వెళ్ళి మరియు ఐగుప్తులోని ఫరో గురించి ఆలోచించుదాము. ఒకవేళ—ఒకవేళ ఐగుప్తునకు రాజైన ఫరో గనుక, ఒక రైతు ఇంటికి వచ్చినట్లైతే ఏమిటి? మరియు ఈ రైతు ఒక విధంగా ఫరోతో ఏకీభవించకయున్నాడు, మరియు ఇతడు అతని నిబంధనలను నమ్మలేదు, మరియు ఇతడు అతనికి భిన్నమైన అభిప్రాయములను కలిగియున్నాడు. మరియు—మరియు, కానీ ఇదిగో ఇక్కడ ఫరో నిలబడియున్నాడు, ఒక—ఒక మేస్త్రీయొక్క ద్వారమునొద్ద లేదా మనము వారిని పిలిచే విధంగా, ఆ ఐగుప్తులో మట్టి-పనివాడి ద్వారమునొద్ద నిలబడియున్నాడు. మరియు అతడు తన తెరను తీశాడు, మరియు ద్వారమునొద్ద గొప్ప ఫరో నిలబడియున్నాడు. మరియు అతడు తట్టుచున్నాడు; అతని ముఖం మీద చిరునవ్వు ఉన్నది. [సహోదరుడు బ్రెన్హామ్ గారు దేనినో తట్టుచున్నారు—సంపా.] ఇంకేంటీ, ఆ రైతు ద్వారమును తెరచి, మరియు ఇట్లంటాడు, "గొప్ప ఫరో, లోపలికి రమ్ము, నీ దీన దాసుడు నీ దృష్టిలో దయనొందును గాక. నా ఇంటిలో నీకు

కావలసినది ఏదైనా ఉంటే, ఫరో, నేను నీకు దాసుడనైయున్నాను. నా సహోదరుల కంటే ఎక్కువగా నీవు నన్ను ఘనపరిచావు. నేను ఒక పేదవాడినైయుండగా, నీవు నా ఇంటికి వచ్చావు. నీవు రాజులను మరియు—మరియు ఉన్నత అధికారులను, మరియు ప్రముఖులను మాత్రమే కలుస్తావు. మరియు నేను అంత ముఖ్యమైనవాడిని కాను. కానీ ఫరో, నీవు—నీవు నన్ను దర్శించావు, నీవు నన్ను ఘనపరిచావు. నీ దీనమైన దాసుడు చేయగలిగేది ఏమిటో చెప్పు?" ఫరో ఏమి అడిగినా గానీ, చివరికి అతని ప్రాణమును అడిగినా గానీ, అతడు ఇచ్చేస్తాడు. నిశ్చయంగా. అది ఒక ఘనతయైయున్నది.

131 లేదా, ఉదాహరణకు, దివంగత అడాల్ఫ్ హిట్లర్, అతడు జర్మనీకి అధినేతగా ఉన్నప్పటి విషయమును తీసుకుందాము. అతడు ఒక సైనికుని ఇంటికి వెళ్లినట్లైతే ఏమిటి? మరియు ఆ చిన్న నాజీ సైనికుల గుంపంతా శిబిరము వేసుకొని ఉన్నారు, మరియు, మీకు తెలుసా మొదటి విషయమేమిటంటే, ఎవరో ద్వారమును తట్టారు. మరియు ఆ చిన్న సైనికుడు ఇట్లన్నాడు, "ఆహ్, ఈ ఉదయం నాకు అసలు బాగోలేదు! భార్యా, వారిని వెళ్ళిపొమ్మని చెప్పు."

132 మరియు ఆమె మెల్లగా ద్వారమునొద్దకు వెళ్ళి, మరియు తెరను వెనుకకు లాగినది. ఆమె ఇట్లన్నది, "పెనిమిటీ! పెనిమిటీ, త్వరగా, పైకి లే!"

"విషయం ఏమిటి? అక్కడ ఎవరు నిలబడియున్నారు?"

"జర్మనీ అధిపతియైన, హిట్లర్!" ఓ, మై!

133 ఆ చిన్న సైనికుడు గంతువేసి, వెంటనే, బట్టలు వేసుకొని, మరియు నిటారుగా నిలబడ్డాడు. ఆ ద్వారమునొద్దకు నడుచుకుంటూ వెళ్ళి, ద్వారము గొళ్ళెం తీసి, ద్వారము తెరిచాడు, మరియు "హిట్లర్ వర్ధిల్లాలి!" అని అన్నాడు. చూడండి, అతని రోజుల్లో జర్మనీలో, అతడు ఒక గొప్ప వ్యక్తియైయున్నాడు. "నేను చేయగలిగేది ఏముంది?"

134 అతడు గనుక, "వెళ్ళి బయట అక్కడున్న ఆ కొండ అంచునుండి దూకు" అని చెప్పినట్లైతే, అతడు దానిని చేసియుండేవాడే. ఎందుకని? నాజీ దినములలో, అంతకంటే గొప్పవారు, జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ కంటే ప్రాముఖ్యమైనవారు, ఎవ్వరూ లేరు. అతడు ఒక గొప్ప వ్యక్తియైయున్నాడు. మరియు అతడు... మరియు, అది ఎటువంటి ఒక ఘనత కదా, అతడు సైన్యాధ్యక్షులను మరియు గొప్ప వ్యక్తులను మాత్రమే కలిసేవాడైయుండగా, మరి ఇక్కడ అతడు ఒక చిన్న సేవకుని ద్వారము నొద్ద ఉన్నాడు! ఓ, అది అతనికి నిశ్చయంగా ఒక గొప్ప ఘనతగా ఉంటుంది.

135 మంచిది, ఇప్పుడు, ఫ్లాగ్ స్టాఫ్ సంగతి ఏమిటి? మనకింకా దగ్గరైన ఉదాహరణను తీసుకుందాము. ఈ మధ్యాహ్నము, మన—మన అధ్యక్షుడైన, మిస్టర్. జాన్సన్, L.B. జాన్సన్, అతడు విమానములోనుండి, బయట ఇక్కడే ఎక్కడైనా దిగినట్లైతే ఏమిటి? మరియు ఇప్పుడు మనమంతా ఒకే తరగతికి చెందిన ప్రజలము. మనమంతా పేదవారమే. బహుశా ఒకరికి కొంచెం మెరుగైన ఉద్యోగం ఉండవచ్చును, బహుశా కొంచెం మెరుగైన ఇల్లు ఉండవచ్చును, కానీ, తుదకు, మనము కేవలం మానవమాత్రులమై యున్నాము. అయితే అతడు ఇక్కడున్న మీ ఇంటికి వచ్చినట్లైతే ఏమిటి; బహుశా మనలో అత్యంత దీనమైనవారి ఇంటికి

వచ్చాడనుకోండి, మరియు అతడు ద్వారమును తట్టాడనుకోండి; మరియు మీరు ద్వారము నొద్దకు వెళ్ళగా, మరి అదిగో అధ్యక్షుడైన L.B. జాన్సన్ అక్కడ నిలబడియున్నట్లైతే ఏమిటి? ఇంకేంటి, అది ఒక గొప్ప గౌరవముగా ఉంటుంది. రాజకీయాల్లో, మీరు అతనితో విభేదించవచ్చును. కానీ అమెరికా అధ్యక్షుడు మీ ద్వారమునొద్ద నిలబడియుండటమనేది మీకు గౌరవప్రదంగా ఉంటుంది. మీరైనా లేక నేనైనా ఏపాటివారము? మరియు అదిగో మీ ద్వారమునొద్ద లిండన్ జాన్సన్ నిలబడియున్నాడు! మీరు ఒక సోషలిస్టు లేదా ఒక రిపబ్లికన్ అయ్యుండవచ్చును, లేదా అతనితో మిలియన్ మైళ్ళంత భిన్నాభిప్రాయాన్ని కలిగియుండవచ్చును, మరైనను అది ఒక గౌరవముగా ఉంటుంది.

136 ఏమిటో మీకు తెలుసా? మీకు ఈ గౌరవము లభించినది గనుక, ఇంకేంటి, ఈ రాత్రి టీవీలో దానిని ప్రసారం చేస్తారు. నిశ్చయంగా. రేపటి వార్తా పత్రికలలో, ఇక్కడ ఫ్లాగ్ స్టాఫ్ పత్రికలలో, అది ముఖ్యాంశాలలో ఉంటుంది, అదేమిటంటే, "జాన్ డో. అమెరికా అధ్యక్షుడు నిన్నటి దినమున, పిలువబడకుండానే, విమానములో ఫ్లాగ్ స్టాఫ్ కు వచ్చి, మరియు కనీసం ఒక ఆహ్వానమైనా లేకుండా, ఆ దిగువునకు వెళ్ళి, మరియు తట్టాడు," మీ ద్వారమునొద్ద తట్టాడు అని ఉంటుంది. తగ్గింపు! ఆ అధ్యక్షుడు అంత గొప్పవాడైయుండగా, నా ద్వారమునొద్దకైనా లేదా మీ ద్వారమునొద్దకైనా వచ్చినందుకు, ఒక తగ్గింపుగల వ్యక్తి అని అతనికి పెద్ద పేరు వస్తుంది; మనము అసలు ఏమీ కాదు, మరైనా వచ్చి మనతో మాట్లాడినాడు.

137 అంతెందుకు, మీరు వీధిలోకి వెళ్ళి, మరియు, "అవును, నేనే ఆ వ్యక్తిని. అధ్యక్షుడు దర్శించింది నన్నే," అని చెప్తారు.

138 అప్పుడు "ఆగు, నిన్ను—నిన్ను చూడనిమ్ము. తిన్నగా నా వైపే చూడు. ఇప్పుడు నీవు నడుస్తూ వెళ్తున్నప్పుడు చూడటానికి నువ్వు ఎలా కనబడతావు?" అని వారంటారు. మీరు ఒక ముఖ్యమైన వ్యక్తి అయిపోతారు. ఖచ్చితంగా.

139 మీరు ఆమె పరిపాలన క్రింద లేకపోయినా కూడా, ఇంగ్లాండు రాణి మీ దగ్గరికి వచ్చినట్లైతే ఏమిటి? మీరు ఆమె పరిపాలన క్రింద లేకపోయినా గానీ, ఇంగ్లాండు రాణిని ఆహ్లాదపరచడానికి మీలో కొందరు స్త్రీలకు అది ఒక గౌరవంగా ఎంచబడుతుంది. అయితే, ఆమె ఒక గొప్ప వ్యక్తియైయున్నది, ఈ సమయములో, ఆమె ప్రపంచలోనే అత్యంత గొప్ప రాణియైయున్నది. ఖచ్చితంగా, ఆమె అదేయైయున్నది, రాజకీయపరంగా మాట్లాడుతున్నాను. అయితే మీకెంతో విలువైనదైయుండి, గోడకు తగిలించబడిన ఒక చిన్న వస్తువును ఆమె అడిగినట్లైతే, మీరు దానిని ఆమెకు ఇచ్చేస్తారు. మీరు దానిని చేయడం మీకు ఒక ఘనతగా ఉంటుంది. నిశ్చయంగా, ఆమె ఇంగ్లాండుకు రాణియైయున్నది.

140 మరియు అధ్యక్షుడిచేత, మీరు ఘనపరచబడతారు. మరియు ఫ్లాగ్ స్టాఫ్ లో అసలు ఏమీ కానీ, ఒక స్త్రీని చూడటానికి, విమానంలో వచ్చినందుకు ఇంగ్లాండు రాణియొక్క తగ్గింపు గురించి ప్రతీ ఒక్కరూ మాట్లాడుతారు. మరియు వార్తాపత్రికలు దానిని ప్రచురిస్తాయి, మరియు వార్తలలో అది ప్రసారం చేయబడుతుంది.

141 కానీ, మీకు తెలుసా, అన్ని కాలములలోను అత్యంత ప్రాముఖ్యమైన వ్యక్తియైనట్టి, యేసుక్రీస్తు, మన ద్వారము నొద్ద తట్టుచున్నాడు. మరియు

ఇప్పటివరకు ఉన్న రాజులు మరియు అధిపతులందరి కంటే ఎక్కువగా, ఆయనే తిరస్కరించబడుతున్నాడు. అది నిజము. మరియు మీరు ఆయనను అంగీకరించి మరియు బయటకు వెళ్ళి దాని గురించి ఏదైనా చెప్తే, బయటి ప్రపంచం మీ ముఖం మీదనే నవ్వుతుంది. ఏ వార్తాపత్రికలు కూడా దానిని ప్రచురించరు...

142 యేసుక్రీస్తు కంటే ఏ గొప్పవాడు, నీ ఇంటికి రాగలడు? యేసుక్రీస్తు కంటే ఏ గొప్పవాడు, నీ ద్వారమును తట్టగలడు? దానిని ఎవడు చేయగలడు? దేవుని కుమారుడు, ఆయనకంటే ప్రాముఖ్యమైనవాడెవడు నీ ద్వారమును తట్టగలడు? మరైనను ఆయన, రోజు వెంబడి రోజు తడుతూనే ఉంటాడు. మరియు నీవు ఆయనను అంగీకరించినా గానీ, నీవు ఒక మతోన్మాది అని పిలువబడతావు. కాబట్టి, లోకము తన స్వంతవారిని ఎలా ఎరిగియుంటుందో చూస్తున్నారా? అది నిజము. అయితే ఇప్పుడు రావడానికి ఆయన ఒక కారణమును కలిగియుంటే తప్ప ఆయన రాడు.

143 మరియు జాన్సన్ అధ్యక్షుడైనా, లేదా ఇంగ్లాండు రాణియైనా, లేదా ఏ గొప్ప వ్యక్తియొక్క తగ్గింపు గురించైనా మీరు ఆలోచిస్తారు కదా, అంతటి ప్రాముఖ్యమైన గొప్ప వ్యక్తి మీ ద్వారమును తట్టినప్పుడు, అతనియొక్క తగ్గింపు ఎంతగా కనబడుతుందని మీరు ఆలోచిస్తారు కదా!

144 మరి దేవుని కుమారునియొక్క తగ్గింపు సంగతేమిటి? మనము పాపులము, మురికైనవారము, "పాపములో జన్మించి, అతిక్రమములో రూపించబడి, అబద్ధములాడుతూ లోకములోనికి వచ్చినవారము" తప్ప ఇంకేమైయున్నాము? మరియు పిదప దేవుని కుమారుడు వచ్చి మన ద్వారము నొద్ద తడతాడు.

145 ఇప్పుడు, ఇంగ్లాండు రాణి మిమ్మల్ని ఒక సహాయం అడుగవచ్చును. ఆమె మీ నుండి ఏదైనా తీసుకోవచ్చును. అధ్యక్షుడు కూడా అలాగే చేయవచ్చును, మీకు చేయడానికి ఇష్టం లేని పనులను చేయమని అతడు మిమ్మల్ని అడుగవచ్చును. మీరు వదులుకోలేని నిధులను అతడు అడుగవచ్చును, మరి దానివలన మీకు ఏ ప్రయోజనము ఉండదు, కేవలం అతని కొరకే అడుగవచ్చును.

146 కానీ యేసు తట్టుచున్నప్పుడు ఆయన మీయొద్దకు దేనినో తీసుకొనివస్తున్నాడు. ఆయన క్షమాపణను తెస్తున్నాడు. దానిని తిరస్కరించకండి. ఏలయనగా, ఇక్కడ మన న్యాయస్థానములలో అది విచారించబడినట్లే, పరలోకరాజ్యములో కూడా అది విచారించబడుతుంది. ఆయన తట్టి మరియు క్షమాపణను తెచ్చియుండగా, మరి మీరు దానిని తిరస్కరించి, మరియు మీ పాపములలోనే మరణించినట్లైతే, మీరు నశించిపోతారు; మీరు ఇటువంటి ఒక కూటములో కూర్చునే ఘనతను పొందుకున్నా గానీ, మీరు ఒక ఉజ్జీవమునకు లేదా మీ సంఘానికి హాజరయ్యే గౌరవమును పొందుకున్నా గానీ, మరియు మీ సంఘకాపరి ఒక సువార్త వర్తమానమును ప్రసంగించడాన్ని విన్నాగానీ అంతే, మరియు మీరు..."అవును, నేను అక్కడ ఉన్నాను," అని మీరు చెప్తారు. బహుశా, మీరు, మీరు ఇంకేమేమి చెప్పగలరనేది ఊహించలేము. "నేను పాటలు విన్నాను. నేను దానిని ఆనందించాను. నేను సాక్ష్యాలను విన్నాను. అది నిజమైనది." కానీ మీరు దానిని తిరస్కరించారు.

147 నేను ఒక యవ్వనస్తుడనై మరియు ఒక క్రైస్తవురాలైన; అందమైన యవ్వన

స్త్రీని కనుగొన్నట్లైతే ఏమిటి? ఆమె...ఆమెకు ప్రతీ అర్హత-...[టేపులో ఖాళీగా ఉన్నది—సంపా.] దానితో మీరు ఎటువంటి తప్పును కనుగొనలేరు, అయితే మీరు మానవ ఆచారములను ప్రక్కకు పెట్టాల్సియున్నది. "ఓ, అది సరియేనని నేను నమ్ముతున్నాను. నేను చూస్తున్నాను, సరిగ్గా ఉన్నది..." అని మీరంటారు. కానీ మీరు దానిని అంగీకరించవలసియున్నది. మీరు...అప్పుడు ఆ స్త్రీ నాలో భాగమవుతుంది. అప్పుడు మీరు వాక్యములో భాగమవుతారు, మరి అది వధువైయున్నది. ఆయన వాక్యమైనట్లైతే, అప్పుడు వధువు వాక్య-వధువుగా ఉంటుంది. చూడండి, నిశ్చయంగా అదేయవుతుంది! చూడండి, మీరు దానిని అంగీకరించవలసియున్నారు. మీరు...మీరు మీకు నచ్చినదానిని చెప్పవచ్చు, మీరు అధ్యక్షుని గురించి గొప్పలు చెప్పవచ్చు; కానీ సాధారణంగా యేసు మన ద్వారమునొద్దకు వచ్చినప్పుడు మాత్రం, మనము ఆయనను తిరస్కరిస్తాము. చూడండి, మనం ఆయనతో అసలు ఎటువంటి సంబంధము కలిగియుండగోరము. "సరి, ఇంకెప్పుడైనా రమ్ము," అని మనం అంటాము.

148 మీరు ఎవరి ద్వారమునైనా తట్టినట్లైతే ఏమిటి? ఇప్పుడు కేవలం ఒక్క నిమిషం మనం విషయాన్ని నేరుగా వెనుకకు త్రిప్పుదాము. మీరు వెళ్ళి ఎవరి ద్వారమునైనా తట్టినట్లైతే ఏమిటి, మరియు మీరు వారి కొరకు ఏదైనా కలిగియున్నట్లైతే ఏమిటి? మరియు, అంతేగాక, దేవుని యెదుట మీ స్థితి ఎలాగున్నదో మీ యెదుట వారి స్థితి కూడా అలాగే ఉన్నదనుకోండి; సరి, మీరు సహాయం చేసినట్లైతే, ఇంకేంటి, మంచిదే, కానీ మీరు చేయాల్సిందే అని మీపై ఎటువంటి బలవంతము లేదు. కాబట్టి మీరు ఎవరి ద్వారమునైనా తట్టినప్పుడు, మరియు వారు కిటికీలోనుండి తొంగి చూసి, మరియు తెరను మూసివేసి; లేదా ద్వారము దగ్గరకైనా వచ్చి, మరియు, "ఇంకెప్పుడైనా రా!" అని చెప్పారనుకోండి.

"మంచిది, నేను..."

149 "ఈ ఉదయం నాకు సమయం లేదు!" అని అన్నారనుకోండి. మీరేమి చేస్తారో మీకు తెలుసా? బహుశా నేను, మరియు ఆ మిగతావారు చేసే అదే కార్యమును మీరు చేస్తారు, మీరు ఇక ఎంతమాత్రమూ అక్కడికి వెళ్ళరు.

150 కానీ యేసు అలా కాదు. "నేను నిలబడి, మరియు తట్టుచున్నాను," స్థిరముగా తట్టుచున్నాడు. [సహోదరుడు బ్రెన్హామ్ గారు దేనినో స్థిరముగా తట్టుచున్నారు—సంపా.] చూశారా? "వెదకుతూ ఉండేవాడు," వెదకుట కాదు. "వెదకుతూ ఉండుట! తట్టుచూ ఉండేవాడు!" తట్టడం, స్థిరముగా తట్టడం, అంటే తట్టుచూ ఉండటం! చూడండి, "వెదకుతూ ఉండేవాడు, తట్టుచూ ఉండేవాడు. అది..." కేవలం...

151 అన్యాయస్థుడైన న్యాయాధిపది ఉపమానమువలె ఉన్నది. ఆ స్త్రీ వెళ్ళి న్యాయము కోరినది, ప్రతీకారము చేయబడాలని కోరినది, కానీ ఆమె దానిని పొందుకోలేదు. అతడు...ఆమె స్థిరముగా తట్టినది మరియు బ్రతిమాలినది. మరియు అతడు ఇట్లన్నాడు..."కేవలం ఆమెను వదిలించుకోడానికి, నేను ఆమె శతృవు విషయంలో ఆమెకు న్యాయము తీరుస్తాను"

152 మరి పరలోకపు తండ్రి ఇంకెంత ఎక్కువగా చేస్తాడు? చూడండి, అసలు మనమే ఆయన తలుపు వద్ద తడుతూ ఉండవలసియున్నాము. అసలు ఆదామే

తోటయంతా పరుగులు తీస్తూ "తండ్రీ! తండ్రీ, నీవు ఎక్కడున్నావు?" అని కేకలు వేయవలసియున్నాడు. కానీ దానికి బదులు—దానికి బదులు, దేవుడే తోటయంతా పరుగులు తీస్తూ, "కుమారుడా! కుమారుడా, నీవు ఎక్కడున్నావు?" అని కేకలు వేశాడు. చూడండి, మరదే మనమేమిటన్నదానిని చూపిస్తుంది. నేరుగా వచ్చి దానిని ఒప్పుకోడానికి బదులు, మనమెప్పుడూ దాగుకుంటున్నాము. మనము పారిపోయి, ఏదో ఒకదాని వెనుక దాగుకోడానికి ప్రయత్నిస్తుంటాము. అది మానవుని స్వభావమైయున్నది, మనము ఆ విధంగా కలిగియున్నాము. అవును, అయ్యా.

153 మీరు ఈ ప్రజలకు మీరు కలిగియున్న ఉత్తమమైనదానిని ఇస్తారు, సమస్తమును ఇస్తారు. కానీ మీరు, మీరు—మీరు—మీరు యేసును మాత్రం స్వీకరించరు. మిమ్మల్ని ఉద్దేశించి కాదు, కానీ ఇక్కడుండే ప్రజలను ఉద్దేశించి చెప్తున్నాను.

154 లేదా బహుశా మీరు ఈ విధంగా చెప్పవచ్చును, మీరు ఇట్లనవచ్చును, "బోధకూడా, నేను ఇందాకే దానిని చేశాను. నేను—నేను ఇందాకే నా హృదయము తెరిచి మరియు యేసును లోపలికి రానిచ్చాను. నేను దానిని పది సంవత్సరాల క్రితమే చేశాను. నేను దానిని ఇరువై సంవత్సరాల క్రితమే చేశాను." మంచిది, అది ఖచ్చితంగా నిజమే కావచ్చును, కానీ మీరు చేసినదంతా అంతేనా? చూశారా?

155 నేను ఇప్పుడు మిమ్మలని అడగాలనుకుంటున్నాను. మీరు ఎవరినైనా మీ ఇంటికి ఆహ్వానిస్తే, లేదా, ఎవరైనా మిమ్మల్ని ఆహ్వానిస్తే, మరి పిదప మీరు ద్వారము లోపలికి వెళ్ళినప్పుడు, "లోపలికి రండి," అని వారు అంటారు.

156 "అవును, నాకు ఒక ఉద్దేశ్యమున్నది, నేను టౌను బయటకు వెళ్ళి మరియు గౌరవము పొందుకుంటాను, మీరు చూడండి." చాలామంది ప్రజలు క్రీస్తును ఆ విధంగానే స్వీకరిస్తారు. "నేను…నేను—నేను సంఘానికి చెందియున్నాను. నేను దిగువున అక్కడున్న ఆ ఫలానా-ఫలానా గొప్ప స్థలానికి చెందియున్నాను, డాక్టర్ Ph. LL. దానికి చెందియున్నాడు, మీకు తెలుసా. మరియు అది అత్యంత పెద్ద సంఘమైయున్నది. ఆ మేయరు అక్కడికే వెళ్తాడు, మరియు సమస్తమూ అక్కడ ఉంటుంది, మీకు తెలుసా. నేను—నేను ఆ సంఘానికి చెందియున్నాను." వారు ఆయనను, కేవలం అంతవరకే లోపలికి రానిస్తారు. "అవును, నేను ఆయనను స్వీకరిస్తాను," చూడండి, ఒక వ్యక్తిగత లాభము కొరకైయున్నది.

157 కానీ యేసు హృదయములోనికి వచ్చినప్పుడు ఏమిటి? అనేకమంది ప్రజలు వారు నరకానికి వెళ్ళగోరడంలేదు గనుక ఆయనను స్వీకరిస్తారు. కానీ యేసు మీ హృదయములోనికి వచ్చినప్పుడు, ఆయన ప్రభువైయుండగోరుతున్నాడు. ఒక రక్షకుడు మాత్రమే కాదు; కానీ ప్రభువు కూడా, అయ్యుండగోరుతున్నాడు. ప్రభువు అనగా "ఏలుబడితనం." స్వాధీనము చేసుకోడానికి ఆయన లోపలికి వస్తాడు.

ఇప్పుడు, "సహోదరుడా బ్రెన్హామ్, అది నిజమేనా?" అని మీరంటారు. ఖచ్చితంగా నిజం.

158 నేను మిమ్మల్ని నా ఇంటికి ఆహ్వానించి, మరియు మీరు ద్వారమునొద్దకు వచ్చినట్లైతే ఏమిటి? మరియు మీరు ద్వారముపై తట్టారు, మరియు నేను

బయటకు చూసి, "అవును, లోపలికి రండి, మీరు నాకు సహాయము చేయగలిగితే, మంచిది, లోపలికి రండి. కానీ ఇప్పుడు, మీరు లోపలికి వచ్చినప్పుడు, మీరు నా ఇంట్లో అటు ఇటు తిరుగుతూ అన్నిట్లో తలదూర్చడం నాకు నచ్చదు. మీరు సరిగ్గా అక్కడ ద్వారమునొద్దనే నిలబడండి!" అని చెప్పాననుకోండి.

159 గుర్తుంచుకోండి, మన అంశము ద్వారము లోపల "ద్వారములు" అయ్యున్నది. ఇప్పుడు, మానవ హృదయము లోపల అనేక చిన్న ద్వారములు ఉన్నాయి, మరియు ఆ చిన్న ద్వారములు అనేక విషయాలను దాచి ఉంచుతాయి. ఆయన వచ్చినప్పుడు, ఆయనను కేవలం లోపలికి రానివ్వడం, విషయం అంతటితో సరిపోదు.

160 నేను మీ ఇంటికి వచ్చినప్పుడు, మీరు నన్ను ద్వారము లోపలికి రానిస్తే, ఏమిటి, మీరు, "సహోదరుడా బ్రెన్హామ్, లోపలికి రండి. నిన్ను చూడటానికి నాకెంతో సంతోషంగా ఉంది!" అని అంటారు.

161 నేను ఇట్లంటాను, "మంచిది, మీ ఇంటి లోపలికి రావడం నా భాగ్యమైయున్నది!"

162 "ఓ, మీరు లోపలికి వచ్చి కూర్చోరా? సహోదరుడా బ్రెన్హామ్, మా ఇల్లంతా తిరగండి, మీ స్వంత ఇంటిలాగే భావించండి!" ఓ, మై!

163 నేను ఆ ఫ్రిడ్జ్ దగ్గరకు వెళ్తాను, దాదాపు అంత ఉన్న, ఒక పెద్ద స్యాండ్ విచ్ ను తీసుకుంటాను, నా బూట్లు తీసేసి, పడకగది లోపలికి వెళ్ళి పడుకుంటాను. మరియు నేను అసలు ఒక——ఒక నిజమైన భోజన మహోత్సవమును పొందుకుంటాను, చూడండి. ఎందుకు? ఎందుకంటే నేను స్వాగతించబడిన అనుభూతి నాకు కలిగినది. మీరు నన్ను స్వాగతించారు. కాబట్టి మీరు నన్ను స్వాగతిస్తే నేను దానిని అభినందిస్తాను.

164 కానీ నేను మీ ఇంటికి వస్తే, మరియు మీరు నాకు, "ఇప్పుడు, మీరు అక్కడ ద్వారము వద్దనే నిలబడండి, అన్నిట్లో తల దూర్చుతూ అటు ఇటు తిరుగవద్దు!" అని చెప్పారనుకోండి. అప్పుడు నాకు అంతగా స్వాగతించబడినట్లు అనిపించదు. మీకు అలాగనిపిస్తుందా? లేదు, చూడండి, మీకు స్వాగతించబడినట్లు అనిపించదు. ఎవరైనా మిమ్మల్ని ఆహ్వానించి, మరియు, "ఇప్పుడు ఆగు! అవును, లోపలికి రా, కానీ సరిగ్గా అక్కడే నిలబడు!" అని చెప్పారనుకోండి.

165 ఇప్పుడు, మీరు మానవ హృదయములోనికి ప్రవేశించినప్పుడు ఒక చిన్న ద్వారము ఉంటుంది. మనము వాటిలో కొన్నిటి గురించి మాట్లాడుకుందాము, చూడండి. ఈ ద్వారములన్నిటి గురించి చెప్పుకోడానికి మనకు సమయము లేదు, ఎందుకంటే అవి చాలా ఉన్నాయి. చూశారా? అయితే, దాదాపు, తదుపరి పది నిమిషాలు, మనము కొన్నిటి గురించి, మూడు ద్వారములు గురించి మాట్లాడుకుందాము.

166 ఇప్పుడు, మానవ హృదయమునకు కుడివైపున, మరి మీరు ద్వారము లోపలికి వెళ్ళినప్పుడు, కుడివైపున ఒక చిన్న ద్వారము ఉంటుంది, మరియు అక్కడ, అది, గర్వపు ద్వారము అని పిలువబడుచున్నది. ఓ, మై! "ఆ ద్వారము లోపలికి ప్రవేశించడానికి నీవు అస్సలు ప్రయత్నించవద్దు!" ప్రభువు దానిలోపలికి, ఆ ద్వారము లోపలికి ప్రవేశించాలని వారు కోరుకొనరు, అది గర్వమైయున్నది.

"నాది గొప్ప వంశము. నేను చూసుకుంటాను...ఓ, అవును, ఇప్పుడు చూడు, నేను నీకు చెప్తున్నాను, నేను——నేను..." చూడండి, అది గర్వమైయున్నది. "నీవు ఆ లోపల తల దూర్చవద్దు!" ఇప్పుడు, మీరు ఆ గర్వపు ద్వారమును మూసివేసినంత కాలం ఆయనకు స్వాగతించబడిన భావం కలుగదు.

167 ఆయన నిన్ను తగ్గించవలసియున్నది. చూడండి, దానికొరకే ఆయన లోపలికి వస్తాడు. ఇట్లంటారు "నేను అక్కడికి వెళ్ళి మరియు——మరియు ఆ మిగతావారి లాగా ప్రవర్తించాలని నీవు చెప్తున్నావా?" సరి, నీవు అలా చేయాల్సిన అవసరం లేదు, ఆ ఒక్కటి మాత్రం ఖచ్చితం. ఇట్లంటారు, "మంచిది, నేను నీకు చెప్తాను, తర్వాతిసారి నేను వ్యాపారసంబంధమైన మీటింగ్ కు వెళ్ళినప్పుడు నేను ఏమి చేస్తానని నీవు అనుకుంటున్నావు? నేను రేపు నా——నా అధికారిని కలిస్తే నేను ఏమి చేస్తాను? మరియు దానితో, నేను ఆ ఆత్మను నా మీదకు రానిచ్చి, మరియు అక్కడ, నా పని మధ్యలో, గంతులు వేసి, మరియు భాషలతో మాట్లాడటం మొదలుపెడతాను, ఓ, అది నాకు అవమానమును కలుగజేస్తుంది. రావొద్దు, బయట అక్కడే ఉండు!"

168 చూడండి, విషయం అదేయైయున్నది, చూడండి. అవును, మీరు యేసును లోపలికి రానిస్తారు, మీరు సంఘములో చేరుతారు మరియు మీరు పేరు రాపించుకుంటారు, యేసును మీ రక్షకునిగా అంగీకరిస్తారు; కానీ ఆయన మీకు ప్రభువుగా ఉండే విషయం ఏమిటి, ఆయన పూర్తి అధికారమును కలిగియుండే సంగతి ఏమిటి? ఆయన ప్రభువైనప్పుడు, ఆయన దానంతటినీ కలిగియుంటాడు, అంతా ఆయనకు చెందియుంటుంది, అప్పుడు మీరు——మీరు పూర్తిగా ఆయనకు లోబడియుంటారు.

169 అయితే ఆ చిన్న గర్వము. "ఓ, స్త్రీలమైన మేము, మేము మా జుట్టు పెంచుకోవలసియుంటుందని నీవు చెప్తున్నావా?" సరి, ఆయన చెప్పింది అదే. "మేము గోర్ల అలంకరణను లేదా ముఖానికి రంగులు వేసుకోవడమును ఆపివేయాల్సివస్తుందా?" ఆయన చెప్పింది అదే. "మంచిది, నా కుట్టుపని వర్గమువారు ఏమంటారని అనుకుంటున్నావ్? వారు నన్ను పాత-కాలపుదానా అని అంటారు." మంచిది, మీ గర్వాన్ని మీ దగ్గరే ఉంచుకోండి. అలాగే కానీయండి. ఆయన ద్వారమునొద్దనే నిలబడతాడు, ఆయన అంతవరకే రాగలుగుతాడు.

170 కానీ ఆ ద్వారమును తెరవడానికి మీరు సిద్ధంగా ఉన్నప్పుడు, ఆయనను లోపలికి రానివ్వండి, మీ కొరకు ఆయన దానినీ శుభ్రము చేస్తాడు, నిక్కర్లు బయట ఇక్కడున్న చెత్తబుట్టలోకి వెళ్తాయి, మరియు ముఖానికి వేసే రంగులు తిరిగి ఆ చెత్తబుట్టలోకి వెళ్తాయి, మరియు ఆ మంగలివాడు గనుక స్త్రీల జుట్టును మాత్రమే కత్తిరించేవాడైతే, వారు నిజమైన విశ్వాసులైనప్పుడు, అతడు ఇక ఆకలితో చచ్చిపోతాడు.

171 ఇప్పుడు ఇట్లంటారు, "అలాగేమీ జరుగదు..." ఓ, అవును, అది జరుగుతుంది, కూడా. బైబిలు దానినే చెప్పినది. అది నిజము. చూడండి, ఆయన తల దూర్చడాన్ని మీరు కోరుకోవడంలేదు అనే ఒక చిన్న మాట, అక్కడున్నది.

"మంచిది, నా సంఘకాపరి!"

172 సంఘకాపరి ఏమి చెప్పాడో నేను లెక్కచేయను. అది బైబిలు చెప్పిన విషయమైయున్నది, “ఆ విధంగా చేయడం ఒక స్త్రీకి సిగ్గుకరము.”

173 “మంచిది,” మీరు ఇట్లంటారు, “సహోదరుడా బ్రెన్హామ్, పరిశుద్ధాత్మను ఎలా పొందుకోవాలి, *ఈ* విధంగా, ఆ విధంగా ఎలా ఉండాలి అనే విషయాలను, మనం బోధించవలసియున్నాము.” మీకు మీ అ ఆ ఇ ఈ లే తెలియనప్పుడు మీరు ఆల్జీబ్రాను ఎలా నేర్చుకుంటారు? అసలు ఒక స్త్రీ వలె ఎలా ప్రవర్తించాలో, ఎలా కనిపించాలో, ఎలా వస్త్రధారణ చేసుకోవాలో కూడా తెలియదు. ఈనాడు వీధులలో ఉన్న ఈ స్త్రీలను చూడటానికి సిగ్గుకరంగా ఉన్నది.

174 నేను నిన్న ఒక స్థలముకు వెళ్ళాను, అప్పుడు, ఓ, ఒక వక్రీకరించబడిన గుంపు లోపలికి వచ్చినది. వారు, ఆ పురుషుల జుట్టు తమ కళ్ళలో పడుతున్నది, పొడవుగా ఉండి తమ వీపు మీదుగా వ్రేలాడుతున్నది, మరియు చిన్న పిల్లలు పాఠశాలకు వేసుకునేలాంటి బిగుతైన లాగులను వేసుకొని, పెద్ద బూట్లు వేసుకొని, నోరు సగం తెరుచొనియున్నారు. వారు చెడ్డ నడవడి గలవారైయుంటారని మీరు గుర్తుపట్టవచ్చు. మరియు ఆ విధంగా అక్కడికి నడుచుకుంటూ వచ్చి, “మేము, ఫ్రెంచ్ వారము,” అని చెప్పారు.

175 ఈ లోకంలో ఎవరైనా గానీ అలాంటివాడిని తన వ్యాపారంలో పనికి పెట్టుకుంటాడా? వారు అసలు జీవనాన్ని ఎలా సాగిస్తున్నారు? మరియు అక్కడ కొందరు నిజమైన అబ్బాయిలు కూర్చొనియుండటాన్ని కూడా నేను చూశాను... మరి వీరు, అనగా ఈ బీట్నిక్కు దిగువున అక్కడున్న ఆ విశ్వవిద్యాలయము నుండి వచ్చారు, లేదా వారు తమనుతాము పురుగులని లేదా కీటకాలని, లేదా అటువంటిదేదో పేరుతో పిలుచుకుంటారని నేను అనుకుంటున్నాను, ఇంగ్లాండు నుండి వస్తున్న ఆ పోకడయైయున్నది. మరియు వారు అట్లుండగా, తమ కొరకు పని చేయడానికి అటువంటి ఒక వ్యక్తిని అసలు ఎవరు తీసుకుంటారు? వ్యవపారవేత్తలైన మీరు, అటువంటి ఒక వ్యక్తిని మీ వ్యాపారములోనికి తీసుకుంటారా? మీరు తీసుకున్నట్లైతే, మీరు, ఏదో ఉన్నది, మీరింకా సిలువ దగ్గరకు రాలేదు.

176 బయట వీధులలో ఉన్న ఈ స్త్రీలను చూడండి, మరి అది అవమానకరమైయున్నది! ఈ చిన్న చిన్న బట్టలను ధరించినవారు బహుశా అమాయకపు స్త్రీలు కూడా కావచ్చును, చూడండి, సరి, వారు అగుపించే విధానం, అది అవమానకరమైయున్నది. మంచిది, “ఏంటీ, స్త్రీలారా, మీరు వ్యభిచరిస్తున్నారు,” అని మీరంటారు.

177 అందుకు వారు ఇట్లంటారు, “యవ్వనస్థుడా, ఒక నిమిషం ఆగు. నేను ఎంతో పవిత్రమైనదానను...” మీ స్వంత ఆలోచనల్లో, అది నిజమే కావచ్చును. మరియు ఒక వైద్య పరీక్ష ద్వారా ఋజువు చేయబడి కూడా, అది నిజమే కావచ్చును, మీరు ఆ విధంగా ఉండవచ్చును.

178 కానీ, గుర్తుంచుకోండి, తీర్పు దినమున, మీరు వ్యభిచారము చేసిన కారణంగా జవాబునివ్వబోతున్నారు. యేసు ఇట్లు చెప్పాడు, “ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు, అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచరించినవాడగును,” మరియు మిమ్మల్ని మీరు అతనికి ఆ విధంగా

ప్రదర్శించుకున్నారు. దయ్యము వారికి ఏ విధంగా గ్రుడ్డితనము కలిగజేసాడో చూస్తున్నారా? అది అవమానకరమైయున్నది. అది సిగ్గుకరమైయున్నది. మీరు చూడండి, వారు——వారు ఒక ఆత్మను కలిగియున్నారు. దానిని చేసేది ఒక ఆత్మయైయున్నది. అది ఒక అపవిత్రాత్మయైయున్నది.

179 కానీ ఒక అసలైన పరిశుద్ధాత్మ ఒక స్త్రీని మర్యాదపూర్వకమైన వస్త్రధారణ చేసుకొని మరియు పరిశుద్ధంగా కనిపించేటట్లు చేస్తుంది.

180 నా భార్య ఒకసారి, నాతో ఇట్లన్నది, మేము వీధిలో వెళ్తూ ఉన్నాము, మరియు ఒక స్త్రీ ఒక విధమైన వస్త్రమును వేసుకొనియుండటాన్ని మేము కనుగొన్నాము, ఇది మా ప్రాంతములో జరిగినది. అది చాలా వింతైన విషయము, చూడండి, అక్కడ పెంతెకొస్తులు అంతగా లేరు. అయితే, ఆమె ఒక విధమైన వస్త్రమును వేసుకొనియుండటాన్ని మేము చూశాము. మరియు ఈమె ఇట్లన్నది, “బిల్లీ,” ఇట్లన్నది, “వారిలో కొందరు స్త్రీలు నాకు తెలుసు. వారు దిగువున ఇక్కడ ఈ సంఘములలో గాయక బృందములో పాటలు పాడుతుంటారు.”

నేను ఇట్లన్నాను, “నిశ్చయంగా.”

ఇట్లన్నది, “సరి, మరియు వారు క్రైస్తవులని చెప్పుకుంటారు కదా?”

నేను ఇట్లన్నాను, “ప్రియా, చూడు. చూడు, మనము...”

ఇట్లన్నది, “మన ప్రజలు ఎందుకని...?”

నేను ఇట్లు చెప్పాను, “చూడు, ప్రియా, మనము అసలు వారి——వారి జాతికి చెందినవారము కానేకాదు.”

అందుకామె ఇట్లన్నది, “ఏమిటి?” ఇట్లన్నది, “వారు అమెరికన్లేగా.”

నేను ఇట్లు చెప్పాను, “అవును, కానీ మనం కాదు.”

ఆమె ఇట్లన్నది, “మనము కాదా?”

నేను ఇట్లు చెప్పాను, “కాదు.”

181 నేను ఇట్లు చెప్పాను, “నేను జర్మనీకి వెళ్ళినప్పుడు, నేను జర్మనీ ఆత్మను కనుగొంటాను. నేను ఫిన్ ల్యాండ్ కి వెళ్ళినప్పుడు...” అక్కడ సుయానా వద్ద, ఫిన్నిష్ ప్రజలైన మీలో అనేకులకు తెలుసు, ఆ స్త్రీలు పురుషులకు స్నానం చేపిస్తారు. కాబట్టి, అది ఫిన్నిష్ వారి ఆత్మయైయున్నది. చాలా చక్కని ప్రజలే, అయితే మీరు ఎక్కడికి వెళ్ళినా గానీ, మీరు ఒక జాతీయ ఆత్మను కనుగొంటారు.

182 మీరు ఒక సంఘానికి వెళ్ళి మరియు ఆ సంఘకాపరిని గమనించండి, అతడు రచ్చ చేస్తూ మరియు ఆ విధంగా కొనసాగుతుంటే, ఆ సంఘసభ్యులు కూడా అలాగే ఉంటారు. చూశారా? వారు పరిశుద్ధాత్మకు బదులు ఒకరి ఆత్మను ఒకరు తీసుకుంటారు.

183 ఆ కారణముచేతనే మనకు అంతగా వంకరచేయబడిన బైబిలు బోధన ఉన్నది. నమూనా దగ్గరికి తిరిగిరావడానికి బదులు, వారు ఏదో సంఘశాఖయొక్క ఆత్మను తీసుకున్నారు. చూశారా? కానీ నిజమైన సత్యమైన సువార్తను పరిచయం చేస్తూ, యేసు వచ్చిన ఆ దినములలో అది ఏ విధంగా ఉన్నదో ఇప్పుడు కూడా వారికి వాక్యము సరిగ్గా అంతే వింతగా ఉన్నది. వారు, “అతడు ఒక

దయ్యము. అతడు బయెల్జెబూబు" అని అన్నారు. చూశారా? కానీ అక్కడే మీకది అర్థమవుతుంది.

184 మరియు ఆమె ఇట్లన్నది, "మంచిది, అలాగైతే, మనము అమెరికావారము కాదంటే, మరి మనము ఏమిటి?"

185 నేను ఇట్లు చెప్పాను, "మన రాజ్యము పరలోకసంబంధమైనది." చూడండి, మనము స్వతంత్రులమైయున్నాము, తిరిగి జన్మించియున్నాము. దేవునిరాజ్యము మీలోనే ఉన్నది. చూశారా, పైన అక్కడివారివలె ప్రవర్తించండి, మీరు అక్కడనుండి వచ్చిన ప్రతినిధులైయున్నారు. నేను ఇట్లు చెప్పాను, "మనము ఇక్కడ శరీరములో నివసిస్తున్న, పౌరులమైయున్నాము. కానీ, మన ఆత్మలు, మనము యాత్రికులము మరియు పరదేశులమైయున్నాము." ఇప్పుడు మనము లోకమునకు పరదేశులమైయున్నాము, మన స్వంత దేశములోనైనా అంతే, ఏలయనగా ఆయనలో భాగమవ్వడానికి, ఆయనయొక్క వాక్యములో భాగమవ్వడానికి, ఆ ఆహ్వానము మన హృదయమును తట్టినప్పుడు మనము దానిని అంగీకరించాము. మరియు వాక్యము మనల్ని సరిచేస్తుంది, మనల్ని క్రైస్తవులుగా జీవింపజేస్తుంది మరియు క్రైస్తవులుగా ప్రవర్తింపజేస్తుంది.

186 కొంతకాలం క్రితం, దక్షిణాన, ఒక చిన్న కథ ఉన్నది. ఒక రాజు... లేదా, ఒక కొనుగోలుదారుడు ఉన్నాడు. వారు బానిసలను అమ్మేవారు. అది విభజన సమయములోయైయున్నది, మరియు వారు దక్షిణాన బానిసలను కలిగియున్నారు. వారు...కార్లను అమ్మే స్థలమునుండి, మీరొక వాడిన కారును కొనుక్కున్నట్లే, వారు వెళ్ళి వారిని కొనుక్కునేవారు.

187 ఇప్పుడు, నేను ఒక సమైఖ్యతావాదినైయున్నాను, ఖచ్చితంగా... నా ఉద్దేశ్యమేమిటంటే ఒక విభజనవాదినైయున్నాను. నేను ఒక విభజనవాదినైయున్నాను. ఎందుకంటే, వారెంతగా వాదించినా నేను లెక్కచేయను, మీరు ఒక క్రైస్తవుడైయుండి ఒక సమైఖ్యతావాదియైయుండలేరు. అది ఖచ్చితంగా నిజము. దేవుడు తన దేశములను సైతం వేరుచేస్తాడు. ఆయన తన ప్రజలను వేరుచేస్తాడు. "వారి మధ్యనుండి బయటకు రండి!" ఆయన ఒక... ఆయన ఒక విభజనవాదియైయున్నాడు. "కనీసం...వారి అపవిత్రమైనవాటిని ముట్టకండి!" ఆయన ఇశ్రాయేలీయులను, ఆ యూదుల జాతిని, ప్రపంచములోని ప్రతి జాతినుండి, జాతులన్నిటిని నుండి, బయటకు లాగాడు. ఆయన ఒక విభజనవాదియైయున్నాడు.

188 అయితే ఏ మానవుడైనా ఒక బానిసగా ఉండవలసియున్నాడని నేను నమ్మను. దేవుడు మానవుడిని చేశాడు; మానవుడు బానిసలను చేశాడు. ఒకరు ఒకరిపై అధికారం చెలాయించాలని నేను నమ్మను, ఏ జాతియైనా, రంగుయైనా, లేదా ఏదైనా అంతే.

189 అయితే ఒక విభజన మాత్రం ఉన్నది, క్రీస్తుయొక్క వధువు మిగతా సంఘములన్నిటి నుండి వేరుచేయబడినది, మరియు అది ఖచ్చితంగా వాస్తవమైయున్నది: ప్రకృతిసంబంధమైన సంఘము, మరియు ఆత్మసంబంధమైన సంఘము; శరీరసంబంధమైన సంఘము, వాక్యపు సంఘము. అది ఎల్లప్పుడూ ఆ

విధంగా ఉన్నది. “యేసు తన స్వకీయుల యొద్దకు వచ్చాడు, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరించలేదు; కానీ తనను ఎందరు అంగీకరించారో!”

190 కాబట్టి ఇది, అక్కడ కొనుగోలుదారులు, మధ్యవర్తులు వెళ్ళి ఈ బానిసలను కొనేవారు. ఒకసారి ఒకతను ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రానికి వచ్చాడు, మరియు అతడు వారిని గమనించాడు. ఆ బానిసలు దారుణంగా కొట్టబడ్డారు, మరియు మీకు తెలుసు కదా, అటువంటివన్నీ జరిగాయి. వారు ఇంటికి దూరంగా ఉన్నారు; వారు మరలా ఎన్నడూ తిరిగివెళ్ళరు. ఆ బోయర్లు, ఆ హోలాండ్ కు చెందినవారు, వెళ్ళి వారిని పట్టుకున్నారు, వారిని ఇక్కడికి తెచ్చి మరియు వారిని అమ్మారు. మరియు వారు మరలా ఎన్నడూ నాన్నను చూడరు, అమ్మను చూడరు, వారి పిల్లలను మరలా ఎన్నడూ చూడరు. వారు ఒకరితో ఒకరిని బలవంతంగా జతచేసేవారు; బలమైన పెద్ద బానిసలను తయారుచేయడానికి, ఒక బలమైన పెద్ద పురుషుడిని తీసుకొని, అతని స్వంత భార్య నుండి దూరం చేసి, ఒక బలమైన పెద్ద స్త్రీతో జతకట్టించేవారు. ఓ, ఏదో ఒక రోజు దేవుడు దాని నిమిత్తము వారిని జవాబు చెప్పేలా చేస్తాడు! అది నిజము. అది సరియైన పని కాదు.

191 అబ్రాహామ్ లింకన్ ఒకసారి చెప్పినట్లుగా ఉన్నది, అతడు అక్కడ న్యూ ఒర్లీన్స్ లో ఓడ నుండి దిగినప్పుడు, అతడు అతని పొడవైన టోపీని తీశాడు...

192 ముగ్గురు లేదా నలుగురు చిన్న నీగ్రోలు, నడుచుకుంటూ రావడాన్ని అతడు చూశాడు, ఎటువంటి బూట్లు లేకుండా వారు అక్కడ నిలబడియున్నారు, ఎక్కడైతే...అంతకుముందే ఒక ఆవు పడుకోవడం వలన ఎక్కడైతే మంచు కరిగి కొద్దిగా వెచ్చబడిందో అక్కడ వారు నిలబడ్డారు, వారు ఆవులను లోపలికి తరిమిన తర్వాత అక్కడ నిలబడ్డారు. వారి చిన్న పాదాలు పగిలి, రక్తం కారుతున్నాయి. వారు, “నీకు బూట్లు ఉన్నాయి, నాకు బూట్లు ఉన్నాయి, మరియు దేవుని పిల్లలందరికీ బూట్లు ఉన్నాయి,” అని పాడుతూ ఉన్నారు.

193 అతడు అక్కడ ఆ ఓడ దిగినప్పుడు, ఆ ఎడ్ల దొడ్డి వద్దకు నడిచి వెళ్ళాడు, అక్కడ భారీఖాయం గల ఒక పెద్ద నిగ్రో వ్యక్తి నిలబడియున్నాడు, వారు అతణ్ణి కొడుతూ, అతని గుండెను పరీక్షిస్తున్నారు. మరియు అతణ్ణి కొడుతూ, వీధిలో అటు ఇటు పరుగెత్తించి; పిదప అతని గుండెను పరీక్షిస్తున్నారు, అతడు బాగానే ఉన్నాడో లేదో చూస్తున్నారు. అతని దయనీయమైన భార్య అక్కడ నిలబడియున్నది, ఆమె చేతుల క్రింద ఇద్దరు లేదా ముగ్గురు చిన్న పిల్లలు అలా నిలబడియున్నారు; అతణ్ణి అమ్మడానికి, అతణ్ణి మరొక పెద్ద స్త్రీతో జతచేయడానికి అలా పరీక్షిస్తున్నారు. ఆ అబ్రాహామ్ లింకన్ దానిని అతని టోపీ క్రింద...అతని టోపీని, ఆ విధంగా, అతని చేతి క్రింద పెట్టుకుని, మరియు అతని అరచేతిలో పిడికిలిని గుద్ది, అతడు ఇట్లన్నాడు, “అది తప్పు! మరియు నా ప్రాణం పోయినాసరే, ఏదో ఒక రోజు నేను దానిని పడగొడతాను.” మరియు ఆవలిన, చికాగోలో ఒక మ్యూజియంలో, రక్తముతోనున్న ఒక వస్త్రము ఉంటుంది, అది ఆ నీగ్రోని దానినుండి విడిపించినది.

194 అలాగే పాపము మరియు అటువంటివి తప్పని నేను చెప్తున్నాను! దేవా నేను దానిని పడగొట్టడానికి నాకు సహాయము చేయుము, మరియు సువార్తయొక్క ఇతర సేవకులందరికీ సహాయము చేయుము. మనము స్వతంత్రులుగా, దేవుని పిల్లలుగా జన్మించాము. ఏ మతాచారమైనా లేదా ఏ తెగయైనా మనల్ని సార్వత్రిక

సంఘ సమ్మేళ్యలోనికి తరమవలసిన అవసరంలేదు, మనము పరిశుద్ధాత్మలో, స్వతంత్రులుగా-జన్మించినవారమై యున్నాము, మనకు ఒక హక్కున్నది, పెంతెకొస్తువారిగా ఉండటానికి మనము అటువంటిదాని నుండి బయటకు వచ్చాము. అది నిజము. ఇప్పుడు మనము స్వతంత్రులమైయున్నాము. మనము మరలా అటువంటివాటికి బంధీలుగా ఉండాల్సిన అవసరంలేదు.

195 కానీ ఈ కొనుగోలుదారుడు ఇట్లన్నాడు, ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రంలో, అతని బానిసలను, ఒక వందనో లేదా ఎంతోమందిని చూస్తూ ఉన్నాడు, అతడు, "హే!" అని పిలిచాడు. అక్కడ ఒక వ్యక్తి ఉన్నాడు, వారు అతణ్ణి కొట్టాల్సినపని లేకుండా ఉన్నాడు; అతడు రొమ్ము విరుచుకొనియున్నాడు, మరియు అతడు తల ఎత్తుకొనియున్నాడు, సరిగ్గా అతని పనిని చేస్తున్నాడు! అతడు ఇట్లన్నాడు, "హే! నేను అతణ్ణి కొన్నుక్కోవాలనుకుంటున్నాను."

196 అతడు ఇట్లన్నాడు, "ఓ, కాదు!" ఆ యజమాని ఇట్లన్నాడు, "అతడు అమ్మకానికి పెట్టబడలేదు. హాహ్-అహ్."

అతడు ఇట్లడిగాడు, "మంచిది, అతడు ఒక బానిసా?"

అతడిట్లు చెప్పాడు, "అవును."

197 అతడు ఇట్లడిగాడు, "సరి," అతణ్ణి అంత భిన్నముగా చేసేది ఏమిటి?" ఇట్లడిగాడు, "మీరతనికి ప్రత్యేకమైన ఆహారాన్ని పెడతారా?"

అతడు ఇట్లన్నాడు, "లేదు, వారందరూ కలిసి, బయట అక్కడ వంటగదిలో తింటారు."

ఇట్లన్నాడు, "అతడు వారి మీద బాస్ అయ్యున్నాడా?"

అతడు ఇట్లు చెప్పాడు, "కాదు, అతడు కేవలం ఒక బానిసే."

"సరి," ఇట్లన్నాడు, "అతణ్ణి భిన్నంగా చేసింది ఏమిటి?"

198 ఇట్లన్నాడు, "నీకు తెలుసా, స్వయంగా నేను కూడా, దానిని ఆలోచించాను. అయితే," ఇట్లన్నాడు, "నీకు తెలుసా, వారు ఎక్కడనుండైతే వచ్చారో, అక్కడ ఆఫ్రికాలో, ఆ మాతృదేశములో, ఆ అబ్బాయియొక్క తండ్రి ఒక తెగకు రాజైయున్నాడు. మరియు అతడు ఇక్కడ పరదేశి అయినప్పటికినీ, అతడు ఒక రాజకుమారుడి లాగానే నడుచుకుంటాడు."

199 ఓ, నేను ఇట్లనుకున్నాను, క్రైస్తవ్యమునకు ఎటువంటి ఒక విషయము! స్త్రీలారా, అటువంటి వస్త్రములను ధరించడం ఆపివేయండి! పురుషులారా, ఆ తుచ్ఛమైన జోకులను వేయడం మరియు అటువంటివన్నీ చేయడం ఆపివేయండి! మనము రాజుయొక్క కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము. ఒక రాణిలాగా వస్త్రధారణ చేసుకోండి, ఒక——ఒక గౌరవప్రదమైన స్త్రీ వలె వస్త్రధారణ చేసుకోండి. ఒక గౌరవప్రదమైన పురుషుని వలె ప్రవర్తించండి, మీ జుట్టును ఈ విధంగా క్రిందవరకు పెంచుకోకండి. బైబిలు గ్రంథము ఇట్లు చెప్పినది, "పురుషుడు పొడవైన తలవెంట్రుకలను కలిగియుండటం తప్పని (స్వభావసిద్ధముగా మీకు తోచును గదా). మరియు ఒక స్త్రీ తన తలవెంట్రుకలను కత్తిరించుకొని ప్రార్థించడం అవమానకరము మరియు అపవిత్రమైయున్నది." మరి వీటి సంగతేమిటి? "పురుషునికి సంబంధించిన వస్త్రమును స్త్రీ ధరించడం హేయము." మార్పులేని

ఆ గొప్ప దేవుడు మారడు. అయితే ఈనాడు కూడా మన మిగతా దేశమంతటి వలెనే అది వదులుగా ఉన్నది. సిగ్గుచేటు! మనము దేవుని కుమారులుగా మరియు కుమార్తెలుగా ప్రవర్తించుదాము. మనము అలా జీవించుదాము. మనము—మనము రాజుయొక్క కుమారులమైయున్నాము. మనము అదేయైయున్నాము. మనము అదేయైయున్నాము. సరిగ్గా ఇప్పుడు ఇక్కడంతా ఈ చెత్త, మురికి మరియు నీచమైన విషయము ఉన్నది, ప్రజలు తమనుతాము "క్రైస్తవులని" పిలుచుకుంటూ మరి ఇంకను ఆ విధంగా ప్రవర్తిస్తున్నారు!

200 కానీ గుర్తుంచుకోండి, ఒక రోజు మనకు ఒక తట్టుట జరిగినది, మరియు మనము ద్వారము తెరిచి ఆయనను లోపలికి ఆహ్వానించాము, గర్వము మరియు సమస్తము తొలగిపోయినది. ఆమేన్. వారు నన్ను ఏమని పిలిచినా నేను లెక్కచేయను!

ఓ, నేను కొద్దిగా పాత-కాలపు వాడినేమో అని నేను
అనుకుంటున్నాను,
అయితే నా రక్షకుడు కూడా, పాత-కాలపువాడే.

201 అది నిజమేనా? మీరు ఆ పాటను విన్నారు. పాత-కాలపు విశ్వాసిగా ఉండండి! వేరొకరిని చూసి వారిలా ఉండాలని ప్రయత్నించకండి. ఆయనే మీ మాదిరియై యున్నాడు. ఆయనలాగా ఉండటానికి ప్రయత్నించండి, మీరు దానిని చేయడానికి మీలోనున్న ఆత్మ మీకు సహాయం చేస్తుంది. మీ జీవితాన్ని ఆయన జీవితంలాగా మలచుకోండి.

202 అవును, అక్కడ ఒక ద్వారమున్నది. నేను ఇంకొక ద్వారము గురించి చెప్పాలనుకుంటున్నాను. నేను కొంచెం అత్యుత్సాహపడుతున్నాను. అక్కడ ఇంకొక ద్వారము ఉన్నది, సరిగ్గా ఆ ద్వారము ప్రక్కనే, కుడి-వైపునకు వెళ్తే వచ్చే ద్వారము, మరి ఆ ద్వారము మీ వ్యక్తిగత జీవితానికైన ద్వారమైయున్నది. ఓ! ఓ, దాని విషయంలో ఆయన జోక్యం చేసుకోవడం మీకు ఇష్టం ఉండదు. "ఇప్పుడు, నేను ఒక చిన్న మందు పార్టీకి వెళ్ళాలనుకుంటే, దానితో నీకేం పని? నేను ఏమి చేయాలన్నది ఏ సంఘము నాకు చెప్పబోతున్నది?" అహ్-హహ్, విషయం అదేయైయున్నది, చూడండి. "నా జీతంలో నుండి దశమభాగము ఇవ్వాలా? నేను ఏమి చేయాలన్నది నాకు చెప్పేది ఎవరు? అది నా స్వంత వ్యక్తిగత జీవితమైయున్నది! ఈ డబ్బు సంపాదిస్తుంది నేను. ఇది నా స్వంత జీవితం. నేను కోరుకుంటే పొట్టి నిక్కర్లు వేసుకుంటాను. అది నా స్వంత అమెరికన్ హక్కుయైయున్నది." అది వాస్తవమైయున్నది. ఖచ్చితంగా. సరియే.

203 అయితే మీరు మేకపిల్ల కాకుండా, గొర్రెపిల్ల అయినట్లైతే, చూడండి, ఆయన వెదుకుతున్నది గొర్రెపిల్లలనేయైయున్నది. ఏదో ఒక రోజు అవి వేరుచేయబడతాయి.

204 ఒక గొర్రెపిల్ల ఉన్నిని కలిగియుంటుంది. మరది కలిగియున్నది దానినేయైయున్నది. మరియు అది ఆ ఉన్నిని తయారు చేయలేదు. మనకు ఆత్మ ఫలమును తయారు చేయమని చెప్పబడలేదు కానీ, ఆత్మ ఫలమును ఫలించమని చెప్పబడినది. అది గొర్రెగా ఉన్నంతకాలం, అది ఫలిస్తుంది. అది దానిని తయారు చేయవలసిన అవసరంలేదు. దాని లోపల ఉన్న గ్రంథులు

మరియు ప్రతీది గొర్రెకు చెందినవే, కాబట్టి అది సహజంగానే ఉన్నిని ఉత్పత్తి చేస్తుంది ఎందుకంటే దాని లోపల ఉన్నిని ఉత్పత్తి చేయడానికి కావలసిన గ్రంథులు, మరియు అడ్రినలిన్ హార్మోన్ మరియు తదితరమైనవి ఉన్నాయి.

205 మరియు నీవు ఒక క్రైస్తవుడివైనప్పుడు, నీవు వాక్యానికి అనుగుణంగా నడుస్తావు. మిగతా ఎవరు ఏమి చెప్పినా నేను లెక్కచెయ్యను. నీవు ఏదియు ప్రయాసతో చేయాల్సిన అవసరము లేదు, మరియు దేనినైనా క్రిందికి తీసుకురావలసిన అవసరం లేదు, లాగడం గానీ, పంపు కొట్టడం గానీ చేయాల్సిన అవసరంలేదు. నీవు ఒక క్రైస్తవుడవైయున్నావు. నీవు సహజంగానే ఆత్మ ఫలమును ఫలిస్తావు. చూశారా? చూడండి, మరి అది ఆ విధంగానే ఉంటుంది. చూశారా?

206 అయితే, ఈనాటి ప్రజలు, తమ వ్యక్తిగత జీవితంలో మీరు జోక్యం చేసుకోవడాన్ని ఇష్టపడరు.

207 మీరు చేయాల్సిన ఒకే ఒక్కటి ఏమిటంటే, చుట్టూ ఉన్న ప్రతీ ద్వారమును తెరిచి, ఇప్పుడు, "యేసూ, లోపలికి రమ్ము" అని చెప్పండి. అప్పుడు ఏమి జరుగుతుందో గమనించండి. మీరు దీనిని చేయవలసియున్నదని గ్రంథములో చూసినప్పుడు, మీరు దానిని చేస్తారు. ఎందుకు? ఎందుకంటే, మీరు ప్రారంభమునుండే, ఒక గొర్రెయైయున్నారు.

208 అయితే మీరు ఆయనను, కేవలం ద్వారము దగ్గరే కూర్చోబెట్టి, "నేను సంఘములో చేరాను. నేను కూడా నీతో సమానమే, చూడు, నేను క్రీస్తును స్వీకరించాను," అని చెప్పారనుకోండి. బహుశా మీరు చేసినది అంతేయైయుండవచ్చును. కానీ మీరు ఆయనను ప్రభువుగా చేసుకున్నారా? చూశారా?

209 ఇప్పుడు, ప్రభువు ఒక నియమాల గ్రంథాన్ని పెట్టి ఒక మాటను చెప్పి, మరియు తర్వాత వచ్చి దానిని నిరాకరించలేడు. మరియు మీరు పరిశుద్ధాత్మను కలిగియున్నారని చెప్పుకున్నట్లైతే, మరి బైబిలు గ్రంథము ఫలానా కార్యమును చేయమని చెప్పినప్పుడు, "ఓ, నేను దానిని నమ్మను," అని మీరు అన్నారనుకోండి. అప్పుడు మీరు కేవలం గుర్తుంచుకోండి, మీలో ఉన్న ఆ ఆత్మ పరిశుద్ధాత్మ కాదు, ఎందుకంటే ఆయన తననుతాను నిరాకరించుకోలేడు. అది నిజము. ఆయన తననుతాను నిరాకరించుకోలేడు. ఆయనే ఆ వాక్యాన్ని వ్రాశాడు, మరియు దానిని నెరవేర్చడానికి, ఆయన దానిని కనిపెట్టుకొనియుంటాడు. చూశారా? కాబట్టి అది పరిశుద్ధ...

210 అది ఒక ఆత్మ, నిజమే, బహుశా అది ఒక—ఒక సంఘపు ఆత్మ కావచ్చును, అది సంఘకాపరియొక్క ఆత్మ కావచ్చును, అది లోకపు ఆత్మ కావచ్చును, అది బహుశా, అది ఏమిటో నాకు తెలియదు, అయితే అది ఏమైనప్పటికీ, మరది ఒక సంఘశాఖయొక్క ఆత్మ కావచ్చును, "నేను మెథడిస్టును; నేను బ్యాప్టిస్టును; నేను ప్రెస్బిటేరియన్ ను; నేను పెంతెకొస్తును; నేను ఇది," అది...

211 పెంతెకొస్తు, ఇప్పుడు గుర్తుంచుకోండి, నన్ను దానిని సరిచేయనీయండి, పెంతెకొస్తు అనేది ఒక మతసంస్థ కాదు, పెంతెకొస్తు అనేది మీరు పొందుకునే ఒక అనుభవమైయున్నది. మెథడిస్టులైన మీరు, బ్యాప్టిస్టులైన మీరు, క్యాథలిక్కులైన

మీరు, మరియు అందరూ, పెంతెకొస్తు అనుభవమును పొందుకోవచ్చు. మీరు పెంతెకొస్తులో చేరలేరు, ఎందుకంటే దానిలో చేరడానికి అసలు మార్గమే లేదు.

212 నేను యాభై-ఐదు సంవత్సరాలుగా బ్రెన్హామ్ కుటుంబములో ఉన్నాను. మీకు తెలుసా, ఒక బ్రెన్హామ్ అవ్వమని వారు నన్ను ఎన్నడూ అడుగలేదు. నేను, ఒక బ్రెన్హామ్ గా పుట్టాను.

213 మరియు ఆ ప్రకారంగానే మీరు క్రైస్తవులవుతారు, మీరు ఒక క్రైస్తవుడిగా పుట్టారు. ఇప్పుడు, అది సత్యము.

214 ఓ, ఆ వ్యక్తిగత జీవితం! "ఓ, నేను మీకు చెప్తున్నా కదా, మా సంఘకాపరి ఈ డాన్సులకి వెళ్తాడు, మేము ట్విస్టు డాన్సు కూడా చేస్తాము. వారు వాటిని కలిగియున్నారు..." సరే. చూశారా? "నేను ఏమి చేయవచ్చో మరియు నేను ఏమి చేయకూడదో మీరు వచ్చి నాకు చెప్పకండి." సరే, చూశారా, మీరు ఆయనను లోపలికి రానివ్వడంలేదు.

215 కేవలం ఒక్కసారి ఆయనను లోపలికి అనుమతించండి, ఆ తర్వాత తిరిగి ట్విస్ట్ డాన్సుకో లేదా రాక్-అండ్-రోల్‌కో, లేదా మీరు చేయాలనుకునే దేనికైనా వెళ్ళి, మీరు ఏమి చేయగలగుతారో చూడండి. మీరు దానిని చేయలేరు. స్త్రీలైన మీరు, ఒక్కసారి ఆయనను లోపలికి రానిచ్చి, అప్పుడు ఆ పొట్టి నిక్కర్లు ధరించడానికి ప్రయత్నించి చూడండి.

216 నేను ఎక్కువ సమయమును తీసుకుంటున్నానని నాకు తెలుసు, కానీ మీకు పర్వాలేదంటే, ఈ సందర్భములో, నేను ఇంకొక్క విషయం చెప్పాలనుకుంటున్నాను.

217 ప్రభువు నాకు ఆయన కొరకు నిర్వహించడానికి అనుమతించిన సమావేశాలలో అతి గొప్పది, బొంబాయిలో జరిగినదని, నేను అనుకుంటున్నాను, అక్కడ సుమారు ఐదు లక్షల మంది హాజరయ్యారు, మరి అయితే, ఆఫ్రికాలోని డర్బన్ రేస్‌కోర్స్‌లో జరిగిన సమావేశంలో కూడా రెండు లక్షలకుపైగా ప్రజలు కూడివచ్చారు. ఆ మధ్యాహ్నము, కృపగల మన ప్రభువు దిగివచ్చి మరియు అటువంటి ఒక గొప్ప అద్భుతమును చేయడాన్ని వారు చూసిన తరువాత, నేను చెప్పాను, నేను ఇట్లన్నాను, "మిషనరీలు మీకు వాక్యమును బోధించారు, కానీ ఇప్పుడు ఆ వాక్యము పురిగొల్పబడి మరియు జీవింపజేయబడినది. ఆయన ఏమి పలుకుతాడో అది జీవములోనికి రావలసియున్నది." మరియు——మరియు పిదప ఒక్కసారే ఇరవై-ఐదు వేల స్వస్థతలు జరుగుతుండగా, మరియు అక్కడ మంచి పాత కుర్చీలను కుప్పలు కుప్పలుగా తీసుకెళ్తున్నారు; కేవలం ఒక్క చిన్న ప్రార్థన చేయబడినది, వారు పరిశుద్ధాత్మ కార్యమును చూశారు...కనీసం వారెవరన్నది మరియు వారు ఎక్కడినుండి వచ్చారన్నది కూడా తెలియని ఆ ప్రజలు, మరి వారు దానినే చూడగోరినారు. చూశారా?

218 మరియు, "ఎంతమంది క్రీస్తును స్వీకరించాలని అనుకుంటున్నారు?" అని నేను అడిగాను. విగ్రహాలను చేతబట్టుకున్న, దుప్పటి నల్లజాతీయులు, అక్కడ ముప్పైవేల మంది లేచి నిలబడ్డారు.

219 డాక్టర్ బోస్వర్త్, డాక్టర్ బ్యాక్స్టర్ మరియు తదితరులు ఏడ్వడం మొదలుపెట్టారు. మరియు సహోదరుడు బోస్వర్త్ పరుగెత్తుకుంటూ వచ్చి,

ఇట్లన్నాడు——ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, ఇది నీకు పట్టాభిషేకపు రోజైయున్నది."

220 సహోదరుడు బ్యాక్స్టర్ ఇట్లన్నాడు, "సహోదరుడా బ్రెన్హామ్, నేను ఇట్లు ఆలోచిస్తున్నాను, బహుశా వారు భౌతిక స్వస్థత అని అనుకున్నారేమోనని నేను అనుకుంటున్నాను."

221 ఒక అబ్బాయి తన చేతులు నేలమీద పెట్టి మోకాళ్ళ మీద ఉన్నాడు. మరియు అతడు ఎక్కడ నుండి వచ్చాడో, ఏమి జరిగినదో పరిశుద్ధాత్మ అతనితో చెప్పాడు, ఇట్లు చెప్పాడు, "నీవు మాట్లా-___నీ సహోదరుని గురించి ఆలోచిస్తున్నావు, అతడు ఆ వెనుక అరమైలు దూరంలో ఉన్నాడు. అతడు ఒక పసుపు రంగు మేకను ఎక్కి స్వారీ చేస్తుండగా, మరి అతని కాలుకు గాయమైనది." నేను ఇట్లు చెప్పాను, "కానీ, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, అతడు స్వస్థపరచబడ్డాడు." ఆ చంకకర్రలను తన చేతుల్లో, ఆ విధంగా పట్టుకొని, ఆ అబ్బాయి వచ్చాడు. మరియు వారిని నిమ్మళపరచడానికి రక్షణ దళమునకు ఇరువై నిమిషాలు పట్టింది.

222 పిదప తన చేతులను మరియు కాళ్ళను, ఆ విధంగా క్రింద పెట్టియున్న, ఈ అబ్బాయి, కనీసం పైకి లేవలేకయున్నాడు, దిగంబరిగా ఉన్నాడు. ఓ, మై, ఎంతో భయంకరమైన దృశ్యం! అతడు పర్యాటకుల దగ్గరికి వస్తున్నాడని, మీకు తెలుసా, ఆ——ఆ అడవి నృత్యమును చేయడానికి వస్తున్నాడని అతడనుకున్నాడు. మరియు నేను గొలుసును పట్టుకొని దానిని కుదిపాను. నేను ఇట్లన్నాను, "నేను ఆ దయనీయమైనవాడికి సహాయం చేయగలిగియుండి కూడా, నేను దానిని చేయకపోతే, నేను___తిరిగి ఇక్కడ నిలబడటానికి నేను అర్హుడనవ్వను. అయితే," నేను ఇట్లన్నాను, "నేను అతనికి సహాయం చేయలేను. కానీ ఇప్పుడు నేను ఒక చిన్న వరమును కలిగియున్నాను, నేను కేవలం దానిని నియంత్రణలోకి లాగగలను, ఇక ప్రభువు ఏమి చెప్తే అదే."

223 మరియు ప్రభువు చూపించినప్పుడు, అతడు ఎవరన్నది అతనికి చెప్పినప్పుడు, ఇట్లు చెప్పబడినది, "అతని తల్లి మరియు తండ్రి అక్కడ కూర్చొనియున్నారు, వారు జూలూవారైయున్నారు." మరియు ఇట్లు చెప్పబడినది, "వారు సన్నగా ఉన్నారు, అది అసాధారణము." ఒక జూలూవాడు, సగటు పురుషుడు మూడు వందల పౌండ్ల బరువు ఉంటాడు. కాబట్టి ఇట్లు చెప్పబడినది, "వారు అసాధారణముగా ఉన్నారు. అయితే ఈ అబ్బాయి ఒక క్రైస్తవ కుటుంబములో జన్మించాడు, ఎందుకంటే అతని___మీరు ద్వారములోనికి వెళ్తుండగా, అతని కుడివైపున, ఆ చిన్న గడ్డి గుడిసెలో, క్రీస్తుయొక్క పటము ఒకటి ఉన్నది." మరియు అది ఖచ్చితంగా వాస్తవమైయున్నది. అతని తల్లి మరియు తండ్రి లేచి నిలబడ్డారు. "మరియు అదే అతని పేరు." అతడు అదేయైయున్నాడు, మరియు ప్రతీదీ సరిగ్గా అంతే ఉన్నది. వారు అర్థం చేసుకోలేకపోయారు. నేను వెనక్కి చూశాను మరియు అక్కడ ఒక దర్శనంలో, అతడు ఎంతో నిటారుగా నిలబడియుండటాన్ని, నేను చూశాను. తన జీవితంలో ఎన్నడూ, లేచి నిలబడలేదు, అతడు ఆ విధంగా జన్మించాడు. "ప్రభువైన యేసు అతణ్ణి బాగుచేస్తాడు," అని నేను చెప్పాను.

224 అతడు కనీసం సరియైన మతిస్థిమితములో కూడా లేడు, "ఆ, బా, బా, బా," అని, ఆ విధంగా అనడానికి ప్రయత్నిస్తున్నాడు.

225 మరియు నేను గొలుసును పట్టుకొని, మరియు దానిని ఆ విధంగా కుదిపాను. "కుమారుడా, యేసుక్రీస్తు, నిన్ను బాగుచేస్తాడు. నీ పాదాలపై లేచి నిలబడు," అని నేను అన్నాను. అక్కడే అతడు లేచి నిలబడ్డాడు. అతడు ఆ విధంగా క్రిందికి వెళ్తుండగా, కన్నీళ్ళు కారుతూ, అతని నల్లని పొట్ట మీదుగా క్రిందికి జారాయి. ముప్పై వేలమంది దుప్పటి నల్లజాతీయులు యేసుక్రీస్తుకు వారి హృదయాలను ఇవ్వడాన్ని నేను చూశాను.

226 ఒక కివానీస్ సేవా సంస్థ వద్ద ఉన్నప్పుడు, నేను ఇట్లన్నాను, "ఇప్పుడు, ప్రజలందరితో సహవాసము చేయగలుగుటకు నేను బ్యాప్టిస్టు సంఘమును వదిలిపెట్టినప్పుడు నేను ఒక పరిశుద్ధ-గుండ్రాయిగా మారబోతున్నానని వారు నాతో అన్నారు, 'సరి, నీవు ఒక పరిశుద్ధ-గుండ్రాయిగా మారతావు,' అని వారు అన్నారు, నేను---నా బ్యాప్టిస్టు సహోదరులు కొందరు అట్లన్నారు." నేను ఇట్లన్నాను, "గత నూటయాభై సంవత్సరములుగా మీరు అక్కడికి మిషనరీలను పంపించారు, అయినను నేను వారిని ఏ స్థితిలో కనుగొన్నాను? ఇంకనూ ఆ విగ్రహాలను పట్టుకొనియున్నారు." నేను ఇట్లు చెప్పాను, "కానీ యేసుక్రీస్తు యొక్క పునరుత్థాన శక్తితో, ఒక్కసారిగా ముప్పై వేలమంది క్రీస్తును స్వీకరించారు."

227 ఇప్పుడు స్త్రీలైన మీతో నేను చెప్పగోరుతున్నాను, ఆ స్త్రీలకు ఏమి జరిగినదో మీకు తెలుసా? "సరిగ్గా మీరు నిలబడియున్న స్థలములోనే, పరిశుద్ధాత్మ మిమ్మల్ని నింపుతాడు," అని నేను చెప్పాను. మరియు క్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించడానికి వారు తమ చేతులెత్తి, మరియు వారు అక్కడి నుండి నడచుకుంటూ వెళ్ళినప్పుడు; దిగంబరులుగా ఉన్నారు, ఇప్పుడు, ముందు, ఒక చిన్న గుడ్డపేలిక తప్ప, అసలు ఏమీ లేదు. మరియు వారు అక్కడ నుండి నడుచుకుంటూ వెళ్ళినప్పుడు, వారు పురుషుల మధ్యన ఉన్నారు గనుక, వారు *ఈ* విధంగా తమ చేతులు ముడుచుకున్నారు, వారు క్రీస్తును అంగీకరించిన తర్వాత ఆ విధంగా చేశారు.

228 ఇప్పుడు సహోదరీలారా, మనమెలా ఈ విధంగా ఉండగలుగుతున్నాము, నమ్ముతున్నామని మరియు క్రైస్తవులమని చెప్పుకుంటున్న ఈ దేశములో, మరి ప్రతి సంవత్సరం వారు దుస్తులను ఇంకా కురచగా చేయడమనేది ఎలా జరుగుతుంది? మరి, ఆ వ్యక్తులు క్రీస్తుయొక్క నామమును ఎన్నడూ వినకపోయినా గానీ, ఆయనను తమ హృదయములో స్వీకరించిన వెంటనే ఆ విధంగా చేశారు. లేదు, వారు దిగంబరులుగా ఉన్నారని మీరు వారికి చెప్పలేరు, వారికి అది తెలియదు. అయితే, అక్కడనుండి నడిచి వెళ్ళడానికి, వారు తమనుతాము *ఈ* విధంగా కప్పుకున్నారు. ఆ మరుసటి రోజు, లేదా రెండు రోజుల తర్వాత, వారు ఏదో ఒక విధమైన వస్త్రములను ధరించియుండటాన్ని మీరు చూసియుండేవారు. ఓ, మై!

229 ఎక్కడో ఏదో తప్పున్నది. అది వక్రీకరించబడిన వేదపాండిత్యము యొక్క ఫలితమైయున్నది. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానపు శక్తి, "సేన" అని పిలువబడిన ఆ వ్యక్తికి ఆయన చేసినట్లే ఉన్నది, అతడు స్వస్థచిత్తుడై మరియు బట్టలు ధరించియుండటాన్ని మనము కనుగొంటాము. మరియు ప్రజలను ఆ అమెరికన్ ఇజం లోనికి మరియు ఫ్రెంచ్ ఇజం లోనికి మరియు అన్ని విధములైన లోకపు ఇజం లోనికి మరియు సంఘపు ఇజం లోనికి తరుముతున్నది, వారి మీదనున్న ఒక ఆత్మయేనని నేను నమ్మడం మొదలుపెట్టాను. అయితే ఒక్కసారి వారిని ఆ

యజమానుడి దగ్గరకు రానివ్వండి, మరియు వారు ద్వారమునొద్ద ఆ తట్టుటను అనుభూతి చెందుతారు, వారు వస్త్రములు ధరించినవారై అసలైన స్త్రీ పురుషుల వలె ప్రవర్తిస్తారు, మరియు వారు తిరిగి-జన్మించిన క్రైస్తవులవుతారు. ఆమేన్. అవును.

230 ఇప్పుడు నేను ముగింపుకు వచ్చాను, ఇరువై నిమిషాలు తక్కువ పన్నెండు అవుతున్నది, కేవలం——కేవలం కొద్ది నిమిషాలు మాట్లాడుతాను, కొన్నిటిని దాటవేస్తాను. ఒక్క క్షణం, కొన్ని లేఖనాలు ఉన్నాయి, నేను మరొక తలుపు తెరవగోరుతున్నాను. అది పర్వాలేదా?

231 దాని ప్రక్కన, ఇంకొక ద్వారము, విశ్వాసమైయున్నది. చూడండి, మీ వ్యక్తిగత జీవితము-‐-గర్వమనే ద్వారము, మీ వ్యక్తిగత జీవితము, ఇప్పుడు మనం విశ్వాసాన్ని తెరుద్దాం. ఆ ద్వారములు చాలా ఉన్నాయి, చూడండి, కానీ మనము విశ్వాసములోనికి వెళ్దాము.

232 మీకు తెలుసా, కొంతకాలం క్రితం నేను ఒక ఆసుపత్రిలో ఉన్నాను మరియు ఒక స్త్రీకి ఆపరేషన్ జరుగుతున్నది. ఆమె నన్ను పిలిచి, “బ్రెన్హామ్ సహోదరుడా, నేను భక్తివిడిచి దారితప్పాను. నీవు నా కొరకు ప్రార్థన చేస్తావా?” అని అడిగినది.

233 నేను ఇట్లన్నాను, “చేస్తాను, అమ్మా, నేను సంతోషంగా ప్రార్థిస్తాను.” నేను ఇట్లన్నాను, “నీవు భక్తివిడిచి దారితప్పావా?”

“అవును.”

234 నేను ఇట్లన్నాను, “ఇప్పుడు మనము ఒక్క నిమిషం ఆగుదాము. లేఖనాలను చదివి మీకు వినిపించనివ్వండి.”

235 అక్కడ ఒక పడక మీద ఒక స్త్రీ పడుకొనియున్నది, నా వైపు, చాలా వింతగా చూసింది; ఆమె, మరియు సుమారు ఇరవై సంవత్సరాల వయస్సు గల, ఆమె కుమారుడు ఉన్నారు, ఒక సాధారణ రిక్కీయైయున్నాడు, మరియు అక్కడ నిలబడి నా వైపు అలా చూస్తూ ఉన్నాడు.

236 మరియు నేను ఇట్లన్నాను, “అవును, అమ్మా,” అని నేను అన్నాను, నేను ఆమెకు లేఖనాలను చదివి వినిపించాను, “మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను, అవి హిమమువలె తెల్లబడును. అవి కెంపువలె ఎఱ్ఱనివైనను, అవి గొర్రెబొచ్చువలె తెల్లనివగును.” మరియు నేను దానిని చదివి ఆమెకు వినిపించినప్పుడు, నేను ఇట్లు చెప్పాను, “నీవు తప్పిపోయినట్లైతే, చూడు, నువ్వే దేవుని నుండి దూరంగా వెళ్ళావు, కానీ దేవుడు ఎన్నడూ నీ నుండి దూరముగా వెళ్ళలేదు, లేదంటే నీవు నన్ను పిలిపించేదానివి కాదు.” ఆమె ఏడ్వడం మొదలుపెట్టింది. నేను ఇట్లన్నాను, “మనము ప్రార్థించుకుందాము.”

237 ప్రక్క మంచంలో ఉన్న ఆ స్త్రీ, ఇట్లన్నది, “ఒక్క నిమిషం ఆగండి! అలాగే ఒక్క నిమిషం ఆగండి!”

నేను ఇట్లన్నాను, “ఏమిటి, అమ్మా?”

ఆమె ఇట్లన్నది, “ఆ తెరను మూసివేయండి!”

మరియు నేను ఇట్లన్నాను, “నీవు ఒక క్రైస్తవురాలివి కాదా?”

అందుకామె ఇట్లన్నది, “మేము మెథడిస్టులము!”

238 నేను ఇట్లన్నాను, “సరే, దానివలన ఇబ్బందేమిటి?” చూడండి, అది మీరు ఒక పందుల దొడ్డిలో ఉండి, మీరు ఒక గాడిదపిల్లయని చెప్పినట్లే ఉంటుంది, చూడండి. నేను ఇట్లన్నాను, “అసలు అది విషయమే కాదు.” చూశారా?

239 అయితే, మీరు చూడండి, అది అక్కడనుండే వచ్చింది, ఆ స్వ-నీతిపరులమని భావించే ధోరణి. “అది మా విశ్వాసానికి వ్యతిరేకమైనది!” నేను చెప్పాను...“మా సంఘములో దైవిక స్వస్థతను, లేదా అటువంటివాటిని మేము కోరడంలేదు.” చూడండి, నా భావమేమిటో గ్రహిస్తున్నారా? చూడండి, వారు దానిని ఆ ద్వారము లోపలికి రానివ్వరు. “అది మా విశ్వాసానికి వ్యతిరేకమైనది.”

240 ఒకే ఒక్క విశ్వాసము ఉన్నది. “విశ్వాసము ఒక్కటే, ప్రభువు ఒక్కడే, బాప్తిస్మము ఒక్కటే.” ఆ విశ్వాసము!

నా విశ్వాసము నీ వైపు చూస్తున్నది,
ఓ కల్వరి గొఱ్ఱెపిల్లా,
దైవిక రక్షకుడా;
నేను ప్రార్థిస్తుండగా ఇప్పుడు నా మొరను ఆలకించుము,
నా అవిశ్వాసమంతటినీ తీసివేయుము.

241 పాపము! పాపము, ఒకే ఒక్క పాపము ఉన్నది, అది అవిశ్వాసమైయున్నది. త్రాగే ఒక వ్యక్తి పాపి కాదు. చూడండి, అది——అది——అది, చూడండి, అది పాపము కాదు. త్రాగడం ఒక——ఒక పాపము కాదు. వ్యభిచరించడం పాపము కాదు. అబద్ధములాడటం, దొంగిలించడం, అది పాపము కాదు. అవి అవిశ్వాసముయొక్క గుణలక్షణములైయున్నవి. మీరు ఒక విశ్వాసియైతే, మీరు వాటిని చేయరు, చూడండి.

242 రెండే రెండు ఉన్నాయి, మీరు ఒక అవిశ్వాసియైయుంటారు లేదా ఒక విశ్వాసియైయుంటారు, చూడండి, ఏదో ఒకటైయుంటారు. మీరు ఈ కార్యములన్నిటినీ చేస్తూ మరియు మతపరమైన క్రమములను పాటించేది; మీరు ఒక అవిశ్వాసి గనుకనేయైయున్నది; మీరు ఒక విశ్వాసియైతే, మీరు వాక్యమునే నమ్ముతారు, ఎందుకంటే క్రీస్తే వాక్యమైయున్నాడు. చూశారా? మరియు కాబట్టి మీరు ఒక ఆచారమును, లేదా బైబిలుకు జతచేయబడిన ఏదో సిద్ధాంతమును, లేదా మరిదేనినో, మరియు సంఘశాఖలు కల్పించిన వేటినో నమ్ముచున్నందుకు మీరు కేవలం ఒక అవిశ్వాసియైయున్నారు. కానీ ఒక నిజమైన విశ్వాసి సరిగ్గా ఆ వాక్యముతో నిలిచియుంటాడు. మరియు దేవుడు సరిగ్గా ఆ వాక్యముగుండా పనిచేస్తాడు, మనము జీవిస్తున్న ఈ తరములో, దానిని నెరవేర్చడానికి నేరుగా దానిగుండా పనిచేస్తాడు.

243 మరియు ఇప్పుడు గమనించండి, మరియు మీరు ఇట్లంటారు, “ఓ, నేను...సహోదరుడా బ్రెన్హామ్, ప్రభువు...” మంచిది, అది పర్వాలేదు, సున్నతిపొందని అనేకమంది ఫిలిష్తీయులు కూడా, ఒకసారి వెళ్ళారు. మరియు ఒక గుంపు ఐగుప్తీయులు ఎర్ర సముద్రముగుండా మోషేను వెంబడించడానికి ప్రయత్నించారు, కానీ చివరకు అది...“యన్నేయెంబ్రేలు మోషేను ఎదిరించినట్లే, మంచిది, దానినే మనము అంత్యదినములో కనుగొంటాము,” అని బైబిలు చెప్పినది.

244 ఇప్పుడు కేవలం ఇంకొంచెం ముందుకు వెళ్దాము. యేసు ఇక్కడ ఇట్లు చెప్పాడు, ఈ—ఈ కాలములో, "'నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసుకొనియున్నాను,' అని నీవు చెప్పుచున్నావు గనుక." ఈనాడు మనం ఏ విధంగా ఉన్నామో చూడండి, ఎన్నడూ లేనటువంటి ధనవృద్ధిగల సంఘము! మరియు, మంచిది, పెంతెకొస్తువారైన మీరు, మీ తండ్రులు మరియు తల్లులు చేసినట్లే, ఆ వీధి మూలన ఒక ఖంజెరను పట్టుకొని ఉండియుంటే, మీరు ఎంతో మెరుగుగా ఉండేవారని మీకు తెలుసా? అయితే ఇప్పుడు ఆ మిగతావారికంటే మీరు మెరుగైన సంఘాలను కలిగియున్నారు, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదిగే సంఘాలను కలిగియున్నారు; కానీ ఇదివరకు మన మధ్యన ఉన్న ఆ దేవుని ఆత్మ ఏది? మీరు అసలైనదానిని వదిలేశారు. "'నేను ధనవంతుడనని,' నీవు చెప్పుచున్నావు గనుక."

245 గుర్తుంచుకోండి, ఇది మాట్లాడేది పెంతెకొస్తువారితోయైయున్నది, ఎందుకంటే పెంతెకొస్తు కాలమే చివరి కాలమైయున్నది. చూడండి, మనము కలిగియున్న ఈ ఉజ్జీవమంతా, మరి ఇక వేరే ఏ సంఘసంస్థ మొదలవ్వడంలేదు. ఏదీ మొదలవ్వదు. ఇది అంతమైయున్నది. గోధుమ ఇప్పుడు పరిపక్వము చెందియున్నది. అది ఆకులగుండా, మరియు కాండముగుండా, మరియు పొట్టుగుండా వచ్చినది, మరియు ఇప్పుడు అది గోధుమలోనికి వచ్చినది. చూడండి, ఇక ఏమీ ఉండదు. వారు ఒక చిన్న కడవరి వర్షపు సిద్ధాంతమును మొదలుపెట్టారు, కానీ అది సరిగ్గా అట్లే కూలిపోయినది; మరేదైనా గానీ కూలిపోతుంది. అవి...ఇది గోధుమ వచ్చుటయైయున్నది. గమనించండి.

246 "మరియు నీవు, 'నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసుకొనియున్నాను, నాకేదియు కొదువ లేదు' అని చెప్పుకొనుచు, నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలినవాడవును, గ్రుడ్డివాడవును, దిగంబరియునై, దానిని ఎరుగకయున్నావు గనుక; నేను నీకు బుద్ధిచెప్పుచున్నాను..." ఓ, మై! "నేను నీ ద్వారమును తట్టుచున్నాను." [సహోదరుడు బ్రెన్హామ్ గారు దేనినో తట్టుచున్నారు—సంపా.] "లవొదికయా, నేను నీ ద్వారమును తట్టుచున్నాను, నా దగ్గరకు వచ్చి, మరియు—మరియు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును; నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు, తెల్లని వస్త్రములను కొనుక్కోమని నీకు బుద్ధి చెప్పుచున్నాను."

247 వీటిని తీసివేసి, మీరు ధరించుకోవలసిన విధంగా ధరించుకోండి, చూడండి, క్రీస్తుయొక్క నీతిని, వాక్యములను ధరించుకోండి. నా నీతి కాదు; ఆయనయొక్క నీతి!

248 "మరియు అలాగే నీవు వచ్చి, నీకు దృష్టికలుగునట్లు, నీ కన్నులను అభిషేకించుటకు, కాటుకను తీసుకోమని నీకు బుద్ధి చెప్పుచున్నాను. కాటుక!"

249 నేను ఒక కెంటకీవాడను. నేను దిగువున ఆ కొండలలో జన్మించాను, మరియు మాకు పైన అటకలో ఒక చిన్న స్థలము ఉండేది. మరియు పిల్లలమైన మేము ఒక కర్ర నిచ్చెనను అక్కడ పెట్టాము, ప్రతి రాత్రి మేము దాని మీదనుండి పైకి ఎక్కేవారము. మరియు మేమక్కడ పడుకునేవారము. మంచు కురిసినప్పుడు వారు మా మీదుగా ఒక తర్పాలిన్ ను కప్పేవారు. మంచిది, పాత చెక్క పెంకులనుండి, ఆ నక్షత్రాలు కనబడేవి...

250 చెక్క పెంకులు అంటే ఏమిటో ఎంతమందికి తెలుసు? మంచిది, సహోదరుడా, నేను అసలు ఎందుకని నా డంగరీలను ధరించలేదు? నాకు ఇంటివద్ద ఉన్నట్లే అనిపిస్తుంది, చూడండి. మంచిది, ఆ పాత చెక్క పెంకులు!

251 గడ్డిపరుపు అంటే ఏమిటో ఎంతమందికి తెలుసు? ఇప్పుడు మీకు ఇవన్నీ తెలుసా! వాటి గురించి నాకు మాత్రమే తెలుసని నేను అనుకున్నాను. మంచిది, నేను ఇప్పుడు సరిగ్గా ఇంటివద్దనే ఉన్నానని అనుకుంటున్నాను. అది మంచిది. మరియు కొన్ని సంవత్సరాల క్రితము వరకు కూడా నాకు వేరే ఏవీ తెలియదు.

252 ఒక పాత లాంతరు అంటే ఏమిటో ఎంతమందికి తెలుసు, ఆ గాజుతో ఉండేది, తెలుసా? దాని ప్రక్క భాగములలో పెద్ద చంద్రుని బొమ్మ, మరియు గుడ్లగూబ బొమ్మ ఉండేవి. ఇంట్లో అందరికంటే చిన్న చెయ్యిగల చిన్నవారితో, వారు ఆ పాత మజ్జిగ చిలికే పాత్రను కడిగించేవారు, మీకు తెలుసు కదా. నేను ఒక చిలికే కర్రను తీసుకునేవాణ్ణి, మరియు అది నా మీదంతా చిందిపడేది; కాబట్టి అది చిందిపడకుండా ఉండేటట్లు, నేను ఆ లాంతరు గాజును తీసుకొని దానిని దీని మీద బోర్లించేవాడిని. అవును, అలాగే చేసేవాణ్ణి.

253 ఇప్పుడు, మా తాతయ్య ఉచ్చులు వేసి జంతువులను పట్టేవాడు. మా అమ్మమ్మ ఆదివాసుల నివాసానికి కేటాయించబడిన ప్రాంతమునకు చెందినది. అక్కడ కెంటకీ మరియు టెనెస్సీలో చెరుకీ ఆదివాసి ప్రాంతానికి చెందిన ఒక ఇండియన్ అమ్మాయిని అతడు వివాహము చేసుకున్నాడు, ఆ చెరుకీ లోయ ఎక్కడో, మీకు తెలుసు కదా. మరియు, వారు, అతడు——అతడు అన్నివేళలా, వేటాడుతూ మరియు ఉచ్చులు వేసి జంతువులను పడుతుండేవాడు, అతడు ఆ——ఆ విధంగానే తన జీవనమును కొనసాగించాడు.

254 మరియు పిల్లలమైన మేము పైన అక్కడ పడుకునేవారము, ఇంకేంటీ, కొన్నిసార్లు వాతావరణం చాలా చల్లగా అయిపోయేది. మరియు సందులగుండా ఆ గాలులు వీచేవి, మా కళ్ళు చాలా చల్లగా అయిపోయేవి, మరియు——మరియు రాత్రివేళ మా కళ్ళు అతుక్కొని మూసుకొనిపోయేవి, మీకు తెలుసు కదా. అమ్మ దానిని "కంటిపుసులు" అని పిలిచేది. అది ఏమిటో నాకు——నాకు తెలియదు, కానీ ఒకలాంటి చల్లదనం మన కంట్లోకి వస్తుంది, మరియు అది చల్లగా అయిపోతుంది. మరియు ఆమె, "మీ కళ్ళలో పసులు తోడాయి" అని చెప్పేది, ఎందుకంటే, మీకు తెలుసు కదా, రాత్రివేళ, దానిగుండా, అనగా ఆ సందులగుండా గాలులు వీచి, లోపలికి ప్రవేశించడం వలనైయున్నది. మా కన్నులు ఉబ్బి మూసుకుపోయేవి.

255 మరియు ఉదయమున, అమ్మ బిస్కెట్లు సిద్ధం చేశాక, ఆ నిచ్చెన దగ్గరికి వచ్చేది. ఆమె బల్ల మీద బెల్లం పాకం పెట్టియుంచేది. మరియు ఆమె ఇట్లనేది, "బిల్లీ!"

నేను ఇట్లనేవాణ్ణి, "చెప్పు, అమ్మా?"

"నువ్వు మరియు ఎడ్వర్డ్ క్రిందికి రండి."

256 "అమ్మా, నాకు కనబడటంలేదు!" నేను నా తమ్ముడిని పిలిచేవాణ్ణి, మేము అతణ్ణి "హంపీ," అని పిలిచేవారము. నేను ఇట్లు చెప్పాను, "అతనికి కూడా, కనబడటంలేదు. చూడు, మా కన్నుల్లో పుసులు ఉన్నాయి."

ఆమె ఇట్లనేది, "సరే, ఒక్క నిమిషం."

257 మరియు తాతయ్య, అతడు కూన్ జంతువును పట్టుకున్నప్పుడు...ఒక రకూన్ జంతువు అంటే ఎంతమందికి తెలుసు? అదే కదా, మరియు ఆమె... అతడు ఒక కూన్ జంతువును పట్టుకునేవాడు, అతడు దానిలోని క్రొవ్వును తీసి మరియు దానిని ఒక గిన్నెలో పెట్టేవాడు. మరియు ఆ కూన్ జంతువుయొక్క క్రొవ్వునూనెయే మా కుటుంబములో సమస్త రోగముల-నివారణైయున్నది. తీవ్రంగా జలుబు చేస్తే, దానిమీద టర్పెంటైన్ నూనెను మరియు కిరోసిన్ ను వేసి, దానిని మాకు ఇచ్చేవారు. గొంతు నొప్పి వస్తే మేము దానిని మ్రింగేవారము. పిదప ఆమె ఆ కూన్ జంతువుయొక్క క్రొవ్వును వేడిచేసి, వచ్చి మా కళ్ళమీద దానిని రుద్దేది, మరియు మా కళ్ళు తెరచుకునేవి. చూడండి, కూన్ జంతువుయొక్క క్రొవ్వునూనె దానిని చేసినది. చూశారా?

258 ఇప్పుడు, సహోదరుడా, సహోదరి, సంఘములో, మనము ఒక చల్లని వాతావరణముగుండా వెళ్ళాము, అది నిజము, మతపరమైన చల్లని గాలులు లోపలికి వచ్చాయి, అందరికీ జలుబుచేసినది. అనేకమందికి కళ్ళు మూసుకొనిపోయాయి, మరియు ఇక్కడ, ఒక పెద్ద ప్రపంచ సంఘసమైఖ్య ఏర్పడుతున్నది, మీలో ప్రతీ ఒక్కరిని అది దానిలో చేరడానికి బలవంతపెట్టబోవుచున్నది. వారు వాక్యము నుండి దూరముగా వెళ్ళిపోతున్నారు, మన స్వంత గుంపులు వెళ్ళిపోతున్నాయి. నేను ఒక వర్తమానమునకు బద్ధుడనైయున్నాను; భిన్నంగా ఉండటానికి కాదు గానీ, ప్రేమను బట్టియైయున్నది. ప్రేమ సరిచేస్తుంది. తిరిగి రండి! దానికి దూరంగా ఉండండి! సేవక సహోదరులైన మీరు, మీ గుంపులు ఏమి చేస్తాయన్నది నేను లెక్కచేయను, దానికి దూరంగా ఉండండి! దానికి వెలుపల ఉండండి! అది మృగముయొక్క ముద్రయైయున్నది, దానికి దూరంగా ఉండండి! చూడండి, యేసు ఈ లవొదికయ కాలములో తట్టుచున్నాడు. వారు ఆయనను ఎక్కడ బయట ఉంచారో చూస్తున్నారా? సంఘసంస్థలు మరియు ప్రజల గుంపులు కాదు గానీ, ఆయన వ్యక్తుల దగ్గరకు రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన *ఇక్కడ* ఒకరిని, మరియు *అక్కడ* ఒకరిని, మరియు *అక్కడ* ఒకరిని పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాడు, ప్రయత్నిస్తూ ఉన్నాడు. "నేను ప్రేమించువారందరినీ, నేను శిక్షించుచున్నాను."

259 ఇక్కడ ఒక చిన్న సహోదరునికి దర్శనం వచ్చినట్లే ఉన్నది, మరి అతనికి దర్శనం వచ్చిందని అతడు చెప్పాడు. మరియు ఇట్లు చెప్పాడు, "నీవు పొందుకున్న ఇదే వెలుగు, నీ మరణానికి కూడా, కారణమౌతుంది." చూశారా?

260 "నేను ప్రేమించువారందరిని, నేను శిక్షించుచున్నాను గనుక, ఆసక్తి కలిగి, తిరిగి రండి. నేను ద్వారము నొద్ద నిలబడి, తట్టుచున్నాను." ఇప్పుడు, చూడండి, ఈ విషయంలో కూన్ జంతువుయొక్క క్రొవ్వు ఏ మేలు చేయదు.

కానీ రక్తముతో నిండియున్న ఒక ఊటయున్నది,
అది ఇమ్మానుయేలు రక్తనాళముల నుండి తీయబడినది,
అక్కడ ఆ ప్రవాహములోనికి పాపులు ముంచబడినప్పుడు,
వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకుంటారు.

తన దినములో ఆ ఊటను చూడటానికి
మరణమవుతున్న ఆ దొంగ సంతోషించాడు;

నేను కూడా అతనియంత నీచుడనైయుండగా, దానిలో
మునుగుతాను,

261 ఆయన తన కాటుకతో, నా కన్నులను తెరిచాడు. ఆయన ఆత్మ దిగివచ్చి మరియు బైబిలు గ్రంథమును వెచ్చబరచినది, ఆయన కాటుకతోయైయున్నది. నేను దానిని చూడలేని స్థితిలో ఉన్నాను. నేను కేవలం ఒక స్థానిక, బ్యాప్టిస్టు బోధకుడనైయున్నాను. కానీ ఒక రోజు ఆయన తన ఆత్మను క్రిందకు పంపించాడు, ఆయన కూన్ జంతువుయొక్క క్రొవ్వును వేడి చేయలేదు గానీ, ఆయన పరిశుద్ధాత్మను మరియు అగ్నిని పంపించాడు! కొంచెం కాటుక నా బైబిళ్ళకు——నా బైబిలుకు రుద్దబడినది. . .మరప్పుడు నేను నా కన్నులతో చూడగలిగాను, నా భావమేమిటంటే నేను నా బైబిలును చూడగలుగునట్లు అది నా కన్నులకు రుద్దబడినది. మరియు నేను, "ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడు అనేదానిని చూశాను. ప్రతి మనుష్యుని మాట అబద్ధము, నా మాటయే సత్యము. నేను ద్వారమునొద్ద నిలబడి, తట్టుచున్నాను."

262 మరొక చిన్న కథ. మనకు సమయముందా? అవును, అవును, అలాగైతే నేను కొనసాగిస్తాను, చూడండి.

263 దిగువున దక్షిణాన ఒక నల్లజాతీయుడు ఉండేవాడు. మరియు, అతని సంఘకాపరి, నాకు అతడు తెలుసు, ఒక మంచి వ్యక్తియైయున్నాడు. మేము ఇతణ్ణి గేబ్ అని పిలిచేవారము. మరి ఇతని పేరు గాబ్రియేలు, మేము ఇతణ్ణి కేవలం గేబ్ అని పిలిచేవారము. ఇతడు ఎల్లప్పుడూ. . .సంఘకాపరి మరియు నేను, మేము——మేము కలిసి, ఎక్కువగా వేటకు వెళ్ళాము. అతడు ఒక నల్లజాతి సహోదరుడైయున్నాడు, మరియు మేము వేటకు వెళ్ళాము. మరియు కావున నాకు తెలిసిన ఎవరికంటెను గేబ్ కు వేటాడటమంటే చాలా ఇష్టం, కానీ అతనికి గురిపెట్టి కాల్చడం రాదు. కాబట్టి, ఒక రోజు అతని సంఘకాపరి మరియు అతడు వేటకు వెళ్ళారు.

264 మరియు మేమెన్నడూ గేబ్ ని సంఘానికి వచ్చేలా చేయలేకపోయాము. అతడు అస్సలు రాడు. అతడు సంఘానికి రాడు. అతడు ఇట్లన్నాడు, "ఆహ్, వేషధారులు ఉన్న ఆ చోటుకి నేను వెళ్ళను."

265 నేను ఇట్లన్నాను, "కానీ, గేబ్, నీవు బయట ఉన్నంతకాలం, వారే నీ కంటే మెరుగైనవారవుతారు. నీవు వారి సాకుతో వారి వెనుక దాగుకుంటున్నావు, చూడు." నేను ఇట్లన్నాను, "నీవు వారి వెనుక దాగుకుంటున్నావు. వారి కంటే నీవు అల్పుడిగా ఉంటున్నావు; వారు కనీసం అక్కడికి వెళ్ళి ఒక ప్రయత్నమైనా చేస్తున్నారు, చూడు."

266 మరియు కాబట్టి అతడు ఇట్లన్నాడు, "మిస్టర్. బిల్, మీరంటే నాకు——నాకు——నాకు——నాకు——నాకు చాలా గౌరవం. కానీ," ఇట్లన్నాడు, "నాకు——నాకు——నాకు——నాకు ఆ జోన్స్ అక్కడికి వెళ్తాడని నాకు తెలుసు, మరియు అతడు పనికిమాలినవాడు; అతడు జూదమాడతాడు, మరియు అటువంటివన్నీ చేస్తాడు."

267 నేను ఇట్లన్నాను, "అది సరే, గేబ్. చూడు, అది సరే. కానీ, గుర్తుంచుకో, జోన్స్ దానికి జవాబు చెప్పవలసియున్నాడు; నీవు కాదు, నీవు చూడు. నీవు గనుక

వెళ్ళినట్లైతే..." నేను ఇట్లన్నాను, "నీకు ఒక మంచి సంఘకాపరి ఉన్నాడు."

268 అతడిట్లన్నాడు, "ఓ, పాస్టర్ జోన్స్ ఊరిలోనే అత్యంత మంచి వ్యక్తియైయున్నాడు!"

269 నేను ఇట్లన్నాను, "నీవు అంతకుమించి చూడలేకపోతే, నీవు అతడినే నీ ఉదాహరణగా తీసుకో. అతడినే నీకు మాదిరిగా ఉండనిమ్ము."

270 కాబట్టి ఒక రోజు సహోదరుడు జోన్స్ ఇట్లు చెప్పాడు, ఆ గేబ్ ని వేటకు తీసుకెళ్ళాడు, మరియు ఇట్లు చెప్పాడు, "ఆ రోజు, మాకు అసలు మోయలేనంతగా, కుందేళ్ళు మరియు పక్షులు దొరికాయి." మరియు ఇట్లు చెప్పాడు, "సాయంత్రము తిరిగి వస్తున్నాము." ఇట్లన్నాడు, "గేబ్ నా వెనుక నడుస్తున్నాడు, మరియు నీకు తెలుసు కదా, వాటన్నిటినీ ఆ విధంగా మోస్తున్నాడు." మరియు అతని భార్య ఒక నిజమైన, నమ్మకమైన క్రైస్తవురాలైయున్నది. ఆమె అక్కడే ఒక స్థానమును కలిగియున్నది, పరిశుద్ధాత్మతో నింపబడిన ఒక స్త్రీయైయున్నది, మరియు ఆమె ఎల్లప్పుడూ తన విధినిర్వహణలో ఉన్నది. కాబట్టి అతడు...మీకు తెలుసా, గేబ్ వెనుక నడుచుకుంటూ వస్తున్నాడు. మరియు పాస్టర్ జోన్స్ తాను వెనుకకు తిరిగి చూశాడని చెప్పాడు, అతడు దీనిని చూశాడట, "గేబ్ ఆ విధంగా, మళ్ళీ మళ్ళీ తన భుజము మీదుగా వెనుకకు చూస్తూ ఉన్నాడు. సూర్యుడు అస్తమిస్తున్నాడు," ఇట్లు చెప్పాడు, "పొద్దుగ్రుంకుతున్నది, వాతావరణం చల్లబడుతున్నది." ఇట్లన్నాడు, "కొంతసేపటి తర్వాత," అతడు అలాగే నడుస్తూ ఉన్నాడని చెప్పాడు, ఇంకా ఇట్లు చెప్పాడు, "గేబ్ దగ్గరకు వచ్చాడు. అతడు తన తుపాకీ గొట్టానికి మొత్తం కుందేళ్ళను మరియు పక్షులను, మరియు వాటన్నిటినీ తగిలించాడు." ఇట్లు చెప్పాడు, "అతడు పాస్టరును భుజం మీద తట్టి, 'పాస్టరు గారు?' అని పిలిచాడట."

అందుకతడు వెనుకకు తిరిగి, ఇట్లన్నాడట, "హా, గేబ్, విషయం ఏంటి?"

271 అయితే అతడు చూశాడు, మరియు అతని నల్లని బుగ్గల మీదుగా పెద్ద పెద్ద కన్నీళ్ళు కారుతున్నాయి, మరి అతని గెడ్డం తెల్లబడుచున్నది. అతడు ఇట్లన్నాడు, "పాస్టరు గారు, ఇక్కడున్న ఈ ఒడ్డున, దాదాపు ఒక అర్ధగంట నుండి నేను నడుస్తున్నాను." ఇట్లన్నాడు, "ఆ సూర్యుడు అస్తమించడాన్ని నేను గమనిస్తూ ఉన్నాను." ఇట్లన్నాడు, "నీకు తెలుసా, నాయొక్క ఈ మీసం తెల్లబారినది, మరియు నా తలవెంట్రుకలు తెల్లబడుచున్నవి," ఇట్లన్నాడు, "నీకు తెలుసా, పాస్టరు గారు, నా సూర్యుడు కూడా అస్తమిస్తున్నాడు."

272 అందుకితడు ఇట్లన్నాడు, "గేబ్, అది నిజమే." మరియు అతడు ఆగి వెనుకకు తిరిగి, ఇట్లన్నాడు, "అసలు నీ సమస్య ఏమిటి?"

273 అందుకతడు ఇట్లు చెప్పాడు, "నా సూర్యుడు కూడా, అస్తమిస్తున్నాడు." అతడు ఇట్లన్నాడు, "ఏమిటో నీకు తెలుసా?" ఇంకా ఇట్లన్నాడు, "నేను ఆ వెనుక నడుస్తుండగా," ఇట్లన్నాడు, "నేను ఆలోచించాను." అతడు ఇట్లన్నాడు, "నీకు తెలుసా," ఇట్లన్నాడు, "ప్రభువు నన్ను తప్పకుండా ప్రేమిస్తున్నట్లున్నది."

అందుకితడు ఇట్లన్నాడు, "నిశ్చయంగా, గేబ్, ఆయన ప్రేమిస్తున్నాడు."

274 ఇట్లన్నాడు, "నీకు తెలుసు కదా, నాకు గురి పెట్టి కాల్చడం అస్సలు రాదు." ఇట్లన్నాడు, "నేను అసలు దేనినీ పేల్చలేను, కానీ," ఇట్లన్నాడు, "ఇంటివద్ద మాకు——మాకు ఈ మాంసము నిజంగా అవసరమున్నది." మరియు ఇట్లన్నాడు,

"ఆయన నాకు ఇచ్చిన ఈ పెద్ద బలిసిన జంతువులను చూడు, ఈ పక్షులను మరియు కుందేళ్ళను చూడు." అతడింకా ఇట్లన్నాడు, "వచ్చే వారం కూడా మేము పోషించబడటానికి సరిపడేంత ఆహారం నాకు దొరికినది." ఇట్లన్నాడు, "తప్పకుండా ఆయన నన్ను ప్రేమించియుంటాడు, ఎందుకంటే నీకు తెలుసు కదా, నేను అసలు దేనినీ కొట్టలేను." ఇంకా ఇట్లన్నాడు, "నేను దానిని కొట్టలేను, కానీ ఆయన నాకు అసలు ఏమి ఇచ్చాడో చూడు." పిదప ఇట్లన్నాడు, "ఆయన తప్పకుండా నన్ను ప్రేమించియుంటాడు, లేదంటే ఆయన నాకు దీనిని ఇచ్చియుండేవాడు కాదు."

అందుకితడు, "అది నిజము," అని అన్నాడు.

275 మరియు అతడు ఇట్లన్నాడు, "సరి, ఆ దిగువున ఉన్నప్పుడు, నా ద్వారము నొద్ద నాకు వింతైన ఒక చిన్న తట్టుట వినిపించినది. ఆయన నన్ను వెనుకకు తిరగమని చెప్పి, 'గేబ్, నీ సూర్యుడు కూడా అస్తమిస్తున్నాడు,' అని చెప్పాడు." అతడింకా ఇట్లన్నాడు, "పాస్టరు గారు, పాస్టరు గారు, నేను ఏమి చేశానో మీకు తెలుసా?" ఇట్లన్నాడు, "నేను ఆయనకు ఒక ప్రమాణము చేశాను."

276 అప్పుడితడు ఇట్లన్నాడు, "గేబ్, నేను నిన్ను ఒకటి అడగాలనుకుంటున్నాను." ఇట్లన్నాడు, "నేను ప్రసంగించిన ఏ వర్తమానము నీకు అటువంటి అనుభూతిని కలిగించినది?" అతడు ఇట్లు చెప్పాడు, పాస్టరు గారు, లేదా ఇతడే ఇట్లన్నాడట, "ఇప్పుడు ఒక్క నిమిషం ఆగు," ఇట్లన్నాడు, "గాయక బృందము పాడిన ఏ—ఏ—ఏ పాటవలన కలిగినది?"

277 అప్పుడతడు ఇట్లు చెప్పాడు, "ఓ, పాస్టరు గారు, దిగువున సంఘము వద్ద ఆ పాడటాన్ని నేను నిశ్చయంగా ఇష్టపడతాను." అతడు ఇట్లన్నాడు, "నీవు ప్రసంగించే ప్రతీ వర్తమానము నాకు ఇష్టమే, ఎందుకంటే అది నేరుగా ఆ మంచి గ్రంథమునుండి వస్తుంది, మరియు అది సత్యమని నాకు తెలుసు. కానీ," ఇట్లన్నాడు, "దాన్ని చేసింది అది కాదు." ఇట్లు చెప్పాడు, "ఆయన తట్టాడంతే, మరియు నేను ఇక్కడ చూశాను, మరియు ఆయన నా పట్ల ఎంత మంచిగా ఉన్నాడో చూశాను, ఆయన నాకు ఏమి ఇచ్చాడో చూశాను." అతడు ఇట్లు చెప్పాడు, "ఆదివారము ఉదయము, నీవు నిలబడిన చోట సరిగ్గా నీ ముందుకు నేను వస్తాను." అతడు ఇట్లన్నాడు, "నేను నీకు నా కుడి చెయ్యిని ఇవ్వబోతున్నాను," ఇంకా ఇట్లు చెప్పాడు, "ఎందుకంటే సరిగ్గా దిగువున అక్కడున్న ఆ కొండ వద్దనే, నేను నా హృదయమును ప్రభువుకు ఇచ్చేశాను." అతడు ఇట్లన్నాడు, "నేను బాప్తిస్మము తీసుకోబోతున్నాను, మరియు సరిగ్గా నా భార్య ప్రక్కనే నా స్థానమును తీసుకోబోతున్నాను. మరియు ప్రభువు నన్ను ఇంకా పైకి పిలిచేవరకు నేను అక్కడే ఉండబోతున్నాను." చూడండి, అతడు కేవలం చుట్టూ చూసి మరియు దేవుడు అతనిపట్ల ఎంత మంచిగా ఉన్నాడో చూశాడు.

278 నేను ఒక మిషనరీయైయున్నాను. నా కన్నులగుండా మీరు చూడగలిగి, మరియు ఒక ఇండియా ప్రాంతమును చూడగలిగితే తెలుస్తుంది, ఆకలితో ఉన్న ఆ ప్రజలు, వీధులలో ఆకలితో అలమటిస్తున్న తల్లులు, మరి తమ చిన్న పిల్లలు ఆకలితో, కనీసం ఏడ్వలేనంత బలహీనంగా ఉన్నారు, మరియు ఈ రోజు మనము ఇక్కడ ఏమి కలిగియున్నామో ఒకసారి ఆలోచించండి. మీరు ఎటువంటి కార్లలో వస్తున్నారో చూడండి. మీరు ఎటువంటి బట్టలు వేసుకుంటున్నారో చూడండి.

మీరు ఎంత ఐశ్వర్యవంతులో చూడండి. స్నేహితుడా, ఎక్కడో ఆ చిన్న తట్టుటను మీరు అనుభూతిచెందడంలేదా?

మనం ప్రార్థించుకుందాము.

279 మన తలలు, మరియు మన హృదయములు వంచుకొనియుందాము, మరి ఇప్పుడు నిమిషములు గడిచిపోతున్నాయి, మిట్టమధ్యాహ్నముకు దాదాపు ఏడు నిమిషములు ఉన్నాయి. నా సహోదరుడా, సహోదరీ, అర్ధరాత్రికి మూడు నిమిషాలకంటే తక్కువ సమయమే ఉన్నదని విజ్ఞానశాస్త్రం మనకు చెప్తున్నది. ఇప్పుడు మీరు కేవలం అంతటా చూసి, మరియు కేవలం ఒక్క నిమిషం ఆలోచిస్తే చాలు. మీ చిన్న పిల్లలు అక్కడ మీ ప్రక్కన కూర్చొనియున్నారు. అయితే కండరాలు బిగుసుకుపోయిన ఇతర చిన్నపిల్లలు ఎంతోమంది ఉన్నారు!

280 సహోదరుడా, నీ చక్కని భార్యను చూడు, మరియు మిలియన్ల డాలర్లు గల పురుషులు ఎంతమంది ఉన్నారో ఆలోచించు, మరి అతడు తన హృదయమంతటితో ఒక స్త్రీని ప్రేమిస్తాడు, ఆమె మాత్రం ఒక త్రాగుబోతుగా ఉంటుంది. నీ భార్య నిన్ను ప్రేమిస్తున్న విధంగా ఆ స్త్రీ అతణ్ణి ప్రేమించేటట్లు చేయడానికి అతడు ఆ కోట్ల కొలది డబ్బును ఇచ్చేస్తాడు. మరియు భార్యవైన నీవు, ఎంతమంది స్త్రీలు...?

281 ఈ ఉదయం తమ పిల్లలతో కలిసి ఇక్కడ ఎంతమంది తల్లులు ఉన్నారు, ఎంతమంది తండ్రులు ఉన్నారు...? ఏంటీ, మై, అనేకమంది తల్లిదండ్రులు, ఒక ఉయ్యాలలో బిగుసుకుపోయి, అంగవైకల్యముతో ఉన్న, ఒక చిన్న దయనీయమైన బిడ్డను చూస్తున్నారు, మరియు మీరు ఎంత ఆరోగ్యవంతమైన పిల్లలను కలిగియున్నారో చూడండి. చూశారా? మరియు అనేకమంది చిన్న, బహుశా...

282 ఓ, దేవా! మీరు కేవలం చూసినట్లైతే అనేక సంగతులు ఉన్నాయి. అమెరికావారమైన మనయెడల ఆయన ఎంతో మంచిగా ఉన్నాడు. ఇప్పుడు ఈ ఉదయం, మీకు కొంచెం కాటుక కావాలని అనిపించడంలేదా, "నా కన్నులను ఇంకొంచెం తెరువుము, ప్రభువా, నా కన్నులను తెరువుము," అని చెప్పాలనిపించడంలేదా? మన సహోదరి ఎంతో ప్రియముగా పాడినట్లు, "పిచ్చుక మీద, కేవలం ఒక చిన్న పిచ్చుక మీద కూడా ఆయన దృష్టి ఉన్నది, మరియు ఆయన నన్ను గమనిస్తున్నాడని నాకు తెలుసు."

283 ఇప్పుడు ఆయన ఇప్పుడు నేరుగా నిన్ను గమనిస్తున్నాడు. "ఈ ఉదయం, నేను దర్శిస్తున్నాను," అనే ఇటువంటి ఒక చిన్న తట్టే చప్పుడును, [సహోదరుడు బ్రెన్హామ్ గారు దేనిమీదనో తట్టుచున్నారు—సంపా.], లోతున ఎక్కడో, మీరు వినగలుగుతున్నారా? మీకు గనుక మీ హృదయము వద్ద ఆ తట్టే చప్పుడు వినబడితే, అది ఎన్నడూ తీర్చబడలేని అత్యంత గొప్ప భాగ్యమైయున్నది.

284 మీరు మీ చేతిని పైకెత్తి, "ప్రభువా, దీని ద్వారా, నీ సహాయము ద్వారా మరియు నీ కృప ద్వారా, ఈరోజు నుండి, నేను నాకు తెలిసినంతగా నీకు దగ్గరగా జీవిస్తాను. నిన్ను ఆ విధంగా అడగడమే నాకు తెలుసు" అని చెప్తారా? దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. "నీ సహాయము ద్వారా మరియు కృప ద్వారా, ఈరోజు, ఈరోజు నుండి, నేను దీనిని ఎన్నడూ మర్చిపోను."

"ఇదిగో, నేను ద్వారమునొద్ద నిలబడి, మరియు తట్టుచున్నాను. ఎవడైనను..."

285 ఇప్పుడు, గుర్తుంచుకోండి, ఆయన ఎక్కడ తట్టుచున్నాడు, పశులకొట్టము వద్దనా? కాదు. బారు దుకాణం దగ్గరా? కాదు. ఆయన ఎక్కడ తట్టుచున్నాడు? సంఘము వద్ద!

286 "ఎవడైనను నా స్వరము విని, మరియు నాకు ద్వారము తెరచినట్లైతే, నేను లోపలికి వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము."

287 ప్రియమైన దేవా, ఈ ఉదయం చెప్పబడిన ఈ చిన్న ముక్క ముక్కలుగా ఉన్నట్టి, సరిగా కూర్చబడని, కొన్ని పదములను, పరిశుద్ధాత్మ వాటిని ఏదో ఒక విధంగా ప్రజల హృదయాలకు అనువదించును గాక.

288 ఇప్పుడు ప్రభువా, ఇక్కడున్న ఈ వంద మందిలో బహుశా ఇరవై లేదా ముప్పైమంది తమ చేతులను పైకెత్తియుండవచ్చును. ప్రభువా, వారికి ఏమి అవసరమో తెలుసుకోడానికి నాకు అసలు మార్గమే లేదు. అయితే మధ్యాహ్నం అవ్వడానికి ఇంకా కొన్ని నిమిషాలే ఉన్నాయని నాకు తెలుసు, మరియు ప్రభువుయొక్క రాకడ కూడా అలాగే ఉన్నది; నేల మీదనున్న ఈ మంచు కరిగిపోకముందే, మేము పిలువబడవచ్చును, మరియు వారు ఇక్కడ విడువబడతారా లేదా పైకి వెళ్తారా అనే భవిష్యత్తుయంతంటినీ మార్చివేసే క్షణము ఇదే కావచ్చును.

289 ప్రియమైన దేవా, మేము దీనముగా యేసును అంగీకరిస్తున్నాము, మేము ఆయనయొక్క మాటలన్నిటినీ అంగీకరిస్తున్నాము. మమ్మల్ని నింపుము, ప్రభువా, మా జీవితము దానంతటదే ఫలమును ఫలించునట్లు, నీ పరిశుద్ధాత్మతో మమ్మల్ని నింపుము. ప్రభువా, దానిని అనుగ్రహించుము.

290 మా అనేకమైన పొరపాట్ల నిమిత్తము మమ్మల్ని క్షమించుము. ఓ, ప్రభువా, మేము వాటితో నిండియున్నాము. మరియు ప్రభువా, మేము ఇవ్వగలిగేది ఏదియు మావద్ద లేదు, ఎందుకంటే, మేము కలిగియున్న ప్రతిదానిని, నీవే మాకు ఇచ్చావు. మేము ఇప్పుడే చెప్పుకున్న ఆ చిన్న కథలో, గేబ్ చెప్పినట్లు, "ప్రభువా, నీవు—నీవు నిశ్చయంగా మమ్మల్ని ప్రేమిస్తున్నావు, లేదంటే నీవు దీనిని చేయవు." మరియు, ఇక్కడున్న ఈ ప్రజలు ఈ ఉదయం తొందరగానే వచ్చి ఇక్కడ కూర్చొనియున్నారు, ఎనిమిదింటి నుండి ఇక్కడ కూర్చొనియున్నారని ఆలోచిస్తే, వారిక్కడ కూర్చున్నప్పటి నుండి నాలుగు గంటలైనది. ప్రభువా, వారు నిన్ను ప్రేమిస్తున్నారు. వారు నిన్ను ప్రేమిస్తున్నారు. ఇప్పుడు, తండ్రీ, నీవు పరిశుద్ధాత్మ అనే కాటుకను పంపి, మా కన్నులను తెరుస్తావా. మేము...

291 ఇక్కడ పట్టణములో ఉన్న వీరు, వీరు ఈ రాత్రి ఆ ఉజ్జీవమునకు ఆతురతతో వెళ్ళుదురు గాక, అక్కడ ఒక గొప్ప కుమ్మరింపు కలుగును గాక! ప్రభువా, దానిని అనుగ్రహించుము. ఇక్కడ పట్టణములో ఒక పాత-కాలపు ఉజ్జీవము ప్రారంభమగును గాక. దానిని అనుగ్రహించుము. కృషిచేస్తున్న ప్రతీ వ్యక్తిని, ప్రపంచవ్యాప్తంగా పరిచర్యలో కృషిచేస్తున్న నీ సేవకులలో ప్రతీ ఒక్కరిని ఆశీర్వదించుము. ప్రభువా, వారికి తోడైయుండుము, మరియు వారికి సహాయము చేయుము.

292 మేము క్రీస్తుయొక్క పోలికను, అధికముగా మరియు ఇంకా అధికముగా చూచునట్లు, మా కన్నులను తెరువుము. ప్రభువా, దానిని అనుగ్రహించుము. మా పాపముల నిమిత్తం మమ్మల్ని క్షమించుము.

293 మరియు ఇప్పుడు తమ చేతులనెత్తిన వీరిని, తండ్రీ, నేను నీకు అప్పగిస్తున్నాను. వారిని స్వీకరించుము. ప్రభువా, ఇప్పుడు నేను నీ స్వంత వాక్యమును ఊటంకిస్తున్నాను, మరది, "భూమ్యాకాశములు గతించును, కానీ," నీవు ఇట్లన్నావు, "వినువాడు," మరది వ్యక్తిగత సర్వనామమైయున్నది, "నా మాటలు వినువాడు..." ప్రభువా, అవి ముక్కలుగా సామాన్యముగా ఉండవచ్చును, కానీ ఎవరో వాటిని విన్నారు. విత్తనము పడినది. "నా మాటలు వినువాడు మరియు," అనుసంధానము, "నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు," అతడు దీనిని చేశాడు గనుక, "అతడు నిత్యజీవమును కలిగియున్నాడు (వర్తమానకాలము), మరియు భవిష్యత్తులో తీర్పులోనికి రాడు గాని, మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు." ప్రభువా, వారు తమ చేతులను పైకెత్తారు. వారు విజ్ఞానశాస్త్రపరమైన (ప్రతి) నియమమును బ్రద్దలు చేశారు; గురుత్వాకర్షణ శక్తి మా చేతులను క్రిందకు పట్టియుంచుతుంది. కానీ ద్వారము నొద్ద ఆ తట్టుటను విని, మరియు తమ కుడి చేతిని పరలోకము వైపునకు ఎత్తగల ఒక ఆత్మ వారిలో ఉన్నదని, వారు ఋజువు చేశారు. ఇప్పుడు ద్వారమును తెరువుము. ప్రభువా, తెరచి, మరియు లోపలికి రమ్ము. మేము నీవారమైయున్నాము. యేసుక్రీస్తు నామములో, మమ్మల్ని స్వీకరించుము. ఆమేన్.

నేను ఆయనను ప్రేమించుచున్నాను, నేను ఆయనను
ప్రేమించుచున్నాను
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను
మరియు నా రక్షణను కొనెను
ఆ కల్వరి వృక్షము పైనే.

294 మీరు ఆయనను ప్రేమిస్తున్నారా? మనం కేవలం ఒక్క క్షణం, మన కన్నులు మూసుకొనియుండగలమా అని నేను ఆలోచిస్తున్నాను. ఇప్పుడు మన చేతులను పైకెత్తి, మన హృదయపూర్వకంగా పాడుదాము.

నేను ఆయనను ప్రేమించుచున్నాను, నేను ఆయనను
ప్రేమించుచున్నాను
ఎందుకనగా...

295 ప్రభువా, ఈ ఉదయం, మేము నీ తట్టుటను అంగీకరిస్తున్నాము. నా చేతులు ఎత్తియున్నాను. ప్రభువా, మేమందరము చేతులను ఎత్తాము.

మరియు...

ప్రభువైన యేసూ, ఇప్పుడు లోపలికి రమ్ము. మా హృదయములలోనికి వచ్చి మాతో భోజనము చేయుము, మరియు మేము నీతో భోజనము చేస్తాము.

కల్వరి వృక్షము!

296 మీరు ఆయనను ప్రేమిస్తున్నారా? ఓ, ఆయన ఎంతో అద్భుతమైనవాడని నేను అనుకుంటున్నాను! మీరు అనుకోవడంలేదా? ఆయన సన్నిధి మిమ్మల్ని లోతులనుండి శుభ్రము చేయడాన్ని మీరు అనుభూతి చెందడంలేదా? నాకిప్పుడు

నిజంగా భక్తిపరవశముగా అనిపిస్తున్నది, అసలు——అసలు చాలా బాగుగా అనిపిస్తున్నది, దానిలో ఏదో ఉన్నది.

నా విశ్వాసము నీ వైపు చూస్తున్నది,
ఓ కల్వరి గొఱ్ఱెపిల్లా,
దైవ రక్షకా;
నేను ప్రార్థిస్తుండగా ఇప్పుడు నా మొరను ఆలకించుము,
నా పాపములన్నిటిని తీసివేయుము,
ఓ ఈ దినము మొదలుకొని
నన్ను పూర్తిగా నీవాడిగా ఉండనిమ్ము!

297 ఇప్పుడు మనము సంఘముయొక్క పాత గీతములో నుండి, ఆ అద్భుతమైన గీతములోని తరువాతి వచనమును రాగం తీస్తుండగా, మీరు ఎవరితోనైనా కరచాలనం చేయాలని నేను కోరుతున్నాను. మీ కుర్చీలోనే ఉండండి, కేవలం ఇట్లు చెప్పండి, "సహోదరుడా, దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరి, దేవుడు నిన్ను దీవించును గాక. మీతో కలిసి ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది!" మనం దానిని చేద్దాము. [సహోదరుడు బ్రెన్హామ్ గారు నా విశ్వాసము నీ వైపు చూస్తున్నది అనే పాటను రాగం తీస్తున్నారు——సంపా.] కార్ల్, దేవుడు నిన్ను దీవించును గాక, ఇక్కడ ఉండటం సంతోషంగా ఉంది...?...

298 ఒక్కసారి ఆలోచించండి, మెథడిస్టుల చేతులు పెంతెకొస్తువారి చేతులను పట్టుకున్నాయి, బ్యాప్టిస్టుల చేతులు ప్రెస్బిటేరియన్ల చేతులను పట్టుకున్నాయి.

ఓ...ఈ దినము మొదలుకొని
పూర్తిగా నీవాడిగా ఉండనిమ్ము!

299 ఇప్పుడు మరలా, మనం మన హృదయలోతుల నుండి, మెల్లగా పాడుదాము. మీకు తెలుసా, శుద్ధి చేస్తూ, గద్దిస్తూ ఉన్న ఒక వర్తమానము తర్వాత, ఆ ఆత్మలోనికి ప్రవేశించి, పరిశుద్ధాత్మయొక్క మాధుర్యములోనికి ప్రవేశించి మరియు పాడటం మంచిదని నేను అనుకుంటాను.

300 "ఓ సహోదరులు ఐక్యత కలిగి నివసించడం ఎంత మాధుర్యము!" అది "అహరోను గెడ్డం మీదుగా కారి, అతని అంగీల అంచువరకు జారిన అభిషేకపు తైలము వలె ఉన్నది," అని బైబిలు చెప్పినది. ఇక్కడ మీరు అద్భుతమైన ప్రజలైయున్నారు. యేసు నన్ను పిలువడానికిముందు, లేదా వెయ్యేండ్లపాలనకు ముందు మిమ్మల్ని మరలా చూడాలని నేను ఆశపడుతున్నాను. ఒకవేళ అది జరుగకపోతే, ఆ నదికి ఆవలిన నేను మిమ్మల్ని చూస్తాను. ఆ నది వద్ద నేను మిమ్మల్ని కలుస్తాను. ఆమేన్. అది ఒక నియామకమైయున్నది.

జీవితపు చీకటి మార్గములో నేను నడుస్తుండగా,
దుఃఖము నన్ను చుట్టుముట్టి వ్యాపించుచుండగా,
నీవే నా మార్గదర్శివైయుండుము;
చీకటిని పగలుగా మార్చుము, (అది వారు దేని గురించైతే
మాట్లాడుతారో ఆ చిన్న వెలుగైయున్నది.)
శోకభయములను తొలగించుము,
ఓ ఈ దినము మొదలుకొని

నన్ను పూర్తిగా నీవాడిగా ఉండనిమ్ము!

301 ప్రతి ద్వారము తెరువబడాలి! ఓ, కేవలం చిన్న మీటను నొక్కండి, మరియు అవన్నీ ఒకదాని వెంట ఒకటి తెరువబడటాన్ని చూడండి; "లోపలికి రమ్ము, ప్రభువైన యేసూ, నా ప్రభువుగాను, నా సమస్తముగాను ఉండుము," అని చెప్పండి.

ఓ ఈ రోజు మొదలుకొని (నిన్ను ద్వారమునొద్ద నిలబెట్టడం,
కాదు,)
నన్ను పూర్తిగా నీవాడిగా ఉండనిమ్ము!

302 చేతులు పైకెత్తి మరియు ఇంకను ముందుకు ప్రభువునొద్దకు నడిపించబడాలని కోరుతున్న మీరు, మీరు ఈ రాత్రి దిగువున ఆ ఉజ్జీవమునకు వెళ్ళమని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మరియు అక్కడున్న సంఘకాపరి మిమ్మల్ని ఇక్కడనుండి ఆ సత్రము వద్దకు తీసుకెళ్తాడు. జాగ్రత్త వహించడానికి, మరియు కుమ్మరించడానికి ద్రాక్షరసము మరియు నూనె కోసం అతని దగ్గర ఆరు దేనారములు, లేదా ఎంత ఇవ్వబడినవో అంత ఉన్నాయి. అతడు తన పనిని పూర్తి చేయగలడు.

303 ఇప్పుడు దేవుడు మిమ్మల్ని దీవించును గాక. నేను కూడికను తిరిగి, సహోదరుడు విలియమ్స్ కి అప్పగిస్తానని, నేను అనుకుంటున్నాను, లేదా అది ఎవరైతే వారికి...

65-0206 ద్వారము లోపల ద్వారములు
అమెరికానా హోటల్
ఫ్లాగ్‌స్టఫ్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org